ANDHRA JYOTI VIJAYAWADA Regd. No. H 543

Date = 25-4-70

ఉదయం ★★ Telephone : 4343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు 121470

చందా రేట్లు

	ఏజెంటు ద్వారా రు. పై	పోస్టు ద్వారా రు.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక
★
మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేప సాధనం
వారం వారం తప్పక చదవండి
★
పేజీలు : 64 * వెల : 40 పైసలు

సంపుటి 10 :: సంచిక 290 | విజయవాడ, ఏప్రిల్ 25, 1970 శనివారం | 6 పేజీలు :: 12 పైసలు

చిన్న తరగతికి చెందినవారి ఆస్తి హక్కుల పరిరక్షణ

ప్రతిపక్ష కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యులకు అందజేసిన సర్క్యులర్‌లో వివరణ

అయితే, సంపద కేంద్రీకరణ నివారణకు తగ చర్యలు తీసికొనాలని కూడా స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24—

ఆస్తి హక్కును పరిరక్షించాలని కోరుతూ, ఆస్తిపరులలోగల తీవ్రమైన వ్యత్యాసాలను తొలగించడానికి తగు ఆర్థిక చర్యలను తీసికొనాలని ప్రతిపక్షం సూచించగలదని తెలుస్తున్నది.

ప్రాథమిక స్వత్వాలను సవరించడానికి పార్లమెంటుకుగల అధికారాలను వినియోగించాలన్న ప్రకాశోపలకు పట్టుకు శ్రీనాథ్ పాయ్ బిల్లును వ్యతిరేకిస్తూ, సంపద కేంద్రీకరణ, గుత్తాధిపత్య ధోరణులను నివారించాలని పార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారు.

వర్కింగ్ కమిటీ మే 23, 24 తేదీలలో ఇక్కడ సమావేశమై ఈ సమస్యపై తుది నిర్ణయాన్ని తీసికుంటుంది. కాని, ఈ విషయమై పార్టీ వైఖరిని స్థూలంగా వివరించే ఒక సర్క్యులర్‌ను నిన్న వర్కింగ్ కమిటీ సభ్యులకు అందజేశారు. శ్రీ పాయ్ బిల్లువల్ల కలుగుతుల పరిణామాల గురించి చర్చించడానికి ఈ సర్క్యులర్ తోడ్పడగలదని పార్టీ భావిస్తున్నది.

ఈ సర్క్యులర్ ఇలా తెల్పుతున్నది:—

"రైతు యాజమాన్యం హక్కుతో, మిశ్రమ ఆర్థిక వ్యవస్థతో ఇండియా చిన్న తరగతి ప్రజల ప్రయోజనాలు ప్రమాదంలో పడ్డాయని భావిస్తున్నది. దేశంలో ప్రస్తుతం అమలులో వున్న ఆస్తిహక్కును పరిరక్షించాలని ప్రజలు ఆశిస్తున్నారు. ఆస్తిపరులలో గల విపరీతమైన వ్యత్యాసాలు పుంజకం వివాదాంశమైంది.

"ఆస్తి హక్కులలో పెక్కు రకాలు కలవు. కొన్నింటిని స్వాధీనం చేసికొనవచ్చు. మరి కొన్నింటిని పరిరక్షించి, పెంపొందించవలసి వుంటుంది. ఆస్తి హక్కులకు సంబంధించిన రాజ్యాంగ సంబంధమైన హామీలు ఇచ్చి నప్పుడు ఆస్తి హక్కులలోగల తేడాలను చక్కదిద్దకు తీసికొనడం జరిగింది.

"అందుచేత ఆస్తి హక్కుపట్ల ప్రతిపక్ష కాంగ్రెసు వైఖరి వ్యతిరేకంగానో, అనుకూలంగానో వుండాలని సూచించడం సహేతుకం కాదు. పార్టీ వైఖరి ఆస్తి హక్కు మంచిచెడ్డలపై ఆధారపడి వుండాలి."

"రాజ్యాంగ సంబంధమైన రక్షణలకు ఎట్టి భంగం కలుగకుండా అనాదిగా వున్న ఆస్తిదారులను రద్దుచేయడం జరిగింది. అదే పద్ధతిలో షెడ్యూలింగ్ ఎఎస్సీ వంటి "ఆస్తి"ని కూడా నిర్మూలించవచ్చు. ఇందుకు రాజ్యాంగ రద్దుగా పద్ధతులను తీసికొనవచ్చు.

"కాని, రైతులు, వర్తకులు, శిల్పులు, పారిశ్రామికులు తదితరుల ఆస్తి హక్కులను పూర్తిగా కాపాడవలసి వుంది. ఇట్టి వారి సంఖ్యను పెంచడానికి నిరంతరం ప్రయత్నాలు జరగుతున్నాయి. కొంత పరిమితి మేరకు ఆస్తిని సంపాదించుకుని దాన్ని ఉత్పత్తి అవసరాలకు వినియోగించడానికి వీలుగా కొన్ని ప్రత్యేకమైన సదుపాయాలు కూడా కల్పించవచ్చు.

"ఒక నిర్దిష్టమైన లేదా ఆర్థిక వ్యవస్థలో ఒక రాగాన్ని జాతీయం చేసినప్పుడు న్యాయమైన నష్టపరిహారాన్ని పొందడం తప్పనిసరి అయిన విషయంగా కలదు."

శ్రీమతి గిరికి అస్వస్థత

రాష్ట్రపతి కార్యక్రమాలు వాయిదా

థింపూ (భూటాన్), ఏప్రిల్ 24— రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి సతీమణి సరస్వతి గిరికి వంటిపాట రావడం వల్ల నేటి రాష్ట్రపతి కార్యక్రమాలను రద్దు చేయడమో వాయిదా వేయడమో జరిగింది.

శ్రీమతి సరస్వతి గిరి వంటిచిగురు వాచినందున వైద్యక్కడ మైనర్ ఆపరేషన్ చేశారు.

రాష్ట్రపతి శ్రీ గిరి ఆపెండెంట అస్పత్రికి వెళ్ళి ఆపరేషన్ జరిగిన సమయంలో అక్కడనే వున్నారు.

రాష్ట్రపతి నేడు చేయాలనుకున్న పౌర సన్మానాన్ని వాయిదా వేశారు. అయితే, వందలాది మంది ప్రజలు హాజరైనందున ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భూటానీస్ జానపద నృత్యాలు ప్రదర్శించడం జరిగింది.

మూడు గంటలసేపు ఆస్పత్రిలో వున్న తరువాత శ్రీ గిరి అతిథి గృహానికి తిరిగి వచ్చారు.

అంతకుముందు భూటాన్ రాజు వాంగ్‌చుక్ ఆస్పత్రికి వెళ్ళి శ్రీమతి గిరిని పరామర్శించారు. ఇక్కడ ఉంటున్న శ్రీ గిరి కుమార్తెలు కూడా ఆస్పత్రికి వచ్చి చూశారు.

ఏప్రిల్ 27 న సిక్కిం పయనం

అధికార హోదాలో పర్యటించడానికి చిన్న ఇక్కడకు వచ్చిన రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి వచ్చే 27 వ తేదీన సిక్కిం బయలుదేరి వెళతారు.

గాంగ్‌టక్‌లో స్వాగత సన్నాహాలు

రాష్ట్రపతి వి. వి. గిరి సిక్కిం రాజధాని గాంగ్‌టక్ వచ్చినప్పుడు ఘనమైన స్వాగతం ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

భారత రాష్ట్రపతి సిక్కింకు రావడం ఇదే మొదటి సారి అవుతుంది.

సిక్కిం ఎన్నికల కమిటీ ప్యాలెట్ పత్రాలు లెక్కింపును వచ్చే సోమవారం నుంచి బుధవారానికి వాయిదా వేసింది.

చైనా ఆయుధాలు

బెంగాల్‌కు గందరగోళం

కలకత్తా, ఏప్రిల్ 24— త్రివర్ణపుల కార్యకలాపాలను పెంచడానికి అవకాశం సృష్టించడానికి తూర్పు పాకిస్తాన్ ద్వారా ఎత్తిన బెంగాల్‌కి చైనా ఆయుధాలు దొంగ రవాణా జరుగుతున్నట్టు జనసంఘ బెంగాల్ శాఖ అధ్యక్షులు శ్రీ హరిపాదే భారతి ఆరోపించారు.

నక్సలైట్ చర్యలను ప్రతిఘటించడానికి జనసంఘం ఒక పథకాన్ని తయారు చేసినట్టు ఆయన వెల్లడించారు.

హైదరాబాద్‌లో మొన్న రాజ్యసభసభ్యులు శ్రీ వి. బి. రాజు తెలంగాణా ఉద్యమం సందర్భంలో 24 గంటల నిరశనవ్రతాన్ని హానినప్పటి చిత్రం

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి నాయకత్వాన నిరశన దీక్ష

హైదరాబాద్ లాల్‌దర్వాజా వద్ద మూడవ రోజు రిలే దీక్షలో 50 మంది పాల్గొన్న వైనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 24—

రిలే నిరాహార దీక్షల మూడవరోజు నేడు లాల్ దర్వాజావద్ద యాభై మంది గల బృందం నిర్వహించిన నిరాహార దీక్షకు తెలంగాణా ప్రజా సమితి అధ్యక్షులు డాక్టర్ చెన్నారెడ్డి నాయకత్వం వహించారు.

నగరంలో 13 స్థలాలలోగల శిబిరాలవద్ద మూడవరోజున నేడు రిలే నిరాహారదీక్షను సాగిస్తున్నారు. ఆందోళనకారులలో ఉత్సాహం నెమ్మదిగా, పలుచగా పుంజుకొంటున్నది. ఈ శిబిరాలు గ్రామపంచాయతీలు వినియోగపడుతున్నాయి. ప్రజాసమితి నాయకులు ఈ శిబిరాలను రోజంతా సందర్శిస్తూ, కార్యక్రమాలను శాంతియుతంగా ఎలా నిర్వహించాలో వివరిస్తున్నారు.

నేడు నగరంలోని 13 నిరాహారదీక్ష శిబిరాలలో మొత్తం మూడు వందల మంది పాల్గొన్నారు. నిరాహారదీక్ష బృందానికి నేడు నాయకత్వం వహించిన ప్రముఖులలో పెక్కుమంది ముప్పిళ్ళ కౌన్సిలర్లతోపాటు శ్రీయుతులు బొజ్జం నరసింహులు, జయాచారి, మదన్ మోహన్, రఘువీరరావు ప్రభృతులు వున్నారు.

సరంగల్‌లో 9 శిబిరాలు

ఇక్కడ ప్రజాసమితి కేంద్ర కార్యాలయానికి చేరవున్న వార్తల ప్రకారం వరంగల్‌లో తొమ్మిది శిబిరాలలో నేడు రిలే నిరాహారదీక్ష నిర్వహించారని. కేంద్ర ప్రజా సమితి ఉపాధ్యక్షులు (శ్రీ ఎస్.టి. గిరి, శాసన సభ్యులు (శ్రీ పి. పురుషోత్తమరావు ప్రభృతులు ఈ శిబిరాలను సందర్శించారని తెలుస్తున్నది.

భువ్వంగిరి, కొత్తగూడెంలలో

భువ్వంగిరి ఒక్కొక్క శిబిరంలో 25 మంది చొప్పున మూడు శిబిరాలు నిర్వహించినట్టు తెలుస్తున్నది.

కొత్తగూడెంలోకూడా నిరాహారదీక్ష శిబిరాలు నిర్వహించినట్టు తెలుస్తున్నది.

ఇవి ఇలా వుండగా, గత మే, జూన్ పోరాటంలో పాల్గొన్న విద్యార్థి నాయకుడు నూరి అనే శ్రీ పట్టం సూర్యప్రకాశరావు నేడు ఒక ప్రకటనచేస్తూ డాక్టర్ చెన్నారెడ్డి, శ్రీ వి. బి. రాజు, తదితర మాజీ మంత్రులు నిర్వహించే రిలే నిరాహారదీక్ష కార్యక్రమాలలో సహకరించరాదని యువజనులకు విజ్ఞప్తి చేశారు.

డాక్టర్ చెన్నారెడ్డి పోలీసంస్థ, సికింద్రాబాద్ తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షులుగా చెప్పబడుతున్న శ్రీ నూరి ఇంకా ఇలా పేర్కొన్నారు:

"తెలంగాణా కష్టనష్టాలన్నిటికి బాధ్యులైన ఈ మాజీమంత్రులు ఉద్యమానికి నాయకత్వం వహించడం ద్వారా తమను తాముకప్పిపుచ్చుకోవాలని యత్నిస్తున్నారు."

తెలంగాణా కౌలుదారీ చట్టం 50 బి. సెక్షన్ పొడిగింపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, ఏప్రిల్ 24— తెలంగాణా కౌలుదారీ చట్టం 50 బి సెక్షన్‌ను 1972 మార్చి 31 వరకు పొడిగింపు జేయడంలో తాము సఫలీకృతులైనట్టు శాసనసభ్యులు శ్రీ గోగినేని సత్యనారాయణపు నేడిక్కడ వ్యవసాయదారులకు తెలియజేశారు. పైపొడగింపును ఉపయోగించుకొని వారి రేషన్ స్టాపికెట్లను పొందవలసిందిగా ఒప్పందాలపై భూములుగల వ్యవసాయదారులందరికి ఆయన విజ్ఞప్తి చేశారు.

జాదవ్‌పూర్ యూనివర్శిటీపై తిరిగి నక్సలైట్ల దాడి

కలకత్తా, ఏప్రిల్ 24— కదలిన పరిస్థితులలో రెండవసారిగా ఇక్కడకు ఎనిమిదికిలో మీటర్ల దూరంగల జాదవ్‌పూర్ యూనివర్శిటీపై నక్సలైట్లు దాడికి పాల్పడ్డారు.

మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో పొలిటెక్నిక్ లైబ్రరీలోకి దాదాపు ఇరవై మంది నక్సలైట్లు దొమ్మికొనివచ్చి మహాత్మా గాంధి చిత్రపటాన్ని నాశనం చేశారని. టెలిఫోన్ వైర్లు త్రెంచివేసి కిటికీ అద్దాలను, ఫర్నిచర్‌ను బద్దలు కొట్టారని డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్ తెలిపారు.

అమెరికన్ ప్రచురణంతోపాటు పుస్తకాలను, మాగజైన్లను ప్రోగుచేసి నిప్పు అంటించారట కూడా.

రాష్ట్రంలో 2961 గ్రామాలలో బావులు

సమితి సహాయంతో త్రవ్వకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24— దేశంలోని నీటి కొరత ఎక్కువగా వున్న కొండ ప్రాంతాలలోని లక్ష 20 వేల గ్రామాలలో ఆరోగ్యకర జైనమంచినీటికోసం సమితి వైజ్ఞానిక సంస్థ కొన్ని లక్షల డాలర్ల వ్యయంతో బావుల త్రవ్వకం పథకాన్ని ప్రారంభిస్తున్నది.

ఇటువంటి పెద్ద కార్యక్రమం ఇంతవరకు దేశంలో ప్రారంభించడం ఇదే ప్రథమం. అంతేకాకుండా త్రవంతలోనే సమితి వైజ్ఞానిక సంస్థ ప్రారంభించిన మంచినీటి సప్లయి పథకం కూడా ఇదే ప్రథమం అవుతుంది.

సమితి వైజ్ఞానిక సంస్థ మంచినీటి సప్లయి విభాగం ప్రధానాధికారి ఎం. ఆర్. కెన్నెడి, కేంద్ర ఆరోగ్య శాఖ ప్రజారోగ్య శాఖ సలహాదారు శ్రీ ఎ. కె. రాయ్‌లు సంయుక్తంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ విషయం వెల్లడిచేశారు.

1970-74 వరకు కోటి 79 లక్షల డాలర్ల వ్యయమవుతుంది. వరకొండు రాష్ట్రాలలో 92 లక్షల 10 వేల మంది ప్రజల అవసరాలకు 18 వేల 78 బావులను త్రవ్వుతారు.

ఇందుకోసం సమితి వైజ్ఞానిక సంస్థ 4 కోట్ల 50 లక్షలు సహాయం చేస్తుంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి 9 కోట్లు వ్యయం చేస్తాయి.

ఈ పథకం క్రింద ఆంధ్రప్రదేశ్‌లో 2961 గ్రామాలలో బావులను త్రవ్వుతారు.

ఈ పథకంవల్ల కొండ గ్రామాలలోగల మంచినీటి కొరతలో 10వ భాగం తీరుతుంది

మధ్యప్రదేశ్‌లోని రెయిసెన్ జిల్లాలోని సిర్‌సోడా గ్రామంలో రెండు గ్రూపులమధ్య ఏప్రిల్ 22 వ తేదీన జరిగిన కొట్లాటలో ఇద్దరు వ్యక్తులు చనిపోయినట్టు, మరి ఆరుగురు తీవ్రంగా గాయపడినట్టు భోపాల్ వార్త.

ఎన్నికల చిహ్నంగా సింహం

గుజరాత్‌లో ప్రతిపక్ష కాంగ్రెసుకు కేటాయింపు

అహమ్మదాబాద్, ఏప్రిల్ 24— గుజరాత్ అసెంబ్లీకి వచ్చే నిడోజకవర్గం నుంచి జరగనున్న ఉప ఎన్నికలో పాత ఎన్నికల చిహ్నమైన కాడిలోదిద్దలను తమకు కేటాయించడానికి రిటర్నింగ్ ఆఫీసర్ నిరాకరించిన కారణంగా సింహాన్ని తమ ఎన్నికల చిహ్నంగా ప్రతిపక్ష కాంగ్రెసు ఎన్నుకున్నది.

కాంగ్రెసు పార్టీ ఎన్నికల చిహ్నం పై పైపై ఏర్పడిన వివాదం కమిషన్ ముందు విచారణలో వున్నప్పుడు కాంగ్రెసులోని ఏ వర్గానికి పాత ఎన్నికల చిహ్నాన్ని కేటాయించరాదని ఎన్నికల కమిషన్ నుంచి తమకు ఆదేశాలు వచ్చినట్టు అర్గనైజేషన్ కాంగ్రెసు అభ్యర్థి శ్రీ విఠల్‌భాయ్ పటేల్‌కు రిటర్నింగ్ ఆఫీసర్ తెలియజేశారు.

అర్గనైజేషన్ కాంగ్రెసు సంప్రదాయ సిద్ధమైన తమ ఎన్నికల చిహ్నంలేకుండా రాష్ట్రంలో పోటీచేస్తున్న మొదటి ఎన్నిక ఇదే.

ఈ ఉప ఎన్నిక మే 17 వ తేదీన జరుగుతుంది. అర్గనైజేషన్ కాంగ్రెసు, స్వతంత్ర పార్టీ అభ్యర్థుల మధ్య ముఖాముఖి పోటీ జరుగుతుంది.

బెంగుళూరు, ఏప్రిల్ 24— బొంబాయి నుంచి ఇక్కడకు వస్తున్న మూడు రేస్ గుర్రాలు చచ్చిపోయినాయి.

వాటిని తీసుకొని వస్తున్న ప్రత్యేక రైలు నిన్న ఇక్కడకు వచ్చింది.

ఆ రైలులో మొత్తం 184 జంతువులు వున్నాయి.

అస్సాంలో అతివాద శక్తుల కుట్ర

స్వతంత్ర ప్రభుత్వ స్థాపన నిమిత్తం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24— అస్సాంలో నాగ విద్రోహులతో, విదేశీ ఏజెంట్లతో కలసి స్వతంత్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అతివాద శక్తులు కుట్ర పన్నినట్టు ప్రభుత్వానికి ఎట్టి సమాచారం అందలేదని లోకసభలో హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్ తెలియజేశారు.

శ్రీ రఘువీరసింగ్ శాస్త్రి అడిగిన ప్రశ్నకు శ్రీ చవాన్ సమాధానమిస్తూ, చైనా, పాకిస్తాన్‌లు రెండూ ఈ ప్రాంతంపై కన్నువేసిన విషయం అందరికి తెలిసినట్టేనని పేర్కొన్నారు.

శ్రీ చేదిదాదువా, రాజేంద్రనాథ్ దాదువాలు అడిగిన మరొక ప్రశ్నకు శ్రీ చవాన్ బదులుచెబుతూ, అస్సాంకు కొన్ని ప్రత్యేకమైన ఆర్థిక సమస్యలు తలనని చెప్పారు.

ఆ రాష్ట్ర సమస్యలను పరిష్కరించి సమస్యను సామాజిక, ఆర్థిక ప్రత్యేకాంశాలను దృష్టిలోకి తీసుకొనడం అవసరమని అయన చెప్పారు.

శ్రీ రఘువీరసింగ్ శాస్త్రి అడిగిన ప్రశ్నకు హోం మంత్రి బదులు చెబుతూ శివసాగర్ జిల్లాకు చెందిన షా సద్దుద్ హుస్సేన్ నాయకత్వాన కొందరు అతివాద సమ్యోవిప్లవులు నాగ విద్రోహులతో కలిసి నాగాపాలితోపాటు అస్సాం మొత్తం స్వాధీనం చేసుకొనడానికి 1966-67 లో కుట్ర పన్నినట్టు, అప్పుడే షా సద్దుద్ హుస్సేన్ పరారై, అజ్ఞాతవాసం ప్రారంభించినట్టు, అతనిని మార్చి 17 వ తేదీన అరెస్టు చేసినట్టు తెలియజేశారు.

రాజమండ్రి సమీపంలో విలువైన "వుల్‌ఫ్రమైట్"

80 టన్నుల ఖనిజం లభ్యం కాగలదట

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 24—

తూర్పు గోదావరిజిల్లా ఏజన్సీ ప్రాంతంలో బహుఅరుదైన వుల్‌ఫ్రమైట్ ఖనిజం నిక్షేపాలు కనిపించాయి. దీనిని ఇప్పటి వరకు దిగుమతి చేసుకొంటున్నారు.

ఈ వివరాలను ఆంధ్రప్రదేశ్ గనుల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి. సి. రామారావు ఒక ఇంటర్వ్యూలో చెప్పారు.

రాజమండ్రి — మారేడుమిల్లి రోడ్డు మీద రాజమండ్రికి 30 మైళ్ళ దూరంలో ఫిల్కాస్ పేటకు మూడు మైళ్ళలో ఈ ఖనిజం లభించినట్టు అయన పేర్కొన్నారు.

త్రవ్వకం పనులను భారత భూగర్భ పరిశోధన సంస్థ నిర్వహించింది. ఇందువల్ల నూరు మీటర్ల లోతున 60 వేల టన్నుల గ్రాన్లైట్, 80 టన్నుల వుల్‌ఫ్రమైట్ లభిస్తుందని శ్రీ రామారావు చెప్పారు.

వుల్‌ఫ్రమైట్ "చాలా విలువైన ఖనిజం" అని అయన అన్నారు.

టన్ను ఖనిజం 60 వేల రూపాయలు పుంటుందని శ్రీ రామారావు వివరించారు.

వుల్‌ఫ్రమైట్, గ్రాన్లైట్ ఉంగ్‌స్టన్ లోహానికి వనరులని, ఆ రెండు ఖనిజాలు అణు విజ్ఞాన రంగంలో దాగా ఉపయోగపడతాయని అయన చెప్పారు.

ఈ గనులను వ్యాపార రీతిలో ఉపయోగించడానికి ముందు నిధులు ఇంకా ఎంత వున్నాయో రాష్ట్ర గనుల సంస్థ తెలుసుకొనగలదని మేనేజింగ్ డైరెక్టర్ పేర్కొన్నారు.

ఈ వుల్‌ఫ్రమైట్ ఖనిజం చాలా స్వల్పంగా రాజస్థాన్‌లోని దెగనా, నోనా

(మిగతా 3 వ పేజీలో)

పరీక్షా కేంద్రాలలో ఉపాధ్యాయులపై విద్యార్థుల దాడులు

—లోకసభలో సభ్యుల ఆందోళన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24—

పరీక్షలలో కాపీకొడుతున్న విద్యార్థులు ఉపాధ్యాయులపైన, ప్రిన్సిపాల్స్‌పైన దాడులు జరపడంపట్ల లోకసభలో నేడు సభ్యులు ఆందోళన వ్యక్తంచేశారు.

స్వల్పవ్యవధి ప్రశ్నపై జరిగిన చర్చలో సభ్యులు వెలిబుచ్చిన ఆందోళనలో విద్యాశాఖ మంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు ఏకీభవించి, ఈ సమస్యను గురించి రాష్ట్ర విద్యాశాఖ మంత్రులతోను, సభలోని పార్టీల నాయకులతోను చర్చించవలసిందిగా తలపెట్టినట్టు చెప్పారు.

విద్యా సంస్థలలో పనిచేసే వారందరికి అన్నివిధాల రక్షణ కల్పించవలసిందిగా కోరుతూ, అటువంటి సంఘటనలు జరిగిన రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖలు వ్రాస్తానని మంత్రి చెప్పారు.

ఈ విషయాన్ని విద్యా సమయాల కేంద్ర సంఘాలతో వచ్చే సమావేశంలో చర్చిస్తామని, ఆ సమావేశంలో ఎక్కువ రాష్ట్రాల విద్యాశాఖ మంత్రులు పాల్గొనవచ్చునని శ్రీ రావు తెలియజేశారు.

చర్చ సందర్భంలో సభ్యులు పెక్కు సూచనలు చేశారు. తల్లిదండ్రుల — ఉపాధ్యాయుల సంఘాలు ఏర్పాటు చేయాలన్న సూచనలను వారు చేశారు.

ఆచార్య కృపలానీ మాట్లాడుతూ, పుస్తకాలు చదివి న్యాయానికి విద్యార్థులకు ఎందుకు అనుమతిలేదు అని ప్రశ్నించారు. గ్రంథాలయాలకు వెళ్ళడానికి కూడా విద్యార్థులకు అనుమతి యివ్వాలని, అప్పుడు కూడా విద్యార్థుల శక్తిసామర్థ్యాలను ఉపాధ్యాయులు అంచనా వేయవచ్చునని చెప్పారు.

శ్రీ ప్రకాశ్ వీరశాస్త్రి అడిగిన ప్రశ్నలకు మంత్రి శ్రీ రావు సమాధానం చెబుతూ, శ్రీ ఉపాధ్యాయ మృతికి సరిపడిన సంతాపం లేదని రాష్ట్ర ప్రభుత్వం జరిపిన విచారణను బట్టి తెలుస్తున్నదని చెప్పారు. పరీక్ష కేంద్రాలలో అటువంటి సంఘటనలు జరగకుండా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని మంత్రి చెప్పారు.

పరీక్షలు జరపడానికి, కొంతయినా పరిస్థితులు సర్దుకొల్పడానికి మధ్యప్రదేశ్ ప్రభుత్వం, కొంత భద్రతను చూసే అధికారులు పూర్తి తోడ్పాటు, సహకారం ఇవ్వాలని నిర్ణయించిందని అయన చెప్పారు.

అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెబుతూ, ఉపాధ్యాయుల సంక్షేమనిధి నుంచి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం వెయ్యి రూపాయలు గ్రాంటుగా యిచ్చినట్టు మంత్రి చెప్పారు.

అటువంటి సంఘటనలు జరిగినప్పుడు డ్యూటీలో వున్న ప్రభుత్వ ఉద్యోగి గాయపడితే ఏ విధంగా సహాయం చేస్తారో ఆ విధంగా చేయవలసిందని రాష్ట్రప్రభుత్వాలకు సూచించాలని భావిస్తున్నట్టు శ్రీ రావు చెప్పారు.

అటువంటి సంఘటనలలో ఇంతవరకు ఒక ఉపాధ్యాయుడు మాత్రమే చనిపోయారని, అయినా, ఈ సమస్య చాలా తీవ్రమైనదని భావించి, అటువంటి సంఘటనలను వ్యతిరేకంగా ప్రజలను సమీకరించడానికి ఏమి చర్య తీసుకోవాలో సంబంధిత పార్టీల నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేయాలని తాను భావిస్తున్నట్టు విద్యామంత్రి చెప్పారు.

తెలంగాణా ప్రాంతానికి ఉపరాష్ట్ర ప్రతిపత్తి

మెజారిటీ ప్రజలు అంగీకరిస్తే తెలంగాణా ప్రజా సమితి సుముఖమేనని చెన్నారెడ్డి వెల్లడి

హైదరాబాద్, ఏప్రిల్ 24—

తెలంగాణా ప్రాంతంలోని అధిక సంఖ్యాక ప్రజలు అంగీకరించినట్టయితే ఈ ప్రాంతానికి ఉపరాష్ట్ర ప్రతిపత్తిని తెలంగాణా ప్రజాసమితి ఆమోదించగలదని సమితి అధ్యక్షులు డాక్టర్ ఎం చెన్నారెడ్డి నేడిక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు.

అయితే, తెలంగాణా సమస్య పరిష్కారానికి తనకు కేంద్ర ప్రభుత్వం ఈ సూచన చేసిందనే విషయాన్ని నిర్ధారించడానికి లేదా ఖండించడానికి అయన అంగీకరించలేదు.

ది. 20-4-70 సాయంత్రం 6 గంటలకు గౌరవనీయులైన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి గారిచే చిలకలూరిపేట మునిసిపల్ ఆవరణలోగల స్వీపర్సు కాలనీ ప్రారంభోత్సవము జరుపబడిన ఫొటోలో శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు మునిసిపల్ చైర్మన్ శ్రీ బచ్చు రాములింగంగారు

1970 ఏప్రిల్ 25 శనివారం
శ్రీసాధారణ నామసంవత్సర చైత్ర బ॥ చవితి
తదితి: సా॥ 5–38 జ్యేష్ఠ: సా॥ 8–38
వర్జ్యం: సా॥ 2–18 నుంచి 3–50 వరకు
* * *
1970 ఏప్రిల్ 26 ఆదివారం
శ్రీసాధారణనామ సంవత్సర చైత్ర బ॥ పంచమి
పంచమి: సా॥ 3–50 మూల: సా॥ 5–35
వర్జ్యం: సా॥ 4–03 నుంచి 5–35 వరకు
" రా॥ 2–42 " 4–13 "

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

ఇండియా, భూటాన్

భూటాన్ మన ఈశాన్యపు సరిహద్దుల లోనిది; ఇండియాకు అది భౌగోళికం గానే కాక, సాంస్కృతికంగా, రాజకీయంగా, ఆర్థికంగా సన్నిహితంగా వుంటున్న దేశం. దాన్ని మొదటి సారిగా ఇన్నాళ్ళకు ఒక భారత రాష్ట్రపతి—శ్రీ వి. వి. గిరి — సందర్శిస్తున్నారు.

టిబెట్, నేపాల్, సిక్కిం వలెనే భూటాన్ కూడా హిమవన్నగ వలయితమైన పార్వతీయ రాజ్యం. దాని విస్తీర్ణం ఇరవై వేల చదరపు మైళ్ళ లోపు; జనాభా ఏడు లక్షల లోపు. అయితే, ఒకప్పుడు భూటాన్ జనసంఖ్య ఇంత కంటె ఎక్కువగానే వుండేదట. ఎందువల్లనో అది తగ్గిపోయినదట.

భూటాన్ ప్రజలను భోతియాలు అంటారు. వారికి టిబెటన్ ప్రజలతో జాతి రీత్యా సన్నిహిత సంబంధం వున్నది. అసలు టిబెట్‌కు "భోత్" అనే మరొక పేరున్నది. దానికి దిగువనగల రాజ్యం కనుక భూటాన్‌కు "భోతాంత" దేశమనే పేరు వచ్చింది. "భోతాంత" అనే పదమే వికృతి చెంది భూటాన్‌గా మారింది. భోతియాల భాష కూడా టిబెటన్ మాండలీయకాలలో ఒకటి. టిబెటన్ల వలెనే భోతియాలు కూడా బౌద్ధులు. వారికి వలెనే వీరికికూడా లామా లనబడే మత గురువు లున్నారు. టిబెట్‌లో దలైలామా, పంచెన్ లామా వున్నట్టే భూటాన్‌లో కూడా మత విషయాల అధిపతిగా ధర్మరాజా, పరిపాలనా విషయాల అధిపతిగా దేవరాజా వున్నారు.

భూటాన్ ప్రాచీన చరిత్ర మనకు తెలియదు గాని, తొమ్మిదవ శతాబ్ది అంతం నుంచే అది చరిత్రలోకి వచ్చింది. అంతకు ముందు అది భారతీయ రాజుల క్రిందనే వుండేది. ఆ తర్వాత దాన్ని టిబెటన్లు ఆక్రమించుకున్నారు. 1772లో వారన్ హేస్టింగ్స్ గవర్నర్ జనరల్‌గా వుండగా ప్రారంభమై సుమారు ఒక శతాబ్దిపాటు బ్రిటిష్ ప్రభుత్వానికి, భూటాన్ పాలకులకు శత్రుత్వం, అడపా దడపా సంఘర్షణలు కొనసాగాయి. చివరికి 1865లో బ్రిటిష్ సైన్యం భూటాన్‌పై దండెత్తడం, భూటాన్ బ్రిటిష్ ప్రభుత్వంతో సంధికి అంగీకరించడం జరిగింది.

ఆ తర్వాత మరి కొన్ని ఒప్పందాలు జరిగాయి. భూటాన్, ఇండియాల మధ్య పూర్తి స్నేహ సంబంధాలు నెలకొన్నాయి. ఇండియా స్వతంత్రమైన తర్వాత కూడా అవే సంబంధాలు కొనసాగుతున్నాయి. భూటాన్ స్వతంత్రరాజ్యమైనా, దాని విదేశాంగ వ్యవహారాలను ఇండియా ప్రభుత్వమే చూస్తూ వుంటుంది. దాని ఆర్థికాభివృద్ధికి కూడా ఇండియా ఎంతో సహాయం చేస్తున్నది.

ఇటీవల మాత్రం భూటాన్‌లో తమ విదేశాంగ వ్యవహారాలను తామే చూచుకోవాలని, ఇండియా ప్రమేయం పనికి రాదని, ఐక్యరాజ్యసమితిలో తమకు విడిగా ప్రాతినిధ్యం వుండాలని ఒక కోర్కె బయలుదేరింది. భూటాన్ స్వతంత్రరాజ్యం కనుక అది ఆ విధంగా కోరుతుంటే ఇండియా అంగీకరించడం దాని క్షేమం దృష్ట్యా ఉత్తమం కాగలదు.

అయితే, ఇండియా ఉత్తరపు, ఈశాన్యపు సరిహద్దులలో పరిస్థితులు వెనుకటివలె లేవు. కమ్యూనిస్టు చైనా దురాక్రమణ తత్త్వంతో, విస్తరణకాంక్షతో పనిచేస్తున్నది. దాని కన్ను టిబెట్‌ను దాటి సిక్కిం, భూటాన్‌లపై పడింది. అందుచేత భూటాన్ తన ప్రాదేశిక సమగ్రతను, స్వాతంత్ర్యాన్ని రక్షించుకొనడానికైనా ఇండియాతో పూర్వపుసంబంధాలను, అంతకంటె గాఢ సంబంధాలను కొనసాగించక తప్పదు.

రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరికి స్వాగతం చెబుతూ భూటాన్‌రాజు జిగ్మీ దోర్జీ వాంగ్‌చుక్ ఇండియా తమకు చేస్తున్న సహాయానికి కృతజ్ఞత వెల్లడించారు. ఆయన ప్రసంగ మేమి, శ్రీ గిరికి స్థానిక ప్రజలిచ్చిన అఖండ స్వాగతమేమి భూటాన్‌కు ఇండియా పట్ల గల స్నేహ గౌరవాలను వెల్లడిస్తున్నాయి. ఈ స్నేహసంబంధాలను దృఢతరం చేసుకోవలసిన బాధ్యత ఉభయ దేశ ప్రభుత్వాలపై వున్నది. ఇందుకు భారత రాష్ట్రపతి ప్రస్తుత పర్యటన తోడ్పడగలదని ఆశించవచ్చు.

అభ్యుదయ సాధనకు భారతదేశం కృషి

ఇరువురు అమెరికన్ కాంగ్రెసు ప్రతినిధుల వివరణ

వాషింగ్టన్, ఏప్రిల్ 24 అంతర్జాతీయ వ్యవహారాలలో స్వేచ్ఛా ప్రతిపత్తిని జాతీయతా భావాన్ని కాపాడుకొనడంలో భారతదేశం ఇతర వర్ధమాన దేశాలవలె సమర్థవంతంగా వ్యవహరిస్తున్నదని ఇరువురు అమెరికన్ కాంగ్రెస్ ప్రతినిధులు చెప్పారు.

ఆసియా దేశాలలో పర్యటించి పరిశీలన జరిపిన డెమోక్రాట్ ప్రతినిధి లెసర్ ఉల్ప్, రిపబ్లికన్ పార్టీ ప్రతినిధి హెర్బర్ట్ జిస్కి, భారతీయులు అమెరికాపట్ల స్నేహభావం కలిగివున్నారని తమ నివేదికలో వివరించారు.

భారతదేశం ఆర్థిక, సాంఘిక, రాజకీయ సమస్యలతో సతమతమవుతూ వున్నప్పటికి వాటిని పరిష్కరించుకొనడానికి కృషిచ్చియంలో, జాతీయ దృక్పథంతో కృషిచేస్తున్నదని వారు విశదపరచారు.

బైలదిల్లా 5 వ గనికి మే 9 న పాలంభం

కేంద్ర మంత్రి శ్రీ జగన్నాథరావు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్టణం, ఏప్రిల్ 24—బైలదిల్లా ఇనుము ఖనిజం గనులలో అయిదవ గనికి మే తొమ్మిదిన ప్రారంభోత్సవం జరుగుతుందని కేంద్ర గనుల శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఆర్. జగన్నాథరావు నేడిక్కడ ప్రకటించారు.

ఈ గనిలో 28 కోట్ల టన్నుల ఖనిజనిధి వుంది ఇందులో 68 శాతం వరకు ఇనుము దొరుకుతుంది.

ఇంత పెద్ద మొత్తంలో అంత అధిక శాతం ఇనుము ప్రపంచంలో ఎక్కడా లభ్యంకావడంలేదట.

ఇనుపఖనిజాన్ని జపాన్‌కు ఎగుమతిచేసే నిమిత్తం విశాఖపట్టణం వరకు ఖనిజాన్ని రవాణా చేసేందుకు అనుకూల పరిస్థితులను తెలుసుకొనేందుకు మంత్రి శ్రీ జగన్నాథరావు ఆగ్నేయ రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ కృష్ణ దండ్రతో చర్చించారు.

బైలదిల్లా నుంచి కడిచిన ఏడాది 32 లక్షల టన్నుల రవాణా జరుగగా ఈ ఏడాది 42 లక్షల టన్నుల ఖనిజం రవాణా జరుగుతుందని శ్రీ జగన్నాథరావు చెప్పారు.

కిరుబురు నుంచి జరిగే 15 లక్షల టన్నుల రవాణాలో మాత్రం మార్పు వుండదు.

ఈ అయిదవ సంవత్సరం గని 1974 నుంచి ఎగుమతులను ప్రారంభిస్తుంది. అప్పటికి విశాఖ పోర్టర్ హార్బర్ నిర్మాణం పూర్తి అవుతుంది.

1974 నాటికి అయిదవ సంవత్సరం గని 80 లక్షల, నాల్గవ గని నుంచి 40 లక్షల టన్నులు చొప్పున ఎగుమతి అవుతుంది.

మూడు ఉక్కు ఫ్యాక్టరీలు

అవసరం మూడు ఉక్కు ఫ్యాక్టరీలను నిర్మించే అవకాశం వున్నదని శ్రీ జగన్నాథరావు పేర్కొన్నారు

కాలేజీ తెలుగు సాహిత్య సంఘానికి ప్రథమంగా ముస్లిం విద్యార్థి ఎన్నిక

హైదరాబాద్, ఏప్రిల్ 24— హైదరాబాద్‌లోని నానక్‌రాం భవాన్‌దాస్ కాలేజీ తెలుగు సాహిత్య సంఘం అధ్యక్షులుగా ప్రప్రథమంగా ఒక ముస్లిం విద్యార్థి ఎన్నికయాడు.

శ్రీ హుసేన్, ఏమగుడు ప్రత్యర్థులను ఎన్నికలలో మొన్న ఓడించారు. తత్ఫలితంగా విద్యార్థులలో వున్న విభిన్న గ్రూపులు ఈ విషయాన్ని గురించి తీవ్రంగా చర్చించడం ప్రారంభించాయి. ఏ పైనా, అవాంఛనీయ పరిణామాలు సంభవిస్తాయనే భయంతో ప్రిన్సిపాల్ పోలీసుల సహాయం కోరారు. ఏ దుర్ఘటనలు ఇంతవరకు జరగలేదు.

న్యూఢిల్లీకి నాగభూమి ముఖ్యమంత్రి శ్రీ సెమా రాక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24— నాగభూమి ముఖ్యమంత్రి శ్రీ హెచ్. సెమా, ఆర్థిక మంత్రి వి హెచ్. జామీర్ నేడు ఇక్కడకు వచ్చారు. వారు రాజధానిలో ఆరు రోజులు వుంటారు.

ప్రధాని, ఇతర కేంద్రనాయకులతో వారు రాష్ట్ర సమస్యల గురించి చర్చలు జరుపుతారు.

తరువాత ఉత్తరపులు వచ్చే వరకు స్కాటిష్ మిషనరీ డి. ఓ. షా, ఆయన సతీమణి ఇండియాలోనే వుండడానికి భారత ప్రభుత్వం అనుమతించిందని వెల్లూరువార్త.

1972 ఎన్నికలలో వివిధ పక్షాల భవిష్యత్తు

1972 నాటికి భారతదేశంలో రాజకీయ పరిస్థితి ఏ విధంగా వుంటుందో చెప్పడం కష్టం కాదు. సమూలంగా పరిస్థితి తారుమారు కావచ్చు; అనుకొని విధంగా సంఘటనలు జరిగితే పరిస్థితి మెరుగుకావచ్చు. వచ్చే రెండు సంవత్సరాలలో ఇప్పటి అనుభవాన్నిబట్టి చూస్తే దేశపరిస్థితి పూర్తిగా దిగజారేటట్టు కనబడుతుంది. కనీసం మూడు సంవత్సరాల అనుభవాన్నిబట్టి చూస్తే కేంద్రంలోను, రాష్ట్రాలలోను అరాజక పరిస్థితి, అవ్యవస్థ ఏర్పడేటట్టు గోచరిస్తున్నది. మొత్తం మీద దేశ పరిస్థితి అంధకారబంధురంగా వుంది.

నాల్గవ జనరల్ ఎన్నికలకు ముందే కొందరు కాంగ్రెసు నాయకులు కేంద్రంలో మిశ్రమ ప్రభుత్వం రావాలని మాట్లాడారు. ఆ మిశ్రమ ప్రభుత్వాలు దేశం అభివృద్ధిచెందడానికి అవసరమని కూడా వాదించారు. అదృష్టవశాత్తు లోకసభలో కాంగ్రెసుకు మెజారిటీ లభించింది. అప్పటికి కాంగ్రెసు రెండుగా చీలలేదు. అప్పుడైనా కాంగ్రెసుకు లభించిన మెజారిటీ నామమాత్రమే. కాంగ్రెసు రెండుగా చీలిన తరువాత శ్రీమతి ఇందిరా గాంధి ప్రభుత్వం మైనారిటీ ప్రభుత్వమైనది. శ్రీమతి ఇందిరా గాంధి తన ప్రభుత్వం నిలబడడానికి సిద్ధాంత సామ్యంలేని ప్రతిపక్షాలపై ఆధారపడవలసి వచ్చింది. ప్రతిపక్షాలు వాటి వాటి అవసరాలనుబట్టి శ్రీమతి గాంధి ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నాయి. కాంగ్రెసు విభజన జరిగిన తరువాత కూడా వీరి సహాయంతో 1972 వరకు ప్రభుత్వాన్ని నడపడానికి ఆయత్తపడుతున్నారు. వివిధ పార్టీలలోని అంతరంగిక పైరుద్వాయవల్ల ప్రభుత్వం పతనం కాకపోతే అధికారంపై మోజువల్ల దిన దిన గండంగా ప్రభుత్వాన్ని నడిపి సాగించవచ్చు. ఏ పార్టీ ఏ ఎత్తు వేసినా అమేరకు సంతర్పణ వుంటే వారు తృప్తిపడి తమ సహాయాన్ని అందిస్తూ వుంటారు. కాని, 1972 తరువాత ఏమి జరుగుతుంది?

అయిదవజనరల్‌ఎన్నికలలో కాంగ్రెసు భవిష్యత్తు దేశ భవిష్యత్తులో అంతర్భాగం వేసుకొని వుంది. కాబట్టి ఆలోచించవలసి వస్తున్నది. ఇంతవరకు కాంగ్రెసు ప్రభుత్వాలు భారత రాజకీయాలలో స్థిరత్వాన్ని ప్రసాదించాయి. 1967 వరకు కాంగ్రెసు ప్రభుత్వాలు పూర్తి మెజారిటీతో దేశాన్ని పరిపాలించినవి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన దగ్గరనుంచి కాంగ్రెసు క్రమానుగతంగా బలహీనం కాసాగింది. కాని, కాంగ్రెసువారు అధికార దాహంతో దీనిని గ్రహించలేకపోయారు. మిశ్రమ ప్రభుత్వాల పేరులతో ఏదో ఒక విధంగా అవసరార్థాన్ని తొక్కిపెట్టారు. యు. పి.లో, హరియానాలో, తమ ప్రభుత్వాలను కాంగ్రెసు స్థాపించింది. తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లలో కాంగ్రెసు దాపుదెబ్బతిని తిరిగి కోలుకోలేకపోయింది. కొలుకొనే సూచనలు కూడా కనిపించడం లేదు. 1972లో వాత కాంగ్రెసు కాని, క్రొత్త కాంగ్రెసుకాని ఈ రాష్ట్రాలలో అధికారంలోకి రాలేవు

దేశంలో స్థిరమైన సక్రమమైన పరిపాలనకు వీలైన ప్రభుత్వం రావాలంటే ఒక రాజకీయ పక్షం లోకసభలో పూర్తి మెజారిటీ సంపాదించాలి. అప్పుడే దేశంలో సుస్థిరమైన ప్రభుత్వం ఏర్పడుతుంది. మంచి పరిపాలన నాగిందడానికి వీలౌతుంది. ఇప్పటి పరిస్థితినిబట్టి చూస్తే క్రొత్తకాంగ్రెసు కాని, పాత కాంగ్రెసుకాని పార్లమెంటులో పూర్తి మెజారిటీ సంపాదించలేవు. ఏ ఇతర పార్టీకి ఆ నావకాశంలేదు. కాంగ్రెసు చీలకుండా వున్నా వచ్చే జనరల్ ఎన్నికలలో పూర్తి మెజారిటీని సంపాదించడం కష్టం.

ఇప్పుడైనా అవసత్యాన్నిగ్రహించి, దేశశ్రేయస్సు కోసం, వ్యక్తి స్వార్థాలను వీడి తిరిగి కలిసి పూర్తి మెజారిటీని సంపాదించడానికి ప్రయత్నిస్తే బాగుంటుంది. కాని ఇదిసంభవమా? పాతకాంగ్రెసు, క్రొత్త కాంగ్రెసు నాయకులు ఇది సంభవమంటున్నారు కాని అప్పుడప్పుడు పాత స్నేహితుల మధ్య పరస్పర వార్తలు వస్తునాయి. శ్రీ కామరాజ్ ఒక స్నేహితుని ఇంట్లో శ్రీ డి.పి. మిశ్రాను కలుసుకున్నట్టు శ్రీ యస్. కె. పాటిల్ శ్రీ చవాన్ పుట్టినరోజున శుభాకాంక్షలు అందించినట్టు వార్తలు వస్తున్నాయి. మరొకవైపున కలవాలనే వార్తలు వీరి వార్తలని, అసత్యపు వార్తలని ఖండనలు కూడా వస్తున్నాయి. కాని, రెండు వర్గాలవారికి తమకు ఏమి జరగబోతున్నదో పూర్తిగా తెలుసు. అందువల్లనే కలవాలనే ఆకాంక్ష కనిపిస్తున్నది. 1972లో ఇద్దరు వేరుగా వుంటే అధికారంలోకి రాలేమని కూడా గ్రహించారు. నైతికంగా చీలిన శక్తులుగా ప్రజల ముందుకు పోలేమని కూడా అర్థంచేసుకున్నారు. కాని, క్రొత్త కాంగ్రెసులో యువకులు—పాత కాంగ్రెసులో యువకులు కాంగ్రెసు తిరిగి కలవడానికి అంగీకరించడం లేదు.

లోకసభలో ఏ పార్టీకి మెజారిటీ లభించకపోతే, దేశానికి ఏమి జరుగుతుందోనని వూహించుకుంటే భయం కలుగుతుంది. ఒకే సిద్ధాంతం ప్రాతిపదికపై ఏర్పడిన ప్రభుత్వాలు విఫలమైనాయి. విభిన్న సిద్ధాంతాలపై ఏర్పడిన ప్రభుత్వాలు విఫలమవడమే కాక నైతికంగా దిగజారి అప్రతిష్ఠకు లోనై అరాజకాన్ని తీసుకొని వచ్చి, అమానుషంగా పరిపాలించి పతనమైనాయి. ఇండియాలో ఈ రకమైన పార్టీలు మిశ్రమ ప్రభుత్వంగా ఏర్పడి అధికారంలోకివస్తే పార్లమెంటరీ ప్రభుత్వానికి, ప్రజాస్వామ్య ప్రభుత్వానికి స్వస్తివాచకం పాడబడుతుంది. రెండు కాంగ్రెసులకు పునస్సంధానం జరగకపోయిన, ఏ వాట్లకి మెజారిటీ లభించకపోయినా ఈ దారుణ పరిణామాన్ని 1972 లో వారించడం కష్టం.

రాష్ట్రాలలో కథ వేరు. వాటి పరిస్థితివేరు. కాంగ్రెసు పతనం తరువాత రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలు ఆవిర్భవించినవి. తమిళనాడులో ఎడుపులేని ప్రాంతీయపక్షంగా డి.ఎం.కె. ఆవిర్భవించింది. అధికారం చేతికి రావడంతో వీరి ఆలోచనా విధానంలో మార్పు వచ్చింది. వీరి ఎత్తుగడలు పూర్తిగా మారినవి. వీరు బాధ్యతాయుతంగా ప్రవర్తించ నారంభించారు. అధికారంలో బహుకాలం వుండాలనే వీరి కాంక్ష. వీరిని ఈ విధంగా మార్చింది కరుణానిధి, కేంద్రంలో డి.ఎం.కె. ను కొత్త కాంగ్రెసుతో కలిపి రెండు పిట్టలను ఒకే దెబ్బలో కొట్టాడు. డి.ఎం.కె. ప్రభుత్వం కోరినవన్నీ కేంద్ర ప్రభుత్వం చేయవలసింది. లేకపోతే శ్రీమతి గాంధి ప్రభుత్వానికి మనుగడ వుండదు. దూరదృష్టితో ఆలోచిస్తే తమిళనాడులో కరుణానిధి ఎత్తుగడతో వచ్చే ఎన్నికలలో కొత్త కాంగ్రెసుకు సమాధి కట్టినట్టే. కొత్త కాంగ్రెసు పార్లమెంటులో డి.ఎం.కె.తో చేసిన చుట్టరికంతో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలలో ఏ విధంగా పోటీ పెడతారో చూడవలసివుంది. లేకపోతే డి. ఎం. కె తో ఎన్నికలలో పొత్తు కలవుకొంటారా? తమిళనాడులో కొత్త కాంగ్రెసును ఎత్తివేసుకొంటారా? ఏ మార్గాన్ని పోవాలన్నా ముందు గొయ్యి, వెనుక నుయ్యి అన్న పరిస్థితి ఏర్పడింది.

పంజాబ్‌లో అకాలీలు తమిళనాడులో డి. ఎం. కె. వలె బలీయంగా లేరు. గుర్నామ్‌సింగ్ రంగం నుంచి నిష్క్రమించినా డి. ఎం. కె.కు, అకాలీలకు స్నేహం పోలేదు. ప్రత్యేక శిక్షరాజ్యం కావాలని వాదించే భూపేంద్రసింగ్‌కు కొత్త కాంగ్రెసు ఎందుకు మద్దతు ఇచ్చింది? ఒకసారి శ్రీమతి ఇందిరా గాంధీ ఇట్టి వైఖరి అనుసరించడం వల్లనే కేరళలో కాంగ్రెసు లేకుండా పోయింది. పంజాబ్‌లో కూడా కాంగ్రెసు లేకుండాపోతుంది. పంజాబులో ప్రాంతీయతత్వం పోవడం కల్ల.

ఉత్తరప్రదేశ్‌లో కొన్ని విచిత్రమైన సంఘటనలు జరుగుతున్నాయి. ప్రస్తుతానికి చరణ్‌సింగ్ అధికారంలో స్వారీచేస్తున్నాడు. ఆయన అధినేతగా వున్న భారతీయ క్రాంతిదళానికి కులం ప్రాతిపదిక. జాట్స్ అనే తెగవారుఉత్తరప్రదేశ్‌లో ఎక్కువగా వున్నారు. వారే అధికారాన్ని సాగిస్తారు. వారికే ఎక్కువ బలం వుంది. జాతీయపార్టీలను అడ్డంపెట్టుకొని ప్రాంతీయ పార్టీగా కుల ప్రాతిపదికపై అధికారంలోకి వస్తారు.

ఇతర రాష్ట్రాలలో కూడా ప్రాంతీయతత్వం, కులతత్వం ఎక్కువైంది. మహారాష్ట్రలో శివసేన, నాగవిదర్భలో ఆన్‌దోలన్ సమితి మొదలైనవి మచ్చుకు విదర్శనాలు. వీటి ప్రభావం భారత రాజకీయాలపై వుంటుంది. అఖిలభారత పార్టీలు సిద్ధాంత సామ్యం వుండి కూడా చీలిపోయినవి. కాంగ్రెసు రెండుగా చీలింది. మూడు సోషలిస్టు పార్టీలు ఏర్పడినవి. రెండు కమ్యూనిస్టు పార్టీలు, వీరివి చందువామనే నక్సలైట్లు ఏర్పడ్డారు. స్వతంత్ర పార్టీకి కూడా ఈ వాసన సోకింది. ఈ పరిస్థితిలో 1972 లో ఏ పార్టీ కూడా ఏకపార్టీగా వస్తుందనుకోవడం భ్రమ

ఈ నిస్పృహ వల్ల దేశంలో చాలామంది నియంతృత్వం వస్తే పరిస్థితి బాగుపడుతుందని భావిస్తున్నారు. ఒకనాటి నియంతృత్వం వస్తే దానిని తొలగించడం అసాధ్యం. అందువల్లనే అదిపరిష్కార మార్గం కాదు కొందరు చిన్న పార్టీలన్నీ పోయి, రెండు పార్టీలుగా ఏర్పడితే దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ సుస్థిరంగా వుంటుందని భావిస్తున్నారు. మనదేశంలో వర్గాల పరిణామం సరిగా జరుగలేదు. దేశం అభివృద్ధి చెందవలసిన విధంగా, సాంఘికంగా కాని, యాంత్రికంగాగాని అభివృద్ధి కాలేదు. అందువల్లనే దేశంలో కలగూరగంప రాజకీయపార్టీలు స్థిరత్వం లేకుండా ఆవిర్భవించినవి. దీనికి తడుబ్బాయం ఒక్కటే కనిపిస్తున్నవి. ప్రజలు పార్టీలపై ఆధారపడకుండా. హేతుయుతంగా ఆలోచించగలిగి, నీతిదాయకంగా ప్రవర్తించగలిగి, అధికార తృష్ణకు లొంగకుండా, ప్రజాశ్రేయస్సే ప్రధానంగా పెట్టుకొన్న వ్యక్తులను ఎన్నుకొంటే పరిస్థితి పూర్తిగా మారుతుంది. ప్రజాస్వామ్యం సుస్థిరంగా నాటుకుంటుంది. ప్రభుత్వ యంత్రాంగం ఒడుదుడుకులు లేకుండా సాగుతుంది. ప్రజలకు మంచి ప్రభుత్వం లభిస్తుంది. అంతరంగికంగా దేశం బలపడితే దేశాన్ని బాహ్యశక్తులు ఏమీ చేయలేవు. ఈ మార్గాన పయనిస్తేనే దేశానికి భవిష్యత్తు వుంది.

—శ్రీ మేకా చక్రపాటి

32 ఏళ్ళు కాపురం చేసిన తర్వాత మగనికి విడాకులు

హైదరాబాద్ కోర్టులో కేసు దాఖలు

హైదరాబాద్, ఏప్రిల్ 24—భర్తతో 32 ఏళ్ళపాటు కాపురంచేసి, 31 సంవత్సరాల వయసున్న పెద్దకుమార్తెను, 22 సంవత్సరాల వయస్సున్న చిన్న కుమార్తెను కన్న 55 సంవత్సరాల వయస్సుగల ఒకామె, 61 ఏళ్ళ తనభర్తకు విడాకులివ్వడానికి కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.

ఈమె పేరు క్వందుమ్నీసా అబ్బాసిబేగం. ఈమె ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పిలానీ కాలేజీలో రీడర్‌గా పనిచేస్తోంది. భర్త డాక్టర్ మహమ్మద్ అజీజ్‌ఖాన్. ఈయన రిటైరైన ప్రభుత్వ డాక్టర్.

హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు మూడవ అసిస్టెంట్ జడ్జిముందు శ్రీమతి బేగం సాక్ష్యం చెబుతూ, తన భర్త "పాశవిక" వ్యక్తి కాదని, పొద్దస్తమానం సతాయిస్తుంటాడని, తనను వేధించుకుతినడంద్వారా ఆయన సంతోషం అనుభవిస్తాడని అన్నది.

ఆమె భర్త శ్రీ ఖాన్ సాక్ష్యం చెబుతూ, తన భార్య చేసిన ఆరోపణలన్నీ అబద్ధాలని, తమ సాంసారిక జీవితం ప్రశాంతంగాను, అనురాగపూరితంగాను ఇంతవరకు నడిచిందని అన్నారు.

వ్యవసాయ యాంత్రికీకరణకు పరపతి సౌకర్యాలు

రు. 500 కోట్ల మేరకు లభ్యం కాగలవట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24— చతుర్థ ప్రణాళికాకాలంలో వ్యవసాయరంగంలో యాంత్రికీకరణకు అయిదువందల కోట్ల రూపాయల మేరకు పరపతి సౌకర్యాలు లభ్యంకాగలవని ఆహార, వ్యవసాయ శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ.పి. షిండే నిన్న ఇక్కడ చెప్పారు.

ఇక్కడి వ్యవసాయ యంత్రాలు, పరికరాలపై గోష్ఠి ముగిసిన అనంతరం పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ, శ్రీ షిండే, వ్యవసాయ యాంత్రికీకరణకు పెక్కు సర్వీసు కేంద్రాలు అవసరమని, అయితే వీటివల్ల ఎక్కువ ప్రణాళికా కాలంలో దాదాపు ఇరవై వేల ఇంజనీర్లకు ఉపాధి సౌకర్యం లభించగలదని చెప్పారు.

ఈమధ్య కాలంలో వ్యవసాయ యంత్రాలకు గిరాకీ పెరిగిందనీ, ఈ పరిస్థితి కొనసాగుతుందనీ ఆయన అన్నారు.

శ్రీ గిరి ఎన్నిక కేసు

"నామినేషన్ పత్రాలను తిరస్కరించడం సరికాదు"

సుప్రీంకోర్టులో శ్రీ ఎస్. సి. మాలిక్ వాదన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24—

రాష్ట్రపతి ఎన్నికలో ఒక అభ్యర్థి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ ఆఫీసర్ "అక్రమంగా తిరస్కరించినందున" శ్రీ గిరి ఎన్నిక చెల్లనేరదని పిటిషనర్ల తరపు న్యాయవాది శ్రీ ఎస్. సి. మాలిక్ వాదించారు.

ఒక అభ్యర్థి నామినేషన్ పత్రాలను దాఖలు చేసిన వ్యక్తి మరొక అభ్యర్థి నామినేషన్ పత్రాలను కూడా దాఖలు చేయడం సక్రమం కాదని పేర్కొంటూ రిటర్నింగ్ ఆఫీసర్ ఒక అభ్యర్థిని రంగం నుంచి తొలగించడం సముచితం కాదని శ్రీ మాలిక్ పేర్కొన్నారు.

యోగిరాజ్ సూర్యదేవ్‌ను పోటీ నుంచి తప్పించడానికి ఉపయోగించబడిన రూల్ 6 (3) రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికల చట్టానికి విరుద్ధమని శ్రీ సి. మాలిక్ అన్నారు.

శ్రీ సూర్యదేవ్ నామినేషన్ పత్రాలను ప్రతివాదించి బలపరిచినవారుఅంతకుముందు శ్రీ రాజ్‌భోజ్ నామినేషన్‌ను ప్రతిపాదించినవారేనన్న కారణంతో నామినేషన్ పత్రాలను తిరస్కరించడం, ఒక అభ్యర్థిని ప్రతిపాదించడానికి అభ్యర్థికి, ఓటరుకువున్న హక్కును ఉల్లంఘించడమేనని శ్రీ మాలిక్ వాదించారు.

అందువల్ల రూల్ 6 (3) ఎన్నికల చట్టానికి విరుద్ధమని, అభ్యర్థి నామినేషన్ తిరస్కరించడం చట్టంలోని 18 (1) సెక్షన్‌ప్రకారంఅక్రమమని ఆయనఅన్నారు.

శ్రీ గిరి తరపు న్యాయవాది శ్రీ దప్తారీ వాదిస్తూ రూల్ 6 (3) సరిఅయినదేనని పేర్కొన్నారు. ఒకవేళ అది సరైనది కాకపోయినప్పటికి నామినేషన్ పత్రాలతిరస్కృతి ఎన్నికలపై ఎట్టి చెడు ప్రభావం చూపించో విరుచవలసిన బాధ్యత పిటిషనర్‌దేనని ఆయన వాదించారు.

తమ వాదనకు మద్దతుగా శ్రీ దప్తారీ 1915 నుంచి లెజిస్లేటర్స్‌కు జరుగుతున్న ఎన్నికలలోని సంప్రదాయాలను వివరించారు. 1915 నుంచి ఇంతవరకు ఏ ఎన్నికలోను ఒకే వ్యక్తి ఇరువురు అభ్యర్థులకు నామినేషన్స్ దాఖలు చేయడం జరగలేదని ఆయన అన్నారు.

ఒక అభ్యర్థి నామినేషన్ పత్రాన్ని రిటర్నింగ్ ఆఫీసర్ తిరస్కరించినందువల్ల ఎన్నికలపై ఎట్టి ప్రభావంవుండదని, ఒకవేళ వున్నా, దానిని విరూపించవలసినది పిటిషనర్లేనని శ్రీ దప్తారీ అన్నారు.

నామినేషన్ పత్రాలను అక్రమంగా తిరస్కరించడమేకనుక జరిగితే, దానివల్ల ఎన్నికకు ఎట్టిప్రభావం వుండదని విరూపించవలసినది మీరేనని న్యాయమూర్తి శ్రీ నీలి శ్రీ దప్తారీతో అన్నారు.

ప్రకా ప్రతివిధుల చట్టం సవరణ ఒక ఓటరు ఇద్దరు అభ్యర్థుల నామినేషన్స్ దాఖలు చేయవచ్చునని, సూచిస్తున్నదని పేర్కొంటూ ఉదాహరణగా అమలోక్‌రామ్ కేసును చూపారు.

శ్రీ ప్రసాద్‌కు మద్రాసులో సన్మానం

మద్రాసు, ఏప్రిల్ 24—ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్‌గారికి నేడిక్కడ ఆంధ్ర వాణిజ్యమండలి ఆధ్వర్యాన సన్మానం జరిగింది.

తమిళనాడు శాసనమండలికి ఎన్నికైన శ్రీ ఎస్. నారాయణస్వామిని కూడా సన్మానించారు.

రత్నగిరి, ఏప్రిల్ 24— జనసంఘం సెంట్రల్ పార్లమెంటరీ బోర్డు ఏప్రిల్ 25 వ తేదీన న్యూఢిల్లీలో సమావేశమై గుజరాత్ కాంగ్రెసుపార్టీలో వచ్చిన చీలికకు కారణంగా ఏర్పడిన రాజకీయ పరిస్థితి గురించి చర్చిస్తుంది.

ఈ విషయాన్ని నిన్న ఇక్కడ శ్రీ బాజ్‌పాయ్ ప్రకటించారు. గుజరాత్ అసెంబ్లీలో జనసంఘానికి ఒకే ఒక్క స్థానం కలదు.

ప్రభుత్వాలను కూలద్రోయడంలో శ్రీమతి గాంధి పాత్ర

మాజీ రక్షణ శాఖ మంత్రి శ్రీ వి.కె. కృష్ణమీనన్ విమర్శ

బొంబాయి, ఏప్రిల్ 24—1967వ సంవత్సరంలో జరిగిన సాధారణ ఎన్నికల తరువాత శ్రీ ఇ. ఎమ్ ఎస్. నంబూద్రిపాద్ నాయకత్వాన కేరళలో అధికారంలోకి వచ్చిన మొట్టమొదటి కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని రద్దు చేయడానికి ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి బాధ్యురాలని శ్రీ వి. కె. కృష్ణమీనన్ అన్నారు.

సోషలిస్టు ప్రజాస్వామ్యం పేరిట అధ్వర్యాన ఏర్పాటుచేసిన సభలో ప్రసంగిస్తూ ఆయన ఈ విషయం చెప్పారు. శ్రీ ఇ.ఎం.ఎస్. ప్రభుత్వాన్ని కూలద్రోయడంద్వారా శ్రీమతి గాంధి నేరం చేశారని శ్రీ మీనన్ అన్నారు.

ప్రభుత్వాలను కూలద్రోయడంలో ప్రధానమంత్రి ఘటికురాలని వర్ణించి, తన వల్ల కాన

ఎ. ఐ. సి. సి. సమావేశానికి ప్రధానివర్గం సన్నాహాలు

ఢిల్లీలో మే 26 వ తేదీన కేంద్ర మంత్రుల, పి. సి. సి. అధ్యక్షుల సంయుక్త సభ ఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24—

అధికార కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జగ్‌జీవన్‌రామ్ కేంద్ర మంత్రులు, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు, కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకులు, వర్కింగ్ కమిటీ సభ్యుల ప్రత్యేక మహాసభను ఇక్కడ మే 26 నుంచి మూడు రోజులపాటు నిర్వహించడానికి నిశ్చయించారు.

కాంగ్రెసు పార్టీ నిర్మాణ, శాసనసభా విభాగాల సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేయడం ఇదే ప్రథమం.

ఒన్నరాత్రి ఉన్నతస్థాయిని చర్చలు జరిగిన తర్వాత ఈ సమావేశాన్ని ఏర్పాటుచేయడానికి నిర్ణయించారు. ఈ చర్చలలో శ్రీ జగ్‌జీవన్‌రామ్, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ పాల్గొన్నారు.

ఈ ప్రత్యేక సమావేశం దేశంలో ఏర్పడిన రాజకీయ పరిస్థితిని సాకల్యంగా పరిశీలిస్తుంది.

జూన్ 13, 14 తేదీలలో సిమ్లాలో జరుగనున్న ఎ.ఐ.సి.సి. సమావేశాన్ని సార్థకం కావించడానికి ఈ ప్రత్యేక సమావేశం తోడ్పడగలదని భావిస్తున్నారు.

ఈ సమావేశం జరిగిన తర్వాత మే 30వ తేదీనుంచి వర్కింగ్ కమిటీ సమావేశాలు రెండు రోజులపాటు జరుగుతాయి.

ఎ.ఐ.సి.సి. సమావేశంలో ప్రతిపాదించదగు తీర్మానం ముసాయిదాను ఆలోచించు వర్కింగ్ కమిటీ పరిశీలిస్తుంది.

శ్రీ జగ్‌జీవన్‌రామ్. ప్రధాని శ్రీమతి గాంధీతో విడిగా సమావేశం జరిపిన శ్రీ బహుగుణ విలేకరులతో మాట్లాడుతూ, ప్రత్యేక సంయుక్త మహాసభ జరిగిన తర్వాత ఏర్పాటైన సమావేశంలో వర్కింగ్ కమిటీ అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించడానికి వీలవుతుందని చెప్పారు.

మే 30 వ తేదీలోగా అనధికార తీర్మానాలను పంపవలసిందిగా ఎ. ఐ. సి. సి. రెండు గేట్లకు ఒక సర్క్యులర్ పంపారు.

ఇజ్రాయెల్ లక్ష్యాలపై ఈజిప్టు విమానాలదాడి

కయిరో, ఏప్రిల్ 24— ఈజిప్టు యుద్ధ విమానాలు ఉత్తర సినాయ్ ప్రాంతంలోని ఇజ్రాయెల్ సైనిక లక్ష్యాలపై దాడులు జరిపి బాంబుల వర్షం కురిపించినవి.

ఈజిప్టు విమానాలు ఇజ్రాయెల్ సైనిక శిబిరాలను ధ్వంసం చేసినట్లు కయిరో రేడియో ప్రకటించింది.

గోలన్ పర్వత ప్రాంతంలో సిరియా, ఇజ్రాయెల్ దళాల మధ్య రెండుగంటలపాటు సంకుల సమరం జరిగినట్టు డిమాస్కస్ రేడియో నిన్న ప్రకటించింది.

ఈ సందర్భంగా సిరియా సైనికులు శతఘ్నులు, మర విరంగులు ప్రేల్చినట్లు రేడియో వెల్లడించింది.

జోర్డాన్. ఇజ్రాయెల్ దళాల మధ్య కాల్పులు జరిగినట్టు అమ్మాన్‌లో ఒక సైనిక ప్రతినిధి వెల్లడించారు.

భగ్నప్రేమికుని ఆత్మహత్యాయత్నం

ఢిల్లీలో విషాద సంఘటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24— తాను ప్రేమించిన యువతి తనను వివాహమాడడానికి నిరాకరించడంతో యువకుడైన ఒక గ్రాడ్యుయేట్ నేడిక్కడ ఆత్మహత్యకు ప్రయత్నించాడని పోలీసులు చెప్పారు.

బట్టలగుట అనేకమంది చూస్తూ వుండగా అశోక్‌కుమార్ అనే యువకుడు కత్తితో తన పొట్టలో తనే పొడుచుకొన్నాడట.

[illegible] 22 యుక్తవయస్కురాలు.

ఆ యువకుడిని స్థానిక ఆసుపత్రిలో చేర్చారు. అతని స్థితి ప్రమాదకరంగానే వుంది.

అశోక్‌కుమార్ నుంచి రాజబాల అనే బాలిక వ్రాసిన ప్రేమలేఖను స్వీకరించ కొన్నట్టు పోలీసులు చెప్పారు.

ఆ లేఖ వల్ల వారిరువురు కాలేజీలో చదువుకొన్నప్పటినుంచి ప్రేమించుకొంటూనే వున్నట్టు తెలుస్తున్నది.

ఆ ఇరువురు కడచిన సంవత్సరమే ఒకే కాలేజీ నుంచి డిగ్రీ పూర్తి చేశారు.

ఎస్. ఎస్. పి. నాయకులపై లాఠీచార్జి

కుట్ర జరిగినట్టు శ్రీ ఫెర్నాండెజ్ ఆరోపణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23—ఢిల్లీలో ఎస్ ఎస్. పి. ప్రదర్శకులపై పోలీసుల అత్యాచారాల వెనక కుట్రవున్నట్టు సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకులు శ్రీ జార్జ్ ఫెర్నాండెజ్ నేడు లోకసభలో ఆరోపించారు.

కేంద్రమంత్రులు శ్రీయుతులు కె.కె.షా, జి. ఆర్. భగత్, వి. సి. శుక్లా, ఎల్. ఎన్. మిశ్రాలు, పెక్కుమంది పార్లమెంటు సభ్యులు కుట్ర జరిగినట్టు తమతో చెప్పారని శ్రీ ఫెర్నాండెజ్ అన్నారు.

ఈ ఆరోపణను సభలో వున్న శ్రీ శుక్లా, శ్రీ మిశ్రాలు ఖండించారు.

"క్షమాపణ" విషయం కూడా దర్యాప్తు కమిషన్ పరిశీలించవలసిన అంశమేనని డిప్యూటీ స్పీకర్ శ్రీ జి. జి. స్వెల్ అన్నారు.

ఢిల్లీలో ఎస్. ఎస్. పి. ప్రదర్శకులపై లాఠీచార్జి

దర్యాప్తుకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి నియామకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23— పార్లమెంటు భవనం వద్ద ఎస్. ఎస్. పి. చౌక్‌లో మొన్న ఆరవ తేదీన ఎస్.ఎస్.పి. ప్రదర్శకులపై జరిగిన అత్యాచారాలను గురించి దర్యాప్తు చేయడానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు చెందిన న్యాయమూర్తి అల్లాడి కృష్ణస్వామిని నియమించారు.

కేంద్ర హోం శాఖ స్టేట్ మంత్రి శ్రీ వి. సి. శుక్లా నేడు లోకసభలో ఈ విషయం ప్రకటించారు. అంతకుపూర్వం శ్రీ జార్జ్ ఫెర్నాండెజ్ మాట్లాడుతూ, అత్యాచారాలకు కారకులైనవారిని శిక్షించాలని కోరారు.

"సోషలిజం నినాదం నిరుద్యోగ సమస్యను పరిష్కరించలేదు"

శ్రీ ప్రగడ కోటయ్య ప్రకటన

విజయవాడ, ఏప్రిల్ 24- విద్యాధికులలో నిరుద్యోగసమస్య సోషలిజం నినాదం ద్వారా పరిష్కరింపబడలేదని, గ్రామసీమలలో వున్న చేతివృత్తుల వారి నిరుద్యోగం తీవ్రరూపం దాల్చుతున్నదని పార్టీ కాంగ్రెస్ రాష్ట్ర సంఘం కార్యదర్శి, శాసన సభ్యుడు శ్రీ ప్రగడ కోటయ్య మొన్న అన్నారు.

ఇటీవల కొత్త కాంగ్రెస్ నాయకులు తమ నివాసం రాజకీయ మహాసభలో ప్రసంగిస్తూ చెప్పిన విషయాలపై వ్యాఖ్యానిస్తూ, శ్రీ కోటయ్య, లక్షలాదిగా వున్న నిరుద్యోగులకు ఉద్యోగ వసతి కల్పించే విధంగా ప్రభుత్వ విద్య పారిశ్రామిక, ఆర్థిక విధానాలు రూపొందింపబడినప్పుడే నిరుద్యోగ సమస్యకు పరిష్కార మార్గం దొరకుతుందని అన్నారు.

సాంకేతిక వృత్తి విద్యలకు చెందిన యువకులకు ప్రైవేట్, పబ్లిక్ రంగాలలో ఉద్యోగవసతి కల్పించే విధంగా మనం విద్యావిధానాన్ని రూపొందించు కోవాలని ఆయన అన్నారు.

సాధారణ మానవునికి సోషలిజం నినాదం వలన సంతృప్తి కలగదని, అతనికి ఉద్యోగ వసతి కలుగజేయాలని శ్రీ కోటయ్య అన్నారు.

కాంగ్రెసు పార్టీ నిర్మాణ, శాసనసభా విభాగాల సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేయడం ఇదే ప్రథమం.

ఒన్నరాత్రి ఉన్నతస్థాయిని చర్చలు జరిగిన తర్వాత ఈ సమావేశాన్ని ఏర్పాటుచేయడానికి నిర్ణయించారు. ఈ చర్చలలో శ్రీ జగ్‌జీవన్‌రామ్, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ పాల్గొన్నారు.

ఈ ప్రత్యేక సమావేశం దేశంలో ఏర్పడిన రాజకీయ పరిస్థితిని సాకల్యంగా పరిశీలిస్తుంది.

జూన్ 13, 14 తేదీలలో సిమ్లాలో జరుగనున్న ఎ.ఐ.సి.సి. సమావేశాన్ని సార్థకం కావించడానికి ఈ ప్రత్యేక సమావేశం తోడ్పడగలదని భావిస్తున్నారు.

ఈ సమావేశం జరిగిన తర్వాత మే 30వ తేదీనుంచి వర్కింగ్ కమిటీ సమావేశాలు రెండు రోజులపాటు జరుగుతాయి.

ఎ.ఐ.సి.సి. సమావేశంలో ప్రతిపాదించదగు తీర్మానం ముసాయిదాను ఆలోచించు వర్కింగ్ కమిటీ పరిశీలిస్తుంది.

శ్రీ జగ్‌జీవన్‌రామ్. ప్రధాని శ్రీమతి గాంధితో విడిగా సమావేశం జరిపిన శ్రీ బహుగుణ విలేకరులతో మాట్లాడుతూ, ప్రత్యేక సంయుక్త మహాసభ జరిగిన తర్వాత ఏర్పాటైన సమావేశంలో వర్కింగ్ కమిటీ అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించడానికి వీలవుతుందని చెప్పారు.

మే 30 వ తేదీలోగా అనధికార తీర్మానాలను పంపవలసిందిగా ఎ. ఐ. సి. సి. రెండు గేట్లకు ఒక సర్క్యులర్ పంపారు.

శ్రీ జగ్‌జీవన్‌రామ్ సలహాసంఘం

ఏప్రిల్ 27 వ తేదీన ఢిల్లీలో సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24— అధికార కాంగ్రెసు అధ్యక్షునికి పార్టీని పటిష్టం కావించే విషయమై సలహాలివ్వడానికి శ్రీ డి. సంజీవయ్య అధ్యక్షతన ఎనమండుగురు సభ్యులతో ఏర్పాటైన కమిటీ మొట్టమొదటి సమావేశం ఏప్రిల్ 27వ తేదీన జరుగుతుంది.

బొంబాయి మహాసభ తర్వాత ఏర్పాటైన పెక్కు ఉపసంఘాలను, ప్రత్యేక విభాగాలు తమ కార్యక్రమాలను త్వరితగతిని నిర్వర్తించడవలసిందిగా కోరినట్టు కూడా తెలుస్తున్నది.

నిన్నా ఎ. ఐ. సి. సి. సారథ్య సంఘం రానున్న రెండు రోజులలో సమావేశమౌతుంది.

బొంబాయి మహాసభ అనంతరం ఏర్పాటు చేసిన అటు పైగా ప్రత్యేక విభాగాల కన్వీనర్ల సమావేశం ఏప్రిల్ 28వ తేదీన జరుగుతుంది ఈ సమావేశం ఇంతవరకు వివిధ విభాగాలు పాటించిన పురోభివృద్ధిని సమీక్షించి, ఎ. ఐ. సి. సి. సమావేశానికి చేయగల సిఫారసులను రూపొందిస్తుంది.

నిరాహార దీక్షలతో ప్రభుత్వంపై వత్తిడి

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి విమర్శ

హైదరాబాద్ మండుల సంస్థలో సమ్మె త్వరలో పరిష్కారం కాగలదని మంత్రి శ్రీ త్రిగుణసేన్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24—

ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావడానికి నిరాహారదీక్షకు దిగడాన్ని ప్రధాని నేడు విమర్శించారు. నిరాహారదీక్ష వహించినవారికి తాను సహాయం చేయబోనని ప్రధాని అన్నారు.

అధికారపక్షం కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని ప్రసంగిస్తూ, నిరాహారదీక్షతో తనపై వత్తిడి తీసుకురాలేరని ఆమె అన్నారు.

హైదరాబాద్‌లోని ఇండియన్ డ్రగ్స్, ఫార్మాస్యూటికల్స్ కంపెనీ కార్మికుల కోర్కెలను ఆమోదించవలసిందిగా తాను ప్రధాని నివాస గృహం ముందు నిరాహారదీక్ష జూనుగలనని ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కార్మిక నాయకులు శ్రీ జి. వెంకటస్వామి చేసిన బెదిరింపు దృష్ట్యా ప్రధాని ఈ వ్యాఖ్య చేశారు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సర్వసభ్య సమావేశంలో సాంఘిక సంక్షేమ పథకాల పురోభివృద్ధిని సమీక్షించారు.

అయితే తెలంగాణాకు చెందిన పార్లమెంటు సభ్యుల కోరికపై హైదరాబాద్ మండుల కంపెనీలో సమ్మె సమస్యను చర్చించారు.

మేనేజిమెంట్ వైఖరిని ఆంధ్రప్రదేశ్ ఐ. ఎన్. టి. యు. సి. అధ్యక్షులు శ్రీ జి. వెంకటస్వామి తీవ్రంగా విమర్శించారు. కార్మికులు 30 రూపాయలు పెంచవలసిందిగా కోరుతున్నారని, మేనేజిమెంటు 25 రూపాయలు పెంచడానికి సంసిద్ధతను వ్యక్తపరచిందని, దీనివలన సమ్మె కొనసాగుతున్నదని ఇప్పటికప్పుడే 2.5 కోట్లు నష్టం వచ్చిందని అన్నాడు.

ఇతర ప్రభుత్వ రంగం పరిశ్రమలలో కార్మికులకు హెచ్చు వేతనాలు వస్తున్నట్లు, ఈ వ్యత్యాసాన్ని తొలగించాలని ఆయన కోరాడు.

మేనేజ్‌మెంట్ 27.50 రూపాయలు చెల్లించడానికి అంగీకరించినట్లయితే సమ్మెను ఉపసంహరించడం జరగగలదని శ్రీ వెంకటస్వామి అన్నాడు. ఈ కోర్కెను అమోదించకపోతే తాను నిరాహారదీక్ష వహించగలనని శ్రీ వెంకటస్వామి అన్నాడు.

కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి డాక్టర్ త్రిగుణసేన్ మాట్లాడుతూ, ఈ సమ్మె ఒకటి రెండు రోజులలో పరిష్కారం కాగలదని అన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో మరొక కాంగ్రెసు పార్టీ అవతరణ

కలకత్తా, ఏప్రిల్ 24—వచ్చే నెలలో పశ్చిమ బెంగాల్‌లో మరొక కాంగ్రెసు పార్టీని ఏర్పాటు చేస్తున్నారు.

"బిప్లాబి బంగ్లా కాంగ్రెసు"పు బంగ్లా కాంగ్రెసు ప్రత్యర్థి వర్గం నాయకులు శ్రీ సుకుమార్‌రాయ్ నాయకత్వం వహిస్తారు. శ్రీ రాయ్‌ని ఇటీవల పార్టీ అధ్యక్షపదవి నుంచి తొలగించారు.

మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీతో "రహస్య సంబంధా లున్నందుకు" ఆయనను పార్టీ నుంచి బహిష్కరించారు.

కొత్త పార్టీ మార్క్సిస్టు పార్టీ నాయకత్వాన వామ సంఘటన ఏర్పాటుకు కృషి చేస్తుంది.

శ్రీ భానుప్రకాశ్ పై చర్య

మధ్యప్రదేశ్ యువజన కాంగ్రెసు సభలో అభ్యర్థన

మహాదోర్, ఏప్రిల్ 24- పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు కేంద్రమంత్రి శ్రీ భాను ప్రకాశ్‌సింగ్‌ను వాట్టి నుంచి సస్పెండ్ చేయాలనే తీర్మానాన్ని అధికార పక్ష కాంగ్రెసుకు చెందిన మధ్యప్రదేశ్ యువజన కాంగ్రెసు మహాసభలో ఆమోదించారు.

రేపు మహాసభ ప్రారంభోత్సవం జరుగుతుంది.

ప్రివీ పర్సులపై కాంగ్రెసు విధానాలకు వ్యతిరేకంగా శ్రీ భానుప్రకాశ్ సింగ్ పని చేస్తున్నట్టు ఆ తీర్మానంలో ఆరోపించారు.

70 లక్షల ప్రాథమిక సభ్యత్వం

చేర్పించాలని ప్రతిపక్షం కాంగ్రెసు నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23—వచ్చే నెలాఖరులోపుగా 60, 70లక్షల ప్రాథమిక సభ్యులను చేర్పించాలని ప్రతిపక్షం కాంగ్రెసు నిర్ణయించింది.

పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పాటిల్ ఆదేశాలు విషయం వెల్లడించారు

లెనిన్ దిష్టిబొమ్మ దహనం

చాప్రాలో విద్యార్థుల చర్య

చాప్రా(ఇండియా),ఏప్రిల్ 23-ఇక్కడికి సమీపానగల నవద్వీప్ పట్టణంలో నేడు మార్క్సిస్టుపార్టి ఆధ్వర్యాన జరిగిన లెనిన్ శతజయంత్యుత్సవాలలో కొందరు విద్యార్థులు లెనిన్ దిష్టిబొమ్మను తగులపెట్టారు. పందిరిని నాశనం చేశారు.

విద్యార్థులు కాంగ్రెస్ నాయకత్వాన గల ఛాత్ర పరిషత్ సభ్యులని పోలీసులు పేర్కొన్నారు.

గంగానది ప్రక్కన గల బాదకుల్లా వద్ద ఒకపాఠశాలలో నక్సలైట్స్ అని విశ్వసిస్తున్న మరొక విద్యార్థుల మూక గత రాత్రి మహాత్మా గాంధి చిత్రపటాన్ని దహనం చేసినందుకు ప్రతిగా పై విద్యార్థులు ఈ దుర్యోగైకొన్నారని పోలీసులు భావిస్తున్నారు.

మహారాష్ట్రలో ప్రభుత్వోద్యోగుల మూకుమ్మడి సెలవు

బొంబాయి, ఏప్రిల్ 23—మొత్తం మహారాష్ట్రంలో ప్రభుత్వ కార్యాలయాలలో నేడు సాధారణ కార్యకలాపాలు పూర్తిగా దెబ్బ తిన్నాయి.

ప్రభుత్వ సిబ్బంది నేడు మూకుమ్మడి సెలవుపెట్టడంవలన ఈ పరిస్థితి ఏర్పడింది. కేంద్ర ప్రభుత్వోద్యోగులకు యిచ్చే కనీస భత్యం చెల్లించాలని ప్రభుత్వోద్యోగులు కోరుతున్నారు.

చట్టబద్ధంగా వేజ్‌బోర్డు సిఫార్సుల అమలు

ప్రభుత్వం యోచిస్తున్నట్టు లోకసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23— వేజ్‌బోర్డుల సిఫారసులను అమలు చేయడం "తీవ్ర ఆసక్తి"గా వున్నదని, వాటిని చట్టబద్ధంగా అమలు జరిపే సమస్యను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని కార్మిక శాఖ స్టేట్ మంత్రి శ్రీ భగవత్ ఝా ఆజాద్ నేడు లోకసభలో చెప్పారు"

కార్మిక శాఖ పద్దులపై అసంపూర్తి చర్చలో మంత్రి జోక్యం చేసుకొంటూ, వేజ్‌బోర్డుల సిఫారసుల అమలుపై జాతీయ లేబర్ కమిషన్ ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని చెప్పారు.

స్వేచ్ఛా విపణి పంచదార టారిఫ్ విలువ తగ్గింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23— స్వేచ్ఛా విపణి పంచదార టారిఫ్ విలువను నేటి నుంచి క్వింటాల్ ఒకటికి రు. 140 నుంచి రు. 120కి భారత ప్రభుత్వం తగ్గించింది.

కేంద్ర ఉద్యోగులకు మూడవ వేతన సంఘం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23 — సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ రఘువీర్‌దయాళ్ అధ్యక్షతన అయిదుగురు సభ్యులతో కూడిన కేంద్రప్రభుత్వోద్యోగుల వేతన సంఘాన్ని నేడు భారతప్రభుత్వం ప్రకటించింది.

వేతనసంఘంలోని ఇతరసభ్యులు డాక్టర్ బిహార్ రంజన్ రే, ప్రొఫెసర్ ఎ. కె. దాస్‌గుప్తా, డాక్టర్ వి.ఆర్. పిళ్ళై, హెచ్.ఎన్. రే.

కమిషన్ పరిశీలించే అంశాలలో కూడిన ప్రభుత్వ ప్రకటనను పిటి సాయంత్రం ఆర్థిక శాఖ స్టేట్ మంత్రి శ్రీ పి. సి. సేథి లోకసభ ముందుంచారు.

రక్షణ శాఖ సిబ్బందితోపాటు ఇతర అఖిలభారత సర్వీసులకు చెందిన వారికి కూడా వర్తించే అత్యంత సమగ్రమైన అంశాలను ఈ కమిషన్ పరిశీలిస్తుంది.

ఉద్యోగుల మరణం, ఎవీ విమరణ సంభవించినప్పుడు ఇవ్వవలసిన సౌకర్యాలపై, తాత్కాలిక సహాయంపై సూచనలు చేయవలసిందిగా కమిషన్‌ను కోరారు. వీలైనంత త్వరలో కమిషన్ సిఫారసులు చేయాలని కూడా కోరడం జరిగింది. దీనికి ముందు నియమించిన కమిషన్ సిఫారసులు చేయడానికి రెండు సంవత్సరాలు పట్టింది.

రైల్వే ఉద్యోగులకు, మూడవ, నాలుగవ తరగతి కేంద్ర ప్రభుత్వోద్యోగులకు ఇటీవల ప్రకటించిన వేతన స్తంభన(స్టాగ్నేషన్) దృష్ట్యా ఒక ఇంక్రిమెంటు రాయితీగా ఇచ్చే విషయాన్ని ప్రభుత్వం ప్రత్యేకంగా పరిశీలిస్తున్నది.

1946 నుంచి కేంద్ర ప్రభుత్వోద్యోగులకు నియమించిన వేతన సంఘాలలో ఇది మూడవది, స్వాతంత్ర్యానంతరం నియమించిన రెండవ కమిషన్.

"అవసర ప్రాతిపదికపై కనీస వేతనం" సమస్య ఈ కమిషన్ పరిశీలించే ప్రధానమైన అంశాలలో ఒకటి.

ఆంధ్రప్రదేశ్‌లో సినీ పరిశ్రమ అభివృద్ధికి శ్రీ అక్కినేని దోహదం

—శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్ ప్రశంస

("ఆంధ్రజ్యోతి" విలేకరి) తెనాలి, ఏప్రిల్ 23—

ఆంధ్ర ప్రదేశ్‌లో సినిమా పరిశ్రమాభివృద్ధికి "పద్మశ్రీ" అక్కినేని నాగేశ్వరరావు చేసిన కృషి ప్రశంసనీయమైనదని మొన్న ఇక్కడ జరిగిన సభలో ప్రముఖ పారిశ్రామిక వేత్త, రాజ్యసభ సభ్యులు శ్రీ కె.ఎల్.ఎన్. ప్రసాద్ అభిభాషించారు.

తెలుగుసినిమా పరిశ్రమ ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో అభివృద్ధి చెందినదని, ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావానంతరం సుప్రసిద్ధ నటులు శ్రీఅక్కినేని నాగేశ్వరరావు రాజధాని హైదరాబాద్‌కు తరలివచ్చి ఈ పరిశ్రమను రాష్ట్రంలో ఇంకా అభివృద్ధిచేయడానికిగట్టిగా పూనుకొని కృషి సల్పారని, ఇది ముదావహమయిన పరిణామమని శ్రీ ప్రసాద్ చక్కా డించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా సినీ పరిశ్రమాభివృద్ధికి అండగావుండడానికి వాగ్దానం చేసింది. ఈ పరిశ్రమ దాగా అభివృద్ధి చెందవలసిన అవసరం ఆకాంక్షించారు.

హైదరాబాద్‌లోని సారథి స్టుడియోస్ ప్రముఖ సినీ పారిశ్రామికవేత్త శ్రీ కాంచగడ్డ శ్రీనివాసరావు అధ్యక్షుడు కింకర రావడం హర్షణీయమని శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్ నుడివారు.

శ్రీ కె.ఎల్.ఎన్. ప్రసాద్, శ్రీ కాంచగడ్డ శ్రీనివాసరావు రాజ్యసభ సభ్యులుగా ఎన్నికయిన సందర్భంగా వారి గౌరవార్థం దైనిక పీపుల్ టాకీస్‌లో తెలారి పిలిం ఎజ్జిబిటర్స్ అసోసియేషన్‌వారు గొప్ప విందు చేసి ఈ సన్మాన సభను జరిపారు.

వారి గౌరవార్థం పెద్ద ఎత్తున దాణ సందాను ప్రేల్చారు.

సభకు శ్రీ నన్నపనేని గోపాలరావు అధ్యక్షత వహించారు.

శ్రీ వానిరెడ్డి నారాయణరావు స్వాగత వచనాలను సమర్పించారు.

శ్రీ నన్నపనేని లింగారావు, శ్రీ తుమ్మల జగన్మోహనరావు, శ్రీ వెలువోలు సీతారామయ్య స్వాగతమిచ్చారు. అక్కినేని ఫ్యాన్స్ అసోసియేషన్ తరపున శ్రీ మారి, శ్రీ సాంబశివరావు పెద్ది లియపురిని పుష్పమాలాలంకృతులను చేశారు.

శ్రీనన్నపనేని వెంకట్రావు, శ్రీ మిక్కిలినేని భగవంతరావు, శ్రీ ప్రసాద్, శ్రీ శ్రీనివాసరావు గుణగణాలను, సేవలను ప్రస్తుతిస్తూ ప్రసంగించారు.

సభలో తమకు జరిగిన సన్మానానికి శ్రీ కాంచగడ్డ శ్రీనివాసరావు కూడా ఉచితరీతిన కృతజ్ఞత తెలియజేశారు.

స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థగా ఇండియన్ లేబర్ ఇన్‌స్టిట్యూట్

అప్‌గ్రేడ్ చేసే విషయమై ప్రభుత్వ యోచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23—పరిశ్రమలలో శాంతి,సామరస్యాన్ని పెంపొందించడంలో దోహదపడేందుకు భారత కార్మిక సంస్థను స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థగా అప్‌గ్రేడ్ చేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని కార్మిక మంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడిక్కడ తెలియజేశారు.

పనిపట్ల సంస్థ నిర్వహించే శిక్షణ, పరిశోధన, తదితర కార్యక్రమాలలో ప్రయోగాలు, సూచనల్పాటికి స్వేచ్ఛ లభించగలదని అయన అభిప్రాయం వ్యక్తంచేశారు.

ఇక్కడి లేబర్ ఇన్‌స్టిట్యూట్ వీడ్కోలు ఉత్సవంచేస్తూ శ్రీ సంజీవయ్య పై విధమగా అన్నారు.

వారిశ్రామిక సంబంధాల అధికారులు నిష్పాక్షికంగా వ్యవహరించి కార్మికుల, వారి కుటుంబాల సంక్షేమానికి, సాధ్యమైన ఉద్యోగ పరిస్థితులు నెలకొనడానికి కృషి చేయాలని కేంద్ర మంత్రి కోరారు.

మైనింగ్ పరికరాల సంస్థ

భారీ నిష్పాళ దృష్ట్యా మూసివేయాలని ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23— మైనింగ్, అలైడ్ మెషినరీ కార్పొరేషన్ వ్యవహారాలు పూర్తిగా అస్తవ్యస్తంగా వున్నాయని, అందుచేత దానిని రద్దుచేయడం మంచిదని ప్రభుత్వ రంగం సంస్థల కమిటీ సూచించింది.

ఈ సంస్థ పెట్టుబడి 19 కోట్లు కాగా 1961 మార్చి వరకు 20 కోట్లు నష్టం వచ్చింది.

ఈ సంస్థ ఉత్పత్తి శక్తి 45,000 టన్నుల యంత్ర పరికరాలు కాగా వాస్తవంగా 240 టన్నుల పరికరాలను ఉత్పత్తి చేస్తోన్నారు.

అవాస్తవమైన పథకాలను రూపొందించడంవలన ఈ సంస్థ భారీ నష్టాలకు లోనైనట్టు పార్లమెంటుకు సంబంధించిన విచారణలో వెల్లడించారు.

లిమాయేను కొరడాతో కొట్టాలని వ్రాసిన టంపుల్ జోన్స్

జాడ తెలియలేదని లోకసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23—టంపుల్‌జోన్స్ అనే వ్యక్తి కోసం ప్రభుత్వం విస్తృతంగా దర్యాప్తు చేసినప్పటికి సవక్రమతం కారేదని హోమ్ వ్యవహారాల శాఖ స్టేట్ మంత్రి వి. సి. శుక్లా నేడు లోకసభలో తెలియజేశారు.

ఈ నెలారంభంలో రాజధానిలో ఎస్.ఎస్.పి. ప్రదర్శన సందర్భంగా పార్లమెంటు సభ్యులు శ్రీ మధులిమాయే నిర్వహించిన పాత్రకు ఆయనను బహిరంగంగా కొరడాతో కొట్టాలని సూచన చేసినందుకు టంపుల్ జోన్స్‌పై నిఘాకుల తీర్మానం ప్రతిపాదించాలని కొద్దిరోజులక్రితం కొందరు ఎం. పి. లు కోరారు.

దీనిపై కేంద్రమంత్రి శ్రీ శుక్లా సైప్రకటన చేశారు.

టంపుల్‌జోన్స్ తన సూచనను, న్యూఢిల్లీ దినపత్రిక "హిందూస్తాన్ టైమ్స్" 18వ తేదీ సంచికలో లేఖద్వారా ప్రకటించారు.

జోన్స్ లేఖ వ్రాసినట్టు చెప్పబడుతున్న ఢిల్లీ పరిసర ప్రాంతం, పరిశీలనలోనే కాక, విదేశవ్యవహారాల మంత్రిత్వశాఖ విదేశీయుల విభాగానికి చెందిన రికార్డులలో కూడా దర్యాప్తు సాగించారని. ఈ రికార్డులలో టంపుల్ జోన్స్ అనే వ్యక్తి పేరు లేదని. అటువంటి పేరుగల వ్యక్తి దేశంలోకి ప్రవేశించినట్టు కూడా తెలియరాలేదని మంత్రి శ్రీ శుక్లా చెప్పారు.

"అయినప్పటికి మేమీ విషయాన్ని ఇంతటితో వదలిపేయం. లేఖవ్రాసిన అసలైన వ్యక్తికోసం, దీనికి సంబంధించిన తదితర విషయాలకోసం దర్యాప్తుకొనసాగుతు"ందని ఆయన అన్నాడు.

ఏప్రిల్ 15వ తేదిన శ్రీరామ నవమి సందర్భంగా అల్లర్లు జరిగిన బైదాపాలో మామూలు పరిస్థితులు ఏర్పడినట్టు అధికార వర్గాలు తెలియజేశాయి.

వర్గీకృత ప్రకటన

టెండరు నోటీసు

తెనాలి తాలూకా అనంతవరం గ్రామ పంచాయతీలో దీ క్రింది పనులు చేయుటకును, సామానులు సప్లయి చేయుటకును తి 30-4-71 వ తేదీ నా॥ 3 గం॥ల వరకు సీల్డు టెండర్లు పంచాయతీ కార్యనిర్వహణాధికారికి దాఖలు చేసుకొనబడును, దాఖలైన టెండర్లు అదే రోజు సా॥4 గం॥లకు హాజరైన టెండరుదార్లసమక్షమున తెరువబడును. ప్రతి టెండరుతోను డిపాజిట్లు తప్పక చెల్లింపబడవలెను. యితర వివరములు ఆఫీసు వేళలందు తెలుసుకొనవచ్చును.

1. పనిలాకి చెట్టు మరమ్మతు చేయుట. ఎస్టిమేటు రు. 5000/- డిపాజిట్టు 250/-
2. 1970-71 సం॥ ట్యూబ్ వెల్పు స్పేర్ పార్టు సప్లై చేయుట. డిపాజిట్ రు. 50/-
3. 1970-71 సం॥ 40W గల స్ట్రీట్‌లైట్లు సప్లై చేయుట – డిపాజిట్ రు. 25/-
4. 1970-71 సం॥ స్టేషనరీ సామాన్లు సప్లై చేయుట-డిపాజిట్ రు. 25/-
5. 1970-71 సం॥పబ్లిక్ హెల్త్ సిబ్బందికి దుస్తులు, పాదరక్షలు సప్లై చేయుట. డిపాజిట్ 25/-

(సం) యస్. కృష్ణమూర్తి,
కార్యనిర్వహణాధికారి,
అనంతవరం పంచాయతీ.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అటవీశాఖ

బహిరంగ వేలం నోటీసు

కాకినాడ ఫారెస్టు డివిజనులో వి 1970-71 వ సం॥ వంటచెరకు వెదురు, వగైరా కూపులు, మరియు గుండ పాటలలో మిగిలిన కన్వర్షను కూపులు, మరియు తిమ్మింగం మెటీరియలు, కె సుల బాబుతు వంటచెరకు, కలప, వగైరాల పాటలు కాకినాడ జిల్లా అటవీశాఖాధికారి గారిచేగాని, వారి అనుమతిపొందిన వేరొకరిచేగాని కాకినాడలో యున్న వారి కార్యాలయపు ఆవరణలో 25.4.70 వ తేదీ ఉదయం 11.00 గంటలకు మొదలుకొని బహిరంగ మ్యూగా వేలము చేయబడును.

వివరములు కాకినాడ జిల్లా అటవీ శాఖాధికారిగారి కార్యాలయం నుండి స్వయముగా గాని, వ్రాతమూలకముగా గాని పొంద వచ్చును.

ఎ. వి. ఆర్. జి. కృష్ణమూర్తి,
జిల్లా అటవీ శాఖాధికారి.

ఆంధ్రప్రదేశ్
లలితకళా అకాడమీ

కళాభవన్, సైఫాబాద్, హైద్రాబాద్

యోగ్యులైన అర్హులు/ఆర్ట్ విద్యార్థులు ప్రస్తుత చెందిన ఆర్టిస్టు లేదా భారతదేశం లోని సంస్థవద్ద హయ్యర్ డ్రైయింగ్/పదవులకు పెయింటింగ్‌ను వ్యా సంవత్సరము ప్రారంభము నుండి అనగా జూన్/జూలై 70 నుండి. అకాడెమి నిర్ణయించబోవు కాలము నకు నెలకు రు. 200/-ల స్కాలర్‌షిప్‌లు ప్రదానము చేయాలని ఆంధ్రప్రదేశ్ లలిత కళా అకాడెమి సంకల్పించింది.

దిగువ తెలియజేయబడిన అర్హతలుగల వ్యక్తుల నుండి దరఖాస్తులు కోరబడు చున్నవి.

1. 1.6.70 తేదీనాటికి అభ్యర్థుల వయస్సు 25 సంవత్సరములు లోపు వయసు కలిగివుండాలి.
2. అభ్యర్థి ఏదైనా ప్రభుత్వ ఆర్ట్ స్కూలు/కాలేజీ లేదా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము వారిచే దీక్షణుడ్డ కాబడిన స్కూలు నుండి పెయింటింగ్ లేదా శిల్పవిద్యలో డిప్లొమా కలిగివుండాలి. లేదా ధాతికి సమానమైన అర్హతలున్నట్లో పెంకెసుక మిటిచే ఎరిశీలింపబడును.
3. అభ్యర్థి ఆంధ్రప్రదేశ్ స్థిరనివాసితుడై వుండాలి

అకాడెమిఅధీనంనుండి దరఖాస్తులపై పొందిన నిర్ణీతఫారములోవున్న దరఖాస్తుఫారము (స్వంత చిరునామా గల స్టాంపు అంటించబడిన కవరుతో ఫారం) ఆనరీ సెక్రటరీకి 15.5.1970 లోపల లేదా అలోపు గాని అకాడెమి సంపర్కయుక్త అభ్యర్థులు ఇంటర్వ్యూకు వారి స్వంత ఖర్చులపైననే హాజరు కావలయును.

KUCHI

విశాఖపట్టణం పోర్టు ట్రస్టు
టెండరు నోటీసు

"షాత్ రైటర్స్ కెనాల్ యొక్క ఉత్తరపు గట్టుకు పిచింగ్ వేయు" పనికి అనుభవమున్న కంట్రాక్టరుల నుండి నిర్ణీత ఫారములో వున్న టెండర్లు కోరబడుచున్నవి. ఎస్టిమేటు విలువ రు.21,123/-. టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు విశాఖపట్టణం పోర్టు ట్రస్టు వారిచే 28-5-70 తేదీ మధ్యాహ్నం గం. 3-00 ల వరకు తీసుకోబడును. టెండర్లు తిరిగి ఆ దే రోజు మధ్యాహ్నం గం. 3-30 లకు అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షంలో టెండరు కమిటీచే తెరవబడును.

2. టెండరు ఫారములు మరియు స్పెసిఫికేషన్లు కొరకు. టెండరు ఫారము సెట్ ఒకటికి రు. 11/- (పది రూపాయలు మాత్రమే) సైనియర్ అడ్వయిజర్ & చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ విశాఖపట్టణం పోర్టు ట్రస్టు (రెవిన్యూ ఎస్టిమేటింగ్ సెక్షన్)లో పని చేయు ఏ రోజునైనా నగదుగా చెల్లించాలి. సైనియర్ అడ్వయిజర్ అండ్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసరు నుండి వా దినసరి పని గంటలలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, విశాఖపట్టణం పోర్టు ట్రస్టు వారికి టెండరు ఫారములు వగైరాలను నిట్టు దరఖాస్తులో జతపరచవలయును. దరఖాస్తులో (i) ఏ పని కొరకు సొమ్ము డిపాజిట్ చేసినది (ii) టెండరు పెట్టుచున్న కంట్రాక్టరు పేరు (iii) అతని అడ్రసు-పూర్తిగా వ్రాయాలి.

3. టెండరు ఫారములకు సొమ్ము మని ఆర్డరుద్వారా పంపుచున్నచో మనిఆర్డరు కూపనుపై ఎరుకొంటకు టెండరు ఫారములు కొనుచున్నదీ వివరములు వ్రాయాలి. అట్లు పూర్తి వివరములు ఇవ్వబడనిచో టెండరు ఫారములు వారికి చేరకున్నచో పోర్టు ట్రస్టు బాధ్యత వహించదు.

4. టెండరు పెట్టవలచున్న టెండరు దార్లు గత మూడు సంవత్సరాలలో యిదే మాదిరి రు. 22,000/-లు విలువకు తక్కువ కాని పనులు చేసినట్లుగా ఆధారము దాఖలు చేయవలయును. ఈ వివరములు టెండరు ఫారములు కొరకు పెట్టు దరఖాస్తులలో కూడా దాఖలుచేయాలి. అట్లు చేయుటచో టెండరు ఫారములు ఇవ్వబడవు మరియు కట్టిన సొమ్ము వాపసు చేయబడును.

5. ఏకారణము చూపకయే ఎవరినైనా టెండరుఫారములు ఇవ్వకుండు అధికారము ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కలిగియున్నారు.

టి. ఎస్. వెంకటరామన్,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్.

ట్రినిడాడ్ సంక్షోభం పట్ల అమెరికా వైఖరి

నౌకా బలాధిక్యత ప్రదర్శించే విధంగా వున్నదని సోవియెట్ యూనియన్ విమర్శ

మాస్కో, ఏప్రిల్ 24—

ట్రినిడాడ్ టొబాగో సంక్షోభంలో కూడా అమెరికా నౌకా బలాధిక్యత ప్రదర్శించే వైఖరినే అవలంబిస్తున్నదని సోవియెట్ యూనియన్ ఆరోపించింది.

అరు నౌకల దళాలను ట్రినిడాడ్ నంపినట్టు అమెరికా చేసిన అధికార ప్రకటన గురించి వెల్లడిస్తూ సోవియెట్ వార్తాసంస్థ టాస్ ఈ ఆరోపణ చేసింది.

"అమెరికా తిరిగి మరొకసారి నౌకాబలాధిక్యత ప్రదర్శించే ధోరణిని అనుసరిస్తున్నది.

"ట్రినిడాడ్, టొబాగోలలో అమెరికన్ పౌరుల రక్షణకోసం ముందు జాగ్రత్త తర్యగా ఈ తర్య గైకొన్నట్లు చెబుతూ అమెరికా తనను తాను సమర్థించుకొనచూస్తున్నది' అని టాస్ వ్యాఖ్యానించింది.

"ట్రినిడాడ్ ప్రభుత్వం నౌకలను పంపవలసిందిగా అమెరికాను కోరలేదు. వాషింగ్టన్ అధికారులే నౌకలను పంపిన తరువాత ఆ ప్రభుత్వానికి ఈ సమాచారం తెలియజేశారు" అని కూడా టాస్ వివరించింది.

ట్రినిడాడ్ ఉత్తరతీరంలో అమెరికన్, బ్రిటన్ నౌకలు

పోర్ట్ ఆఫ్ స్పెయిన్, ఏప్రిల్ 24— వరుసగా మూడవ రోజు నిన్న కూడా ట్రినిడాడ్ కర్యూలో వుండగా అమెరికా, బ్రిటన్‌లకు చెందిన ఎనిమిది యుద్ధ నౌకలు ట్రినిడాడ్ ఉత్తర తీరానికి వచ్చి నిలిచినవి.

అయితే అమెరికన్ నౌకలుగాని, బ్రిటిష్ నౌకలుగాని సేనలను దింపలేదని అధికార వర్గాలవారు చెబుతున్నారు.

ఇతర వర్గాల ద్వారా తెలిసినదానిని బట్టి నీగ్రోల ప్రదర్శనల ద్వారా తలెత్తిన ఈ సంక్షోభం సంతృప్తికరంగా పరిష్కారం కాని పక్షంలో అమెరికా జోక్యం చేసుకొనవచ్చునని విదితమవుతున్నది.

ట్రినిడాడ్ ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు అమెరికా కొన్ని చిన్నతరహా ఆయుధాలను కూడా సప్లయి చేయనున్నట్లు తెలుస్తున్నది.

కామన్వెల్త్ దళాలు జమైకా, గయానాల నుంచి ట్రినిడాడ్‌లో దిగినట్లు వార్తలు వచ్చాయి. కాని ఇవినిజంకాదని జమైకా, గయానాలు ఖండించాయి.

అయుధ సహాయానికి బ్రిటన్ సంసిద్ధత

ట్రినిడాడ్ ప్రభుత్వం సైనిక సహాయం కోరినపక్షంలో చిన్నతరహా ఆయుధాలను విమానాలద్వారా పంపడానికి బ్రిటన్ సంసిద్ధత చూపింది.

బ్రిటిష్ ప్రజల రక్షణ నిమిత్తం రెండు నౌకలు ట్రినిడాడ్ వెళ్ళినట్లు కూడా లండన్‌లోని అధికార వర్గాలు వెల్లడించాయి.

ప్రధాని రాజీనామాకు పట్టిడి

ఇది ఇలావుండగా ప్రధాని ఎరిక్ విలియమ్స్ రాజీనామా చేయాలని తీవ్ర మైన పట్టిడి వస్తున్నది. వందలాది యూనివర్శిటీ విద్యార్థులు మంగళవారం నాడు ప్రకటించిన అత్యవసర పరిస్థితిని ఉల్లంఘించి ప్రదర్శనలు జరుపుతున్నారు.

ప్రభుత్వం రాజీనామా చేయాలని, నీగ్రో నాయకులను విడుదల చేయాలని, అమెరికా బ్రిటిష్ నౌకల ఉపసంహరణ జరగాలని, అత్యవసర పరిస్థితిని రద్దు చేయాలని ప్రదర్శకులు కోరుతున్నారు.

యూనివర్శిటీని మూసివేశారు.

పలు సందర్భాలలో పోలీసులు కాల్పులు జరపగా ఒకరు మరణించినట్టు, మరొకరు గాయపడినట్లు తెలుస్తున్నది.

నీగ్రో నాయకుని అరెస్టు

నీగ్రో ఉద్యమ నాయకుడు గెడ్డెస్ గ్రాంజర్‌ను భద్రతా దళాలవారు నిన్న అరెసు చేశారు.

ఇతనిని లోగడ అరెస్టు చేసిన నాయకులతోపాటు నిర్బంధంలో వుంచుతారు.

సముద్రంనుంచి అణ్వాయుధాల ప్రయోగంపై నిషేధం

త్వరలో ఒప్పందం కుదరగలదని అమెరికా ప్రతినిధి ప్రకటన

జెనీవా, ఏప్రిల్ 24— సముద్రంమీద నుంచి అణ్వాయుధాలను ప్రేల్చడాన్ని నిషేధిస్తూ త్వరలో ఒప్పందం కుదరవచ్చునని 25 దేశాల నిరాయుధీకరణ మహాసభలకు హాజరయిన ఒక అమెరికన్ ప్రతినిధి వెల్లడించాడు.

నిన్నటి సమావేశం అనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అమెరికా ప్రతినిధి ఈ విషయం చెప్పారు.

తమ సంయుక్త ప్రతిపాదన ముసాయిదాను సవరించిన రూపంలో అమెరికా సోవియెట్ యూనియన్‌లు నిన్న సమావేశంలో ప్రతిపాదించాయి.

కంబోడియా సమస్యపై ఆసియా దేశాల సభ

ఏర్పాటు గురించి వివిధ రాయబారులతో ఇండొనేసియా విదేశాంగ మంత్రి చర్చలు

జకర్తా, ఏప్రిల్ 24—

కంబోడియా సంక్షోభంపై ఆసియా దేశాల సమావేశం ఏర్పాటు చేయాలన్న తన ప్రతిపాదనను గురించి చర్చించే నిమిత్తం ఇండొనేసియా విదేశాంగ మంత్రి శ్రీ ఆదమ్ మాలిక్ ఏడుగురు ఆసియా దేశాల రాయబారులను కలుసుకున్నారు.

ఆయన ఇండియా, పాకిస్తాన్, సింహళం, మలేసియా, సింగపూర్, థాయ్‌లాండ్, ఫిలిప్పీన్స్ రాయబారులతో చర్చలు జరిపారు.

తాను ఏర్పాటుచేయ తలపెట్టిన ఈ సమావేశంలో కంబోడియాలో శాంతి స్థాపనకు ఎవరు అనుకూలిస్తున్నారో తెలుసుకొనడానికి యత్నింపగలరని ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు

ఈ ప్రాంతంలో శాంతి కావాలని కోరుకునేవారి నందరిని ఆహ్వానింపగలమని ఆయన అన్నారు.

కంబోడియా తటస్థ దేశంగా వుండాలని ఇండొనేసియా ఉత్తర వియత్నాంకు చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు.

తాను ఏర్పాటుచేస్తున్న సమావేశానికి హాజరుకావలసిందిగా హానోయిని కూడా ఆహ్వానించినట్టు ఆయన విల్లడించారు.

ఆయుధాలు సప్లయి చేయాలని కంబోడియా చేసిన విజ్ఞప్తిని తాము పరిశీలిస్తున్నట్లు అమెరికా ప్రకటించారు.

ఆయుధ సరఫరాకు ఇండొనేసియా అంగీకరించినట్లు నాంఫెన్ నుంచి వచ్చిన వార్తపై వ్యాఖ్యానిస్తూ ఆయన అలా అన్నారు.

జపాన్ వైఖరి

టోక్యో, ఏప్రిల్ 24— ఇండో-చైనాలో శాంతి పునరుద్ధరణకు తోడ్పడే నిమిత్తం ఆసియాసమితికి దేశాలు నాలుగింటితోను సన్నిహిత సంబంధాలు జరపాలని జపాన్ భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

ముఖ్యంగా కంబోడియా పరిస్థితిపై ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇండోనేసియా, థాయ్‌లాండ్, జపాన్ దేశాలమధ్య చర్చలు జరగవలసిన అవసరం వున్నదని ఇక్కడి అధికార వర్గాలవారు పేర్కొన్నారు.

ఇండో-చైనా సమస్యపై జెనీవా సమావేశం తిరిగి ఏర్పాటు చేయడంపట్ల సోవియెట్ వైఖరి గురించి తెలుసుకొనే నిమిత్తం కంబోడియా సమస్యపై సమావేశం జరపాలనే దేశాలవారు రష్యాతో సంప్రతింపవలసి వున్నదని న్యూజిలాండ్ ప్రధాని కీత్ హోలియోకే సూచించారు.

ఆయుధ సహాయం : వాషింగ్టన్ వర్గాల ఖండన

వాషింగ్టన్, ఏప్రిల్ 24— దక్షిణ వియత్నాంలో కమ్యూనిస్టు దళాల నుంచి స్వాధీనం చేసుకున్న సోవియెట్ ఆయుధాలను అమెరికా కంబోడియాకు సప్లయిచేయగలదన్న వార్తను ఇక్కడి అధికారవర్గాలవారు ఖండించారు.

దక్షిణ వియత్నాంలో స్వాధీనపరచుకున్న వేలాది ఆయుధాలను అమెరికా కంబోడియాకు సప్లయి చేయగలదని నిన్న న్యూయార్క్ టైమ్స్ పత్రికలో ఒక వార్త ప్రచురించారు.

నాంఫెన్ విమానాశ్రయంలో తిరిగి పౌర విమానాల రాకపోకలు ప్రారంభం

నాంఫెన్, ఏప్రిల్ 24— నాంఫెన్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయాన్ని నిన్నరాత్రి శాశ్వతంగా మూసివేసిన తరువాత నిన్న తిరిగి పౌర విమానాల రాకపోకలకు తెరిచారు. సైనిక కారణాలవల్ల మూసివేసినట్టు అంతకుముందు ప్రకటించారు.

ఆ సమయంలో మూడు కెనడా విమానాలు ఆ విమానాశ్రయంలో దిగినవి. ఈ విమానాలలో ఆయుధాలు తరలించబడినట్టు వదంతులు వ్యాపించాయి.

ఈ విమానాల రాకపోకలను గురించి అధికారులు ఎట్టి వివరణ ఇవ్వలేదు.

అంగ్కస్సామ్ పట్టణం వియత్కాంగ్ సేన కైవసం

ఉత్తర వియత్నాం కమ్యూనిస్టు దళాలు "ఎన్స్ సిహనొక్ వర్ధిల్లాలి" అంటూ నినాదాలు చేస్తూ నిన్న అంగ్కస్సామ్‌పట్టణం పైదాడిచేసి ఆక్రమించుకున్నారు.

ఈ పట్టణం నాంఫెన్‌కు 46 మైళ్ళ దూరంలో వున్నది. ఈ పట్టణం వియత్కాంగ్ సేనలు ఆక్రమించుకొన్నందున రాజధానీనగరం టాకియోకి వచ్చే రహదారులు మూతపడినవి.

శాంగ్ పట్టణం తిరిగి కంబోడియా దళాల కైవసం

లోగడ ఉత్తర వియత్నాం సైనికులు ఆక్రమించిన శాంగ్‌పట్టణాన్ని కంబోడియా దళాలు తిరిగి స్వాధీనం చేసుకున్నాయి. దానికి ఉత్తరవియత్నాం సైనికులు ప్రతిపటింపలేదు.

ఖారీనౌకాస్థావరంగా విశాఖ అభివృద్ధి

అడ్మిరల్ ఎస్. ఎమ్. నందా వివరణ

కొచ్చిన్, ఏప్రిల్ 24— మూడు నౌకా దళాల అవసరాలు తీర్చడానికి వీలుగా విశాఖపట్నంలోని తూర్పు ప్రాంతం నౌకాస్థావరాన్ని పెద్ద నౌకా స్థావరంగా మార్చడం జరుగుతుందని. నౌకా దళాధిపతి అడ్మిరల్ ఎస్. ఎమ్. నందా నే డిక్కడ చెప్పారు.

పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, వందకోట్ల రూపాయలు వ్యయం అయ్యే విస్తరణ కార్యక్రమం విశాఖపట్టణంలో త్వరితంగా అమలు జరుగుతున్నదని ఆయన చెప్పారు.

బలమైన నౌకాదళం వుండవలసిన అవసరాన్ని ప్రత్యేకించి హిందూ మహాసముద్రం నుంచి బ్రిటిష్ నౌకా దళం ఉపసంహరించుకున్న తరువాత, ఇప్పుడు దేశంలోని అందరూ గుర్తిస్తున్నారని శ్రీ నందా చెప్పారు.

పెద్ద నౌకలను నిర్మించగల మంచి నిపుణులు దేశంలో ఉన్నారని, ప్రస్తుతం అవసరమైంది యుద్ధనౌకల నిర్మాణం కాదని, పారిశ్రామిక అవసరాలు తీర్చగల పెద్ద నౌకల నిర్మాణం అవసరమని, యుద్ధనౌకలు కాక, వాటికి అండగావుండే నౌకలు కూడా నౌకదళానికి అవసరమని శ్రీ నందా చెప్పారు.

కొచ్చిన్ నౌకా స్థావరం

కొచ్చిన్ నౌకా స్థావరాన్ని దక్షిణ నౌకా దళంగా హోదా పెంచడం జరుగుతుందని రియర్ అడ్మిరల్ హోదాకలిగిన ఫ్లాగ్ ఆఫీసర్ నాయకత్వాన ఈ దళం ఉంటుందని నౌకాదళ ప్రధానాధికారి శ్రీ ఎస్.ఎమ్. నందా నే డిక్కడ నౌకాదళ అధికారులు, సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు.

నౌకాదళాధిపతిగా అధికారం స్వీకరించిన తరువాత శ్రీ నందా కొచ్చిన్ సందర్శించడం యిదే ప్రథమ పర్యాయం. ఆ సందర్భంగా ఏర్పాటుచేసిన సైనిక వందనం స్వీకరించిన తరువాత ఆయన మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు.

ఈ స్థావరం హోదాపెంచడంతో నూతన బాధ్యతలు కూడా పెరుగుతాయని. దేశం ఎదుర్కొనబోయే సవాళ్ళను అందుకోడానికి తగినవిధంగా దీక్షతో కృషిచేయవలసివుంటుందని శ్రీ నందా ఉద్యోగులకు ఉద్బోధించాడు.

యుద్ధంలో విజేతలే వుంటారుకాని, విజయకాంక్షలు వుండరని ఆయన గుర్తు చేశాడు.

అంతకుముందు కమాండర్-ఇన్-ఛార్జి ఇందర్‌సింగ్ శ్రీ నందాకు స్వాగతం చెప్పారు.

దక్షిణ నౌకా ప్రాంతాన్ని దక్షిణ నౌకా దళంగా త్వరలో పునర్నిర్మాణం చేయడంతో పరిపాలనా నిర్వహణ కోసం భారత నౌకా దళంలో మూడు విభాగాలు ఏర్పడతాయి.

ప్రస్తుతం బొంబాయి కేంద్రంగా వున్నదక్షిణ నౌకాదళం, విశాఖపట్నం కేంద్ర స్థానంగా తూర్పు ప్రాంత నౌకా దళం రెండు విభాగాలు వున్నాయి.

పశ్చిమ నౌకాదళం వైస్ అడ్మిరల్‌నాయకత్వం క్రింద మిగిలిన రెండు దళాలు రియర్ అడ్మిరల్స్ క్రింద ఉంటాయి.

ఇందువల్ల పరిపాలన మెరుగుపరచడానికి తోడ్పడుతుందని శ్రీ నందా పత్రికా విలేకరులతో యిష్టాగోష్ఠిగా మాట్లాడుతూ చెప్పారు.

భారతదేశపు రక్షణ వ్యవస్థలో నౌకా దళం ప్రాముఖ్యం దృష్ట్యా ఈ పునర్నిర్మాణం చేయడం జరిగిందని ఆయన చెప్పారు.

స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి దక్షిణ నౌకాప్రాంతం శిక్షణా స్థావరంగా నిర్మించడం జరిగిందని, నౌకా సాంకేతిక పాఠశాలలు నెలకొల్పడం జరిగిందని శ్రీ నందా చెప్పారు.

నూతన రకాల నౌకలు. ఆయుధాలు సంపాదించడంద్వారా నౌకాదళం పరిపుష్టం చేయడం జరుగుతున్నదని, సమర్థతవంతంగా పనిచేయడానికి వీటిని అధ్యయనం చేయాలని ఆయన చెప్పారు.

ఆంధ్రనుంచి మామిడిపళ్ళ రవాణా

అనుకూలంగా ఆగ్నేయ రైల్వే రైళ్ళ రాకపోకల సవరణ

కలకత్తా, ఏప్రిల్ 24— ఆగ్నేయరైల్వే వాల్తేరు డివిజన్ నుంచి మామిడిపళ్ళను త్వరగా రవాణాచేయడానికి 1970, 416 వాల్తేర్-రాయపూర్ మిక్స్‌డ్ రైలు 418 వాల్తేరు-దుర్గ్ ప్యాసింజరు వాల్తేర్ నుంచి రాత్రి 3.45, 4.05 గంటల నుంచి కాకుండా తెల్లవారు ఝామున 4.30. సాయంత్రం 5.40 గంటలకు నడుపుతారు.

ఈ మార్పు వెంటనే అమలులోకివస్తుంది.

ఇందువల్ల 1416 డౌన్ బండి కొత్త వలస నుంచి 35 నిమిషాలు, అలమండి నుంచి 13 నిమిషాలు ముందుగా వెడతాయి.

ఇదేవిధంగా కొత్తవలస, విజయనగరం బొబ్బిలి నుంచి 418 డౌన్ సాయంత్రం 4-57, 7-35, రాత్రి 9-07 గంటలకు బయలుదేరతాయి.

అయితే 416 డౌన్ బళ్ళు అలమండ బొబ్బిలి సేషన్‌లు దాటిన తరువాత పైలెట్ నూర్పువుండదని ఒక పత్రికా ప్రకటనవల్ల తెలుస్తున్నది.

"భూటాన్ అభివృద్ధికి అన్నివిధాల సహాయం"

తమ గౌరవార్థం చేసిన విందు సందర్భంలో ప్రసంగిస్తూ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి హామీ

థింపూ (భూటాన్), ఏప్రిల్ 24—

వివిధ రంగాలలో భూటాన్ అభివృద్ధికి తమ ప్రభుత్వం సాను భూతితో అన్ని విధాల సహాయం చేస్తుందని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నిన్న తమ గౌరవార్థం చేసిన విందులో ప్రసంగిస్తూ హామీ ఇచ్చారు.

ఇండియా, భూటాన్ పొరుగు దేశాలు మాత్రమేగాక చాలా సన్నిహిత మిత్రదేశాలని కూడా రాష్ట్రపతి చెప్పారు.

ఇండియా, భూటాన్ భవిష్యత్తు విడదీయరాని విధంగా బంధింపబడి వుండడమే కాకుండా, పరస్పరం సహాయం చేసుకోవడం ద్వారానే రెండు దేశాలు పురోభివృద్ధి పొందగలుగుతాయన్నదికూడా స్పష్టమేనని శ్రీ గిరి అన్నారు.

బలమైన, సుస్థిరమైన దేశంగా భూటాన్ అభివృద్ధినొందడానికి భారతదేశం తోడ్పడిందని. తద్వారా భారతదేశానికి గొప్ప బలం చేకూరడానికి ఉపయోగపడిందని రాష్ట్రపతి అన్నారు.

భూటాన్ రాజు వాంగ్‌చుక్ ప్రసంగిస్తూ, మత, సాంస్కృతిక సన్నిహిత సంబంధాల ద్వారా ఉభయ దేశాలు కలసి వున్నాయని చెప్పారు. అభివృద్ధిరంగాలలోను భూటాన్ అభివృద్ధికి భారత దేశం ఇటీవలి కాలంలో ఉదారంగా సహాయం చేయడంవల్ల ఉభయ దేశాల మధ్య అవగాహన, స్నేహం మరింత ఎక్కువయ్యాయని ఆయన చెప్పారు.

"మా దేశ భవిష్యత్తు భారతదేశంతో సన్నిహితంగా ముడివడి ఉన్నదని భావించినందున, నాయకత్వానికి ప్రోత్సాహానికి మా ప్రభుత్వం, ప్రజలు భారతదేశంవైపు చూస్తారు"ని శ్రీ వాంగ్‌చుక్ అన్నారు.

గురువారం సెలవు దినంగా ప్రకటన

రాష్ట్రపతి శ్రీ గిరి రాక సందర్భంగా ఆయన గౌరవార్థం భూటాన్ ప్రభుత్వం నిన్న గురువారం సెలవుదినంగా ప్రకటించింది.

ప్రభుత్వోద్యోగులు, విద్యార్థులు రాష్ట్రపతి దర్శనం కోసం వీథులలో ముఖ్య ప్రదేశాలలో చేరారు.

రాజధానిలోని వీథులన్నిటిని తోరణాలతో అలంకరించారు. ప్రజలు కూడా దుస్తులతో అలంకరించారు. ప్రజలు కూడా పండుగ దినాలలో మాదిరిగా దుస్తులు ధరించారు.

శ్రీ గిరి దంపతులను విమానాశ్రయం నుంచి రాజభవనందాకా తీసుకెళ్ళునప్పుడు దారి పొడవునా భూటానీస్ లామాలు, జానపద కళాకారులు నృత్య ప్రదర్శనలు చేశారు.

వాతావరణం ఆనందదాయకంగా ఉండి పట్టణాన్ని తక్కువగా అలంకరించడంవల్ల రాష్ట్రపతి ప్రయాణించే వీథుల కిరువైపుల వతాకాలు, తోరణాలు కట్టడంవల్ల కన్నుల పండువుగా ఉంది. దారి కిరువైపుల నిలబడిన ప్రజలు శ్రీ గిరి కనపడగానే, "ఇండో - భూటాన్ స్నేహం చిరకాలం వర్ధిల్లాలి" అంటూ నినాదాలు చేశారు.

కొత్త రకం నౌకలు

తరలింపబడిన ఆయుధాలు

నాంఫెన్, ఏప్రిల్ 24— నాంఫెన్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయాన్ని నిన్నరాత్రి శాశ్వతంగా మూసివేసిన తరువాత నిన్న తిరిగి పౌర విమానాల రాకపోకలకు తెరిచారు. సైనిక కారణాలవల్ల మూసివేసినట్టు అంతకుముందు ప్రకటించారు.

ఆ సమయంలో మూడు కెనడా విమానాలు ఆ విమానాశ్రయంలో దిగినవి. ఈ విమానాలలో ఆయుధాలు తరలించబడినట్టు వదంతులు వ్యాపించాయి.

ఈ విమానాల రాకపోకలను గురించి అధికారులు ఎట్టి వివరణ ఇవ్వలేదు.

ఆంధ్రప్రదేశ్ లో
15 వేల ట్యూబెక్టమీలు

1969-70 లో

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24— 1969-70 లో 75 వేల ట్యూబెక్టమీ ఆపరేషన్‌లు నిర్వహించి ఆంధ్రప్రదేశ్ దేశంలో అగ్రగామి అయింది.

ఈ వ్యవధిలోనే రెండు లక్షల 12 వేల స్టెరిలైజేషన్లు జరిగినాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు

సూపరింటెండింగ్ ఇంజనీరు కార్యాలయము
స్పెషల్ డ్రైనేజి సర్కిల్, చీరాల

టెండరు నోటీసు

నెం. 6/70-71 Dated 22-4-70

దిగువ తెలియజేయబడిన పని చేయుటకు i, ii, iii తరగతుల రిజిష్టర్డు కంట్రాక్టర్లు మరియు ప్రసిద్ధి చెందిన సంస్థలనుండి సీలువేసిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీర్, స్పెషల్ డ్రైనేజి సర్కిల్, చీరాల, ఒంగోలు జిల్లా వారిచే వారి కార్యాలయము 6-5-1970 తేదీ మధ్యాహ్నం గం. 3-30 ల వరకు తీసుకోబడి తిరిగి ఆదే రోజు సాయంత్రము గం. 4.00 లకు టెండర్లు తెరవబడును.

వ.నెం.	పనియొక్క పేరు	ఎర్నెస్టుమనీ డిపాజిట్	పనిపూర్తిచేయు కాలము	నేల్పుటాక్సుతోపాటు టెండరు షెడ్యూలు ఖరీదు వాపసు చేయబడనిది
1.	తెనాలి డ్రైన్ మై. 0.0. నుంచి 2/6+0 వరకు ఇంప్రూవ్‌మెంట్స్	6030	4 మాసాలు	5.15

1. టెండరు షెడ్యూళ్ళ కొరకు దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరు తేదీ 2.5.70 అయి వున్నది. ఆ తేదీ తర్వాత చేసు దరఖాస్తులు సామాన్యముగా పరిశీలింపబడవు.

2. టెండరు ఫారములు అమ్మకమునకు సూపరింటెండింగ్ ఇంజనీరు, పి.డబ్ల్యుడి. స్పెషల్ డ్రైనేజి సర్కిల్, చీరాల, ఒంగోలు వారి కార్యాలయమునందు 4-5-70 తేదీ నుంచి కార్యాలయము పనిచేయు దినములలో ఉదయం గం. 10.30ల నుంచి సాయంత్రం గం. 5.00ల వరకు లభించును.

3. టెండరు షెడ్యూళ్ళ ఖరీదు క్రెడిటులో "Public works iii other Remittances cost of tender schedules to the credit of the Executive Engineer P.W.D. Drainage Division. Repalle" అనే హెడ్‌కు జమచేసి, చలాను, టెండరు షెడ్యూళ్ళ కొరకు పెట్టు దరఖాస్తుకు జతపర్చవలయును.

4. ఎటువంటి పరిస్థితులలోను టెండరు షెడ్యూళ్ళ ఖరీదు వాపసు చేయబడదు.

5. చీఫ్ ఇంజనీర్ (సి) ఆంధ్రప్రదేశ్, హైద్రాబాద్ వారితో రు. 50,000/-లు డిపాజిట్ చేసిన కంట్రాక్టర్లు, పైన 3 వ కాలములో తెలియపర్చబడిన ఎర్నెస్టు మనీ డిపాజిట్‌లో 2/3 వంతు మాత్రమే చెల్లించుటకు అర్హులు.

6. ఏ కారణము చూపకయే, ఏ టెండరునైనా అంగీకరించుట లేదా నిరాకరించు అధికారము సూపరింటెండింగ్ ఇంజనీర్, స్పెషల్ డ్రైనేజి సర్కిల్, చీరాల వారు కలిగి యున్నారు.

(సం) పి. వి. ఎస్. ప్రసాదరావు.
సూపరింటెండింగ్ ఇంజనీర్,
స్పెషల్ డ్రైనేజి సర్కిల్, చీరాల.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
టెండరు నోటీసు

Rc. No. 974/70/c2

1970-71 ఆర్థిక సంవత్సరమునకు గవర్నమెంటు డిస్టిల్లరీస్‌కు దిగువ తెలియపర్చబడిన అయితములకు విడివిడిగా కవర్లలో కమ్మిన్న అయితము పేరు వ్రాసి పేరువేసిన టెండర్లు జనరల్ మేనేజర్, గవర్నమెంటు డిస్టిల్లరీస్, నారాయణగూడా, హైద్రాబాద్ వారి ఆఫీసుకు 14-5-70 తేదీ మధ్యాహ్నం గం. 3.00 లకు మించకుండా చేరునట్లు కోరబడుచున్నవి. టెండర్లు తిరిగి ఆదేరోజు సాయంత్రం గం. 4-00 లకు అప్పటికి హాజరైన టెండరుదార్ల లేదా వారిచే అధికారము పొందిన ప్రతినిధుల సమక్షములో తెరవబడును.

2. ప్రతి అయితమునకు ఎడమవైపుగా తెలియపర్చబడిన ఎర్నెస్టుమనీ డిపాజిట్ తెలియపర్చబడిన హెడ్‌కు స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్‌లో చల్లించి ఒరిజినల్ రశీదు చలానా టెండర్లతో జతపర్చవలయును.

హెడ్ : "T. Deposit and Advances
11. Deposits of Commercial Undertakings.
Govt. Distilleries, Narayanguda.
Earnest Money Deposit for Tender for..."

3. ఆయా శాఖలచే జారీ చేయబడిన ఇన్‌కంటాక్స్ మరియు సేల్సు టాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్లు కూడా టెండర్లతోపాటు జతపర్చవలయును.

4. టెండర్లు పెట్టే వ్యక్తులు గవర్నమెంటు డిస్టిల్లరీస్‌కు చెల్లించవలసిన బాకీలు కలియున్నచో వారి టెండర్లు ఎరిశీలింప బడవు

5. ఎన్నిక కాబడిన టెండరుదార్ల ఎర్నెస్టుమనీ డిపాజిట్లు కంట్రాక్టు కాలము పూర్తి అయిన తర్వాత మాత్రమే రిలీజ్

పాల ఉత్పత్తికి 500 సహకార సంఘాలు

పామర్రు సభలో మంత్రి శ్రీ కాకాని వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి) పామర్రు, ఏప్రిల్ 23—

పాల ఉత్పత్తి పెంపుదలకు మొత్తం రాష్ట్రంలో 500 సహకార సంఘాలను నెలకొల్పనున్నట్టు వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం నేడిక్కడ పేర్కొన్నారు.

కృష్ణా జిల్లా పామర్రులో స్థానిక పాల సేకరణ కేంద్రం వార్షికోత్సవం నేడు జరిగింది. ఈ సందర్భాన శాఖ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం సభకు అధ్యక్షత వహించారు. అధ్యక్షోపన్యాసమిస్తూ, శ్రీ కాకాని వెంకటరత్నం రాష్ట్రవ్యాప్తంగా 500 సహకార సంఘాలను నెలకొల్ప సంకల్పించినట్టు వెల్లడించారు. గ్రామీణ సహకార సంఘాలలో అందులో ఏమీ అస్తిలేని విడుపేదలు 33 మంది రెండెకరాలలోపు రైతులు 17 మంది మొత్తం 50 మంది సభ్యులుగా వుంటారని, ఒక్కొక్కరికి పాడిగేదెలు కొనుక్కునే నిమిత్తం వెయ్యి రూపాయలు అప్పుగా యిస్తారని, మొత్తం సొసైటికి 50 వేలు అప్పు యిస్తారని రైతుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

అధికతర కరవు రైతులు మాత్రమే పాల ఉత్పత్తిదారులుగా వున్నారని, భూవసతి లేని పేదవాళ్ళు కూలీలాంటి అప్పులు ప్రజలకి అప్పులిచ్చి పశువులను పొందే హక్కుకర్యం కల్గించాలని, తద్వారా పేదవాళ్ళు పాడి పశువులు రోజుకు 4 రూపాయలు సంపాదించుకోగలరని, అదే విధమైన దోపిడీవిధానం అంతరించుటకు, పేదవాడిని దోచుకోవడం ద్వారా పోవలిసిం రావని పేర్కొన్నారు.

పాల ఉత్పత్తిదారులకు ధర హెచ్చింపు

మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం తమ ప్రసంగంలో పాల ఉత్పత్తి దారులకు ఏప్రిల్ నుండి జూన్ వరకు లీటరుకు రెండు పైసలు, ఎమిమిది పైసలు హెచ్చు ధర ఇవ్వగలమని వెల్లడించారు.

ఈ సమావేశానికి కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి—ఈ మూడు జిల్లాల పాల ఉత్పత్తిదార్లు హాజరైనారని, అందువల్ల ఉత్పత్తిదార్లు, అధికారులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని శ్రీ కాకాని కోరారు.

పేదవారిలో పాలు తగ్గిపోతున్నాయని, దాల్వా పరిసాగు వల్ల కాలుతోను; పేవవి ఎండలవల్ల పశువులు తక్కువ ఇస్తున్నాయని అన్నారు. ఇకనుండి పాల ఉత్పత్తి దారుడు పోసిన పాలు పోసిన పాలు మిగతా వీళ్ళలో పద్దతి పాటించుకుంటామని ఈ పద్ధతి ఈ సంవత్సరం అమలుపరుస్తామని మంత్రి శ్రీ కాకాని పేర్కొన్నారు.

ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు ప్రకటన

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు సభను ప్రారంభిస్తూ, గ్రామ అభివృద్ధికి వ్యవసాయంతో పాటు పశుపోషణ అవసరమని అభిప్రాయపడ్డారు.

గోమాతను గాంధీగారు పూజనీయంగా చూచేవారని, భారతీయులకు పవిత్రమయిన జంతువని అన్నారు. తల్లి విడ్డకు పాలు యిస్తే పిల్లలు పుష్టివారై వృద్ధాప్యంలో తనను చూస్తారని కోర్కె తల్లికి వుంటుందని, కాని, గోవుకు ఏ కోర్కెలు లేకుండా మనకు పాలు ఇస్తున్నదని అన్నారు. అట్టి గోమాతను కడుపునిండా గ్రాసంవేయకుండా పశువులవెంట వచ్చేవారికు పాలు పిండుకోవాలని నేటి పశువులకులు కొందరుచూస్తున్నారని, యిది దారుణమైనపని అని అన్నారు.

కృత్రిమ పశువైద్యం ద్వారా పశువులు పాలుఎక్కువ యిస్తున్నందున మేలుజాతి వాడి పశువులను రైతులు పెంచాలని కోరారు.

శ్రీ జె. వి. నరసింగరావు మాట్లాడుతూ, శ్రీ కాకాని వెంకటరత్నం యీ రాష్ట్రమ తీసుకోవడం ద్వారా పశు సంవర్ధక శాఖ కొత్త జీవం పోసుకున్నట్టని అభిప్రాయపడ్డారు.

వాణిజ్య శేష్ఠదాలు లేనప్పుడు, వాడకం దార్లకు మంచిపాలు దొరకకపోగా కల్తీ పాలు ఎక్కువ రేటుకు పాల వ్యాపారస్తులు అమ్మేవారని, పాలశీతల కేంద్రాల ద్వారా వాడకందార్లకు క్రమమైన ధరకు మంచి పాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు.

రాష్ట్రంలోని 21 జిల్లాలలోను కృష్ణా జిల్లా అదర్శమైనదిగా తన పర్యటనలో గ్రహించినట్టు వెల్లడించారు.

శ్రీ జె. వి. నరసింగరావు అధికారులను వుద్దేశించి మాట్లాడుతూ, పశువుల అనుపత్రులలో మందులు వుండేలాగున చూడాలని కోరారు.

ప్రభుత్వంవారు అనుపత్రులు ఏర్పాటు చేస్తున్న సందర్భంలో, గ్రామీణ నాటు వైద్యం నశించిపోతున్నదని; అనుపత్రులలో మందులు లేక, అనాదిగా వుంటున్న నాటు వైద్యం సరిగా లేకపోవడం వల్ల రైతు మరింత యిబ్బందికి గురికావలసి వస్తుందని, అధికారులు జాగ్రత్తగా పరిశీలించాలని పేర్కొన్నారు.

తొలుత మంత్రులను మేళతాళ వాద్యాలతో వూరేగింపుగా తీసుకువెళ్ళారు.

ఆహ్వాన సంఘం అధ్యక్షులు శ్రీ కొల్లి కోటేశ్వరరావు నాయకులకు స్వాగతం పలికారు.

పాల ఉత్పత్తిదార్ల తరపున జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎలిశెట్ల వెంకటేశ్వరరావు, గ్రామసర్పంచ్ శ్రీ పసుపులేటి వెంకటేశ్వరరావు మంత్రులకు స్వాగత వచనాలు సమర్పించారు.

జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు, జిల్లా కలెక్టర్ శ్రీ సి. ఎస్. శాస్త్రి, శాసనసభ్యులు శ్రీ అక్కినేని భాస్కరరావు, మిల్కు కమిషనర్ శ్రీ ఎ. ప్రకాశరావు, పశు సంవర్ధక శాఖ డైరెక్టరు శ్రీ బి. ఎ. విరాజీ పెక్కుమంది పాల ఉత్పత్తిదార్లు ఉపన్యసించారు.

మంత్రులవెంట శాసనసభ్యులు శ్రీ పేట భాస్కయ్య, పుయ్యూరు సమితి అధ్యక్షులు శ్రీ కలపాల సూర్యప్రకాశరావు, శ్రీ చనుమోలు వెంకట్రావు, పార్లమెంటు సభ్యులు శ్రీ యార్లగడ్డ అంకినీడు ప్రసాద్, బందరు డివ్యూటి పోలీసుసూపరింటెండెంటు శ్రీ బి. రామచంద్రారెడ్డి వున్నారు.

పెంజెండ్రలో పశుగణాభివృద్ధి ఉప కేంద్ర భవన ప్రారంభోత్సవం

ఇక్కడికు నాలుగు మైళ్ళ దూరంలో గల పెంజెండ్ర గ్రామంలో ప్రాంతీయ పశుగణాభివృద్ధి ఉపకేంద్ర నూతన భవన ప్రారంభోత్సవం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు చేశారు.

తొలుత జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు జాతీయపతాకావిష్కరణ జరిపారు.

వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ జె. వి. నరసింగరావు మాట్లాడుతూ 18 వేల ఖర్చుతో నూతన భవనం నిర్మించుకొన్నందుకు పాల ఉత్పత్తిదార్లను అభినందించారు. ఒకే భవనంలో పాలసేకరణ, దానా వంపిణీ, పశువైద్యం నిర్వహిస్తున్నందుకు శ్రీ జె.వి. హర్షం వెలిబుచ్చారు.

మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం మాట్లాడుతూ, మేలురకం పశువులను పెంచమని కోరారు.

పేద ప్రజలను పంపు సభ్యులుగా చేర్చుకోవాలని, వారికికూడా పాల ఉత్పత్తి దారులుగామార్చాలని. సోమరితనం గ్రామీణ ప్రాంతాలలో కానరాకూడదని వక్కాణించారు.

తొలుత నాయకులకు పుష్పగుచ్ఛాలు తెప్పారు.

గ్రామ సర్పంచ్ శ్రీ పొన్నవ నాగేశ్వరరావు, శ్రీ సి. ఆర్. దాసు స్వాగత వచనాలు సమర్పించారు.

మిల్కు కమిషనర్ శ్రీ ఎ. ప్రకాశరావు, పశుసంవర్ధక శాఖ డైరెక్టరు శ్రీ బి. ఎ. విరాజీ, జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు ప్రభృతులు ఉపన్యసించారు.

శ్రీ పొన్నవ పశ్వశాలు 10.2 శాతం పాలు, శ్రీ వేమూలపల్లి బసవయ్య 8.6 శాతం పాలు పోసినందుకు శ్రీ జె. వి. నరసింగరావు బహుమతి ప్రదానం చేశారు.

గుళ్లపల్లేరు మంచి అడ్డాడ మీదుగా పామర్రుకు లింకు రోడ్డు కావాలని, జిల్లా హైపవర్ మంచి నాలుగున్నర మైళ్ళు మార్గాన్ని పరిపేస్ తీసుకోవాలని శ్రీ పొన్నవ నారాయణమూర్తి సూచించారు.

శ్రీ జె.వి నరసింగరావు మాట్లాడుతూ ఈ సంవత్సరంలో రాష్ట్రంలో 400 మైళ్ళు జిల్లా పరిషత్ మండి హైవేమకు తీసుకుంటున్నామని, కృష్ణా జిల్లా మండి 21 మైళ్ళు మాత్రం తీసుకుంటున్నామని. అందువల్ల లింకు రోడ్డుగా చేర్చి రాబోవు సంవత్సరంలో తప్పక చేపుస్తామని వాగ్దానం చేశారు.

శ్రీపాలడుగు బాబూరావు వందన సమర్పణతో సభ ముగిసింది.

కోట సమితి గ్రామాలలో విద్యుత్ దీపాలు ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, ఏప్రిల్ 24— కోట వంచాయతి సమితిలోని కొత్తలగుంట, దర కొప్పు అలేపాడు గ్రామాలలో మొన్న సాయంత్రం రాష్ట్ర విద్యుత్ మంత్రి శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తిరాయుడు విద్యుత్ దీపాలను ప్రారంభించారు.

సమితిలో వివిధ పనులు కార్యక్రమాల వివరాలను ఆయన తెలుసుకొన్నారు.

ప్రజాస్వామ్యం నిజమైన లక్ష్యం ప్రజా సేవయేనని మంత్రి శ్రీ రాయుడు అన్నారు.

నిరుపేదల పరిస్థితులను మెరుగుపరచాలని, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఆయన అన్నారు.

స్వాతంత్ర్యం వచ్చిన 22 సంవత్సరాల తరువాత కూడా సామాన్యుని జీవన పరిస్థితిని మెరుగుపరచలేకపోవడం విచారకరమని అన్నారు.

అన్నంబాక జుడిసం గ్రామాలలో ఆయుర్వేద అనుపత్రులను ప్రారంభించారు.

విద్యుత్ సప్లయి ప్రధాన కేబుల్ లో లోపంవల్ల కొచ్చిన కార్పొరేషన్ ప్రాంతంలోని ఎన్నికులం సెక్షన్‌లోని కొన్ని ప్రాంతాలలో గురువారం నాడు సుమారు 14 గంటల పాటు విద్యుచ్ఛక్తి సప్లయి నిలిచిపోయినట్టు కొచ్చిన్ వార్త

లయన్స్‌క్లబ్ సభ్యత్వం అభివృద్ధి కృషికిగాను జోన్‌చైర్మన్ శ్రీ మద్ది రంగనాథరాయికి రాష్ట్రమంత్రి శ్రీ పి. ఎ. ప్రసాదరావు గుంటూరులో లయన్స్ అంతర్జాతీయ పతకాన్ని బహూకరిస్తున్న దృశ్యం

కోడాడులో రైతులకు విశ్రాంతి మందిరం

మూడు లక్షల వ్యయంతో నిర్మించనున్న భవనానికి మంత్రి కళ్యాణిచే శంకుస్థాపన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) హుజూరునగరు, ఏప్రిల్ 24—

310 వేల రూపాయల వ్యయంతో నల్లగొండజిల్లా కోదాడులో నిర్మించనున్న రైతుల విశ్రాంతి మందిరం—కార్యాలయ భవనానికి నిన్న రాష్ట్ర మంత్రి శ్రీ రామచంద్రరావు కళ్యాణి శంకుస్థాపన చేశారు.

నాగార్జునసాగరు ఎడమకాల్వ ఆయకట్టు ప్రాంతంలో కీలకపాత్రవహిస్తున్న హుజూర్ నగరు తాలూకా కోదాడులో ఈ భవన నిర్మాణానికి కేంద్రప్రభుత్వం రెండున్నర లక్షలు రాష్ట్ర ప్రభుత్వం రు 60 వేలు ఇచ్చాయి.

పార్లమెంటు సభ్యులు శ్రీ జి. ఎస్. రెడ్డి మాట్లాడుతూ హుజూరునగరు తాలూకా మొత్తం ఆయకట్టు ప్రాంతం కిందికి వచ్చినందున భవిష్యత్తులో నల్లగొండ జిల్లాలో కీలక పాత్ర వహిస్తూందని, దూరదృష్టితో సమైక్యతతో ప్రజలందరు ముందు నిలిచి ప్రభుత్వం పథకాల విజయానికి తోడ్పడవలెనని కోరారు.

ప్రస్తుతం ట్రాక్టర్ల వర్కింగ్ వర్క్‌షాపులు తాలూకాలో లేవని, వెంటనే హుజూరునగరులో, కోదాడులో ప్రభుత్వం నెలకొల్పవలెనని ఆయన సూచించారు.

సభకు అధ్యక్షత వహించిన జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ రామలింగారెడ్డి హుజూరునగరు తాలూకాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపట్ల తమ సంతృప్తిని వెల్లడించారు.

తెలంగాణా ఉద్యమం తీసుతెన్నులను ఆయన వివరించారు.

తొలుత కోదాడు మార్కెట్ కమిటీ అధ్యక్షులు శ్రీ ముండ్రా నాగేశ్వరరావు స్వాగతం పలికారు.

సభలో హుజూరునగరు సమితి కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గాయం శీతారామరెడ్డి, కోదాడు వంచాయతీసర్పంచ్ శ్రీ అప్పయ్య, హుజూరునగరు సమితి అధ్యక్షులు శ్రీ విశ్వనాథం, శ్రీ కంతర్ల వెంకటేశ్వరరావుకూడా ప్రసంగించారు.

మార్కాపురంలో జిల్లా కాంగ్రెసు సభ

—ఆంధ్రం—

శ్రీ సి. బాలిరెడ్డి ప్రకటన

మార్కాపురం, ఏప్రిల్ 24— ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటి ప్రధాన కార్యదర్శి శ్రీ సి. బాలిరెడ్డి ఒక ప్రకటన చేస్తూ మాతనంగా రూపొందిన ఒంగోలు జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో సభ్యులు చేరాలని, మార్కాపురంలో ఈ నెల 28న జరిగే రాజకీయ మహాసభకు కూడా పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు

మూడు జిల్లాల ప్రాంతాలను కలిపి కొత్త జిల్లాగా ఏర్పడిన ఒంగోలుజిల్లా వివిధ ప్రాంతాలనుంచి కార్యకర్తల వందలకొద్దీ కార్యకర్తల పాదధూళితో పవిత్రమైనదని సమాయత్త పరచడం ఇదే ప్రథమం కనుక కార్యకర్తల పాదధూళితో పవిత్రమైనదని తెలుసుకొని పార్టీ పురోభివృద్ధికి పాటుపడాలని కోరారు.

రాజమండ్రిలో అల్యూమినియం వర్తకుల సంఘానికి నూతన కార్యనిర్వాహకవర్గం ఎన్నిక

రాజమండ్రి, ఏప్రిల్ 24— ఇటీవల ఇక్కడి అల్యూమినియం కేష్టు పేర్‌మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ మహాజన సభ జరిగినది.

శ్రీ గారపాటి సత్యనారాయణ అధ్యక్షతన ఈ కింది నూతన కార్యనిర్వాహకవర్గాన్ని ఎకగ్రీవంగా ఎన్నుకొన్నారు:

శ్రీ బొడ్డు సింహాచలం అధ్యక్షులు, శ్రీ ఆడారి సాంబమూర్తి గౌరవ కార్యదర్శి, శ్రీ గుండు అప్పలనరిసయ్య ఉపాధ్యక్షులు, శ్రీ కాలం అప్పారావు సహ కార్యదర్శి.

సభ్యులు: శ్రీయుతులు పలుమూరు పోతరాజు, సత్తి గంగిరెడ్డి, పెంట రాములు, మాటూరు వెంకట్రావు, ఎస్. కృష్ణమూర్తి, బోకం పోతురాజు, దత్తి అప్పలస్వామి, వంటిపల్లి వెంకట్రావు.

పిల్లేరు ఆనకట్టకు శంకుస్థాపన

శ్రీ కాసు వెంగళరెడ్డిచే

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసాపుపేట, ఏప్రిల్ 21— గుంటూరు జిల్లా పిడుగురాళ్ళ పంచాయతీ సమితికి చెందిన పిల్లుట్ల గ్రామం సమీపాన మొన్న పిల్లేరు వాగుమీద నాలుగు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించతలచిన ఆనకట్టకు ఆంధ్రప్రదేశ్ భూమి తనఖా బ్యాంకి అధ్యక్షులు శ్రీ కాసు వెంగళరెడ్డి శంకుస్థాపన చేశారు.

సభకు పిడుగురాళ్ళ సమితి ప్రెసిడెంట్ శ్రీ సంధ్యాల ఆంజనేయులురెడ్డి అధ్యక్షత వహించారు. శాసనసభ్యులు శ్రీ కొత్త వెంకటేశ్వర్లు స్వాగతం పలికారు.

పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ ఎ. వి. రాఘవరాజు పిల్లేరు ఆనకట్ట పథకం వివరాలను తెలుపుతూ, ఈ ఆనకట్ట వల్ల నాగార్జునసాగర్ ఆయకట్టు కిందకు రాని 370 ఎకరాలు సాగులోకి వస్తాయని అన్నారు.

కంట్రాక్టరు శ్రీ వల్లూరి కృష్ణారావు అతిథుల గౌరవార్థం విందు చేశారు.

కొత్తగూడెంలో రవి బాల నికేతన్ వార్షికోత్సవం

కొత్తగూడెం, ఏప్రిల్ 24— ఖమ్మం జిల్లా కలెక్టరు శ్రీ ప్రేమరాజ్ మాథుర్ మొన్న స్థానిక ఇంగ్లీషు, తెలుగు మీడియంలో ప్రభుత్వంచే గుర్తింపబడి నడపబడుతున్న విద్యా సంస్థ 'రవి బాల నికేతన్' దశార్థ వార్షికోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరయారు.

జిల్లా విద్యా శాఖాధికారి శ్రీమతి షాజహానా బేగం సభకు అధ్యక్షత వహించారు.

సంస్థ ప్రిన్సిపాల్ శ్రీ టి. రామకోటయ్య పాఠశాల ఆదర్శాలను, వివేదికను చదివారు.

కొత్తగూడెం సమితి అధ్యక్షులు శ్రీ చేకూరి కాశయ్య, పేరెంట్స్ కమిటీ ప్రెసిడెంటు డాక్టర్ టి. వి. రంగారావు ప్రసంగించిన పిదప శ్రీ ఎ. వి. పిస్టువర్మన రావు వందన సమర్పణం చేశారు.

తెలంగాణా సమస్యకు పరిష్కారం

పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ పి. నరసారెడ్డి వివరణ

హైదరాబాద్, ఏప్రిల్ 24— తెలంగాణా సమస్యకు పరిష్కారం ప్రధానమంత్రి ప్రతిపాదించిన ఎనిమిది సూత్రాల పథకాన్ని కేంద్రంతో అమలుపరచడంలోనే వున్నదని ఎ. పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ పి. నరసారెడ్డి అన్నారు.

హైదరాబాద్ డి. సి. సి. కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ, తెలంగాణాసమస్య ఆర్థిక పరమైనదని, దీనిని దేశ సమగ్ర దృష్టితో చూడాలని శ్రీ నరసారెడ్డి పేర్కొన్నారు.

ప్రత్యేక తెలంగాణా సూచనను ఆయన విమర్శించారు. అది ఏ మాత్రం పరిష్కారం కాజాలదని కూడా ఆయన అన్నారు.

ఉద్యమం వల్ల తెలంగాణా ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నదని, విద్యార్థుల చదువులు నాశనమైనాయని కూడా ఆయన వివరించారు.

ఖమ్మం జిల్లా రామవరంలో అంచెలవారి నిరశన వ్రతం

కొత్తగూడెం, ఏప్రిల్ 24— ఖమ్మం జిల్లా ప్రజాసమితి ఉపాధ్యక్షులు శ్రీ కె. ఆశీర్వాదం నాయకత్వంలో రామవరం ప్రజా సమితి శాఖ అంచెలవారి నిరశన వ్రతం ప్రారంభమైంది.

పలువురు విద్యార్థులు, గ్రామంలోపెద్దలు ఈ నిరశన వ్రతంలో పాల్గొన్నారు.

లెనిన్ శత జయంతి

ఉస్మానియా రష్యన్ అధ్యయన సంఘంచే

హైదరాబాద్, ఏప్రిల్ 24— ఉస్మానియా యూనివర్శిటీ రష్యన్ భాషాధ్యయన సంఘం నిన్న ఇక్కడ యూనివర్శిటి ఆర్ట్స్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ అరబిందభట్ట అధ్యక్షతన లెనిన్ శత జయంతి ఉత్సవాలను జరుపుకొన్నది.

లెనిన్ జీవితాన్ని చిత్రించే చిత్రాల ప్రదర్శనను వైస్ ఛాన్సలర్ డాక్టర్ రావాడ సత్యనారాయణ ప్రారంభించారు.

డాక్టర్ రషీదుద్దీన్‌ఖాన్, డాక్టర్ గౌతమ్ మాథుర్ ప్రభృతులు లెనిన్‌కు నివాళులర్పించారు.

సికిందరాబాద్‌లో

హైదరాబాద్, ఏప్రిల్ 24— పలువురు కార్మిక నాయకులు. రవయితల ఆధ్వర్యంలో మొన్న సాయంత్రం సికిందరాబాద్‌లో లెనిన్ శత జయంతి జరిగింది.

సభకు శ్రీ ఆర్.ఎం. గండయ్య అధ్యక్షత వహించారు.

ఇండియాలో విప్లవం తేవడానికి పాటుపడవలసిందని సభలో వక్తలు ప్రజలను ఉద్బోధించారు.

ఈ సభలో సర్దార్ భగత్‌సింగ్ సహచరుడు శ్రీ విజయకుమార్ సిన్హా ప్రసంగించారు.

శ్రీ ఎల్. మాధవరావు వందనసమర్పణ కావించారు.

ఆకాశవాణి

ఆదివారం ఏప్రిల్ 26

విజయవాడ

(357 మీ (840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, 6.10 భక్తి రంజని, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సూక్తిముక్తావళి, 6.50 పొలంపనులు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీతశిక్షణ, 8.15 ఆంగ్లంలో వార్తలు, 8.30 బొమ్మరిల్లు, మ॥ 11.45 చిత్రతరంగిణి, 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 రంగవల్లి, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.40 పసిడిపంటలు 1.50 తెలుగులో వార్తలు, 3.00 "పునర్జన్మ" — నాటిక, 5.30 ప్రదూగ లక్ష్మీకాంతమ్మ, 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 ఆంగ్లంలోవార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 బుర్రకథ, 6.25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం, 6.30 బుర్రకథ, 7.00 తెలుగులో వార్తలు, 7.15 పంటసీమలు, 7.45 తరుణభారతి, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 రాగం, తానం, పల్లవి, 10.30 ఆంగ్లంలోవార్తలు, 10.35 జనగణ, ప్రసారసమాప్తి.

హైదరాబాద్—ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.25 వందేమాతరం, 6.30 భక్తి రంజని, 7.00 తెలుగులో వార్తలు. 7.15 సంగీత శిక్షణ, 7.45 స్తుతిమాల, 8.15 ఆంగ్లంలో వార్తలు, 8.30 వయొలిన్, 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 రంగవల్లి, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.40 చిత్రసీమ, 1.50 తెలుగులో వార్తలు, 3.00 కన్యాశుల్కం — నాటిక, 5.55 ప్రసారవిశేషాలు, 6.00 ఆంగ్లంలోవార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.25 వ్యవసాయదారులకు, 6.30 గ్రామసీమలు, 7.00 తెలుగులో వార్తలు. 8.25 ఈ మాసపుపాట, 8.30 మీరు కోరిన పాటలు, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 రాగం, తానం.పల్లవి. 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి

288 మీ (1060 కిలోసై)

ఉ॥ 6.30 వందేమాతరం, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సుగంధసంగీత్, 7.00 తబ్లా, మ॥ 2.10 ఉర్దూలో వార్తలు, 2.20 సుగంధసంగీత్, 8.45 హిందీలో వార్తలు, 9.30 ఉర్దూలో కార్యక్రమం, 10.30 జనగణమన ప్రసారసమాప్తి.

మద్రాసు—ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళగానం, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సంగీతామృతం, 7.15 తమిళంలో వార్తలు, 8.45 నేయర్ విందువం, 10.55 ఆంగ్లంలో వార్తలు, మ॥ 1.00 వీణ, 1.30 చిత్రగానం, 1.40 వాద్యగోష్ఠి. సా॥ 5.30 కార్మికులు, 6.00 కార్యక్రమవివరణ, 7.15 తమిళంలో వార్తలు 7.30 వ్యవసాయదారులకు, 9.00 ఆంగ్లంలో వార్తలు, 11.00 జనగణమన ప్రసారసమాప్తి.

మద్రాసు-బి

211.3 మీ (1420 కిలోసై)

ఉ॥ 6.55 వందేమాతరం, మంగళధ్వని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 అంజలి గీతం, 8.15 ఆంగ్లంలో వార్తలు. మ॥ 1.30 ఆంగ్లంలోవార్తలు, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 కార్యక్రమవివరణ, 7.00 తెలుగులో వార్తలు, 7.30 గీతమాలిక 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 ఫ్యాట్‌లిట్. 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 ప్రసార సమాప్తి.

వివాహ మహోత్సవాలు

విజయవాడ, ఏప్రిల్ 24— ఇక్కడ మాదవరావికి చెందిన ప్రముఖులు శ్రీ దుగ్గిరాల పార్థసారథి ద్వితీయ పుత్రిక సౌభాగ్యవతి అళాణికి, తాడేపల్లికి చెందిన ప్రముఖులు శ్రీ రాజ తిరుమలరావు ప్రథమ పుత్రుడు చిరంజీవి కామేశ్వరరావుకు 23వ తేదీ రాత్రి స్థానిక రైస్‌మిల్లర్స్ హాలులో వివాహ మహోత్సవం వైభవోపేతంగా జరిగినది. పెక్కుమంది ప్రముఖులు హాజరయి వధూవరులను ఆశీర్వదించారు.

* * *

నరసాపురం, ఏప్రిల్ 24— స్థానిక పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ ఎం. వరహాలరాజు తృతీయ కుమార్తె సౌభాగ్యవతి భారతికి, తూర్పుగోదావరి జిల్లా రావులపాలెం ప్రముఖులు శ్రీ ఎస్. సుబ్బరాజు మూడవ కుమారుడు చిరంజీవి బుచ్చిరాజుకు వివాహ మహోత్సవం 19 వ తేదీన వైభవోపేతంగా జరిగింది, పురప్రముఖులు పెక్కుమంది హాజరయి వధూవరులకు తమ ఆశీస్సులు నందచేశారు.

* * *

పిఠాపురం, ఏప్రిల్ 24— స్థానిక మునిసిపల్ కౌన్సిల్ అల్డర్‌మన్, భూస్వామి శ్రీ దూళ్ళ అయ్యన్న ద్వితీయ కుమార్తె సౌభాగ్యవతి లక్ష్మికి, అనకాపల్లికి చెందిన ప్రముఖులు శ్రీ పుప్పాల వెంకటేశ్వరరావు కుమారుడు చిరంజీవి నాగ అంజేశ్వరరావుకు 19 వ తేదీ రాత్రి వివాహమహోత్సవం వైభవోపేతంగా జరిగినది. పెక్కుమంది ప్రముఖులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

* * *

కోడుకొండ, ఏప్రిల్ 25— స్థానిక సినీ థియేటరు యజమాని, రాజవరం భూస్వామి శ్రీ మురగాడ నరసింహారావు జ్యేష్ఠ కుమారుడు చిరంజీవి వారాయణరావు చౌదరికి, రామచంద్రపురం తాలూకా పులగుర్తపు చెందిన కీర్తిశేషులు శ్రీవైట్ల వెంకట్రాయుడు తృతీయ పుత్రిక సౌభాగ్యవతి అనంతలక్ష్మి సూర్యసత్యవాణికి ఇటీవల వైభవోపేతంగా వివాహ మహోత్సవం జరిగింది. పలువురు అధికార, అనధికారులు హాజరయి వధూవరులను ఆశీర్వదించారు:

* * *

కోడుకొండ, ఏప్రిల్ 24—

ఈ నెల 19 వ తేదీ రాత్రి కోడుకొండ వంచాయతీ సమితికి చెందిన నరసాపురంలో విర్మల్ కమ్ప్యుయల్ టాక్సు ఆఫీసరు శ్రీ పులిపేరు అర్జారావు జ్యేష్ఠ పుత్రిక సౌభాగ్యవతి మంగాదేవికి, నరసాపురం వంచాయతీ మాజీ సర్పంచ్ భూస్వామి శ్రీ చొంగా నీలకామయ్య పుత్రుడు చిరంజీవి ఎఱకొండలకు వైభవోపేతంగా వివాహమహోత్సవం జరిగినది, పెక్కుమంది ప్రముఖులు హాజరయి వధూవరులను ఆశీర్వదించారు.

* * *

నెమ్మలూరు, ఏప్రిల్ 24— శ్రీ ఆత్మూరి వెంకట్రామయ్య సోదరుడు శ్రీ కోటయ్య కుమార్తె సౌభాగ్యవతి వెంకట రామకృష్ణ నాగమల్లేశ్వరికి, గుడివాడ తాలూకా జమీదగ్గుమిల్లికి చెందిన శ్రీ కాకర్ల వెంకటసుబ్బారావు కనిష్ఠ పుత్రుడు చిరంజీవి వెంకటేశ్వరరావుకు శ్రీ వెంకట్రామయ్య స్వగృహంలో వివాహ మహోత్సవం 22 వ తేదీ ఉదయం వైభవోపేతంగా జరిగినది. పెక్కుమంది ప్రముఖులు హాజరయి వధూవరులను ఆశీర్వదించారు.

* * *

రాజమండ్రి, ఏప్రిల్ 24— పురప్రముఖులు శ్రీ యేలూరి సూర్యారావు ఎత్తైక పుత్రుడు చిరంజీవి వెంకటేశ్వరరావుకు తిరుకుకు చెందిన శ్రీ అకుల వెంకట్రావు జ్యేష్ఠ కుమార్తె సౌభాగ్యవతి లక్ష్మికి 19 వ తేదీ రాత్రి కన్యాదాత గృహంలో వైభవోపేతంగా వివాహ మహోత్సవం జరిగినది. పెక్కుమంది ప్రముఖులు హాజరయి వధూవరులను ఆశీర్వదించారు.

* * *

రామచంద్రపురం ఏప్రిల్ 23—స్థానిక ప్రముఖులు శ్రీ చింతలపల్లి మూరన్న సోదరుని కుమారుడు చిరంజీవి బాబూరావుకు, రాజోలు తాలూకా మామిడి కుదురుకు చెందిన శ్రీ నయినాల కృష్ణమూర్తి కుమార్తె సౌభాగ్యవతి సుబ్బలక్ష్మికి 18వ తేదీన వివాహ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ వివాహానికి అధికారులు, అనధికారులు సుమారు పది వేలమంది హాజరయ్యారు.

* * *

హైదరాబాద్, ఏప్రిల్ 23 — సికిందరాబాద్‌కు చెందిన ప్రముఖులు శ్రీ ఏం రాఘవరావు కుమారుడు చిరంజీవి వెంకటేశ్వరరావుకు, పశ్చిమ గోదావరిజిల్లా పాతూరుకు చెందినప్రముఖులు శ్రీమతి. అంజయ్య కుమార్తె సౌభాగ్యవతి ధనలక్ష్మికి 19 వ తేదీ రాత్రి కన్యాదాత స్వగృహంలో వివాహ మహోత్సవం వైభవోపేతంగా జరిగినది. పెక్కుమంది ప్రముఖులు హాజరయి వధూవరులను ఆశీర్వదించారు.

బొ

విశాఖ నౌకా నిర్మాణ కేంద్రానికి సమగ్ర అభివృద్ధి పథకం

—కేంద్రంచే 760 లక్షల మంజూరు

హైదరాబాద్, ఏప్రిల్ 24

విశాఖపట్టణంలోని హిందూస్థాన్ నౌకా నిర్మాణ కేంద్రం సమగ్ర అభివృద్ధి పథకానికి కేంద్ర ప్రభుత్వం 7 కోట్ల 60 లక్షల రూపాయలు మంజూరు చేసింది.

పీలైనంత ఎక్కువ ఉత్పత్తి సాధించడానికి డాక్ భవనం, వెట్ బేసిన్‌లను 6 కోట్ల 30 లక్షల ఖర్చుతో విస్తరించడానికి కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించినట్లు తెలుస్తున్నది.

21 ఓడలను చతుర్థ ప్రణాళికలో నిర్మించాలన్న ప్రతిపాదనతో పాటు విశాఖపట్టణం పోర్టు ట్రస్టుకు డ్రెడ్జర్లు, ఓడలను లంగరు వేసేశాళ్ళు, లాంచీలు మున్నగువాటిని కూడా నిర్మించాలని నిశ్చయించబడింది.

ఈ అభివృద్ధి పథకాలను చేపట్టిన పక్షంగా ఓడల నిర్మాణం రేటులో శీఘ్రమైన హెచ్చు ఈ ప్రణాళికాంతానికి సాధ్యం.

నౌకా నిర్మాణ కేంద్రం సంవత్సరానికి అరు ఓడలను నిర్మిస్తుంది.

ప్రస్తుతం ఏడాదికి మూడు ఓడలే నిర్మించబడుతున్నాయి.

నౌకలకు బరువులు ఎత్తే పరికరాలను ఆధునీకరణం చేయడం, పాత యంత్రాలకు బదులుగా కొత్తవాటిని నెలకొల్పడం. ఇతర భాగాలను కర్మాగారం అత్యావసరమైన భవనాలను నిర్మించడం వంటి అనుబంధ పనులను ప్రారంభించడం ఈ అభివృద్ధి పథకంలో వుంటాయి.

కడలిన పిఠాపురిలో "విశ్వవిక్రమ" నౌకను పరీక్షించారు. దీనితో ఈ నిర్మాణ కేంద్రం ప్రారంభమైన 1941 లగాయతు మొత్తం 62 నౌకలు నిర్మించబడినాయి.

ఇంకా మూడు నౌకలు పరీక్షలకు సిద్ధంగా వున్నాయి. మరొక నౌక బెర్త్‌లో వుంది.

కొలది నెలలలో నాల్గుకోట్ల 8 లక్షల రూపాయల వ్యయంతో గ్రేవింగ్ డాక్ నిర్మాణం పూర్తి కావస్తున్నది. దీనివల్ల 57000 డిడ్వుటి శ్రేణి నౌకలకు తావు దొరుకుతుంది. అన్ని రకాల చిన్న తరహా పెద్ద తరహా దాగుసేరలు సాధ్యమవుతాయి.

ఇండియాలో పెద్ద డ్రైడాక్ ఇదే అవుతుంది.

హిందూస్థాన్ నౌకా నిర్మాణ కేంద్రానికి భారత నౌకా సంస్థ పెద్ద కొనుగోలుదారు.

వచ్చే పెక్కు సంవత్సరాల వరకు ఈ కేంద్రం నిర్మించగల శక్తి నంతటిని భారత నౌకాసంస్థ వినియోగించుకోవగలదని తెలియజేసింది.

1961 నుంచి ఈ కేంద్రం నిర్మించిన 21 నౌకలలోను 18 నౌకలను కార్పొరేషన్ కొనుగోలు చేసింది.

ఈ నౌకా నిర్మాణకేంద్రం చరిత్రలో 6వ సంవత్సరాలనాటి "ఫెరిన్" క్షణ నౌకను మార్చివేయడం మైలురాయి వంటిది.

రెండు కోట్ల 10 లక్షల రూపాయలతో పాత ఓడకు బదులుగా కొత్త నౌకను నిర్మించారు. ఇది వచ్చే సంవత్సరం సెప్టెంబరుకు సిద్ధంగా వుంటుంది.

నౌకా నిర్మాణ పరిశ్రమకు ఎదురయ్యే బ్రహ్మాండమైన సమస్య విదేశమారక వ్యయం.

నౌకా నిర్మాణానికి కావలసిన 65 శాతం పరికరాలు దిగుమతి చేసుకొనవలసి వున్నది.

దేశీయవస్తువులను ఉత్పత్తిచేసే సమస్యపై నౌకా నిర్మాణ అనుబంధ పరిశ్రమల పరిశీలక సంఘంచేసిన సిఫారసులను అమలు పరచడానికి భారతప్రభుత్వం ఒక స్థాయీ సంఘాన్ని నియమించింది.



అంగలకుదురులో పాలశీతల కేంద్రానికి రాష్ట్రమంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం

రక్షణ దళాలకు నాసిరకం పప్పు ధాన్యాల సప్లయి

లోకసభలో ఆగ్రహావేశాలు: దర్యాప్తుచేయాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 — ఢిల్లీకి చెందిన ఒక కంపెనీ రక్షణ దళాలకు నాసిరకం పప్పు ధాన్యాలను సప్లయిచేస్తున్న సంఘటనను కేంద్ర నేర పరిశోధక శాఖచే దర్యాప్తు జరిపించాలని లోకసభలో పిన్న సభ్యులు ఆగ్రహంతో అడిగారు.

స్వల్ప వ్యవధి ప్రశ్నపై చర్చ జరుగుతున్న సందర్భంలో ఈ ప్రస్తావ వచ్చింది. దీనితో ఆగ్రహావేశాలు చెలరేగాయి. సభా కార్యక్రమాల రికార్డునుంచి కొన్ని భాగాలను తొలగించాలని స్పీకర్ శ్రీ ధిల్లాన్ ఉత్తరువు చేశారు.

జనసంఘ సభ్యుడు శ్రీ కె. ఎల్. గుప్తాకు సంబంధించిన కొన్ని వ్యాఖ్యానాలను చేసినమీదట స్పీకర్ అలా ఉత్తరువు చేశారు.

శ్రీ గుప్తా సోదరుడు శ్రీ భావిరామ్ గుప్తా ఆ కంపెనీ భాగస్వామి.

సభావిజ్ఞప్తుల ప్రకారం ఆరోపణల ప్రతులను తనకు సమాధానం ఇచ్చే నిమిత్తం సభ్యునికి ఇచ్చినమీదటనే అటువంటి ఆరోపణలను చేయాలని పెక్కు సందర్భాలలో స్పీకర్ శ్రీధిల్లాన్ సభ్యులతో వాదించారు.

కంపెనీపై న్యాయసంబంధమైన చర్య గైకొనాలన్న సూచనను అహారశాఖ సేట్ మంత్రి శ్రీ ఎ.పి. షిండే ప్రస్తావిస్తూ, ఆ విషయాన్ని పరిశీలించగలమని అన్నారు.

తొలత శ్రీ జ్యోతిర్మయిబసు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, ఆ కంపెనీ కలచిన మూడు సంవత్సరాల నుంచి రక్షణ దళాలకు సప్లయిచేస్తున్నట్టు శ్రీ షిండే చెప్పారు.

1967 నుంచి కంపెనీ సప్లయిచేసిన 962 టన్నుల పప్పుధాన్యాలలో 118 టన్నులు, 154 టన్నుల దాల్లో 23 టన్నులు ఒప్పందంలో పేర్కొన్న ప్రమాణాలకు అనుగు

(మిగతా 8 వ కాలంలో)

సివిల్ ఉద్యోగుల దృక్పథంలో మార్పు

కొలానుగుణంగా రావాలని ప్రముఖుల అభిప్రాయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24— మారుతున్న కాల పరిస్థితులకు అనుగుణంగా సివిల్ ఉద్యోగులు తమ దృక్పథాన్ని మార్చుకొనాలని వివిధ రాజకీయ పక్షాల నాయకులు అభిప్రాయపడ్డారు.

"ప్రభుత్వోద్యోగులు-సంఘసేవలు" అన్న అంశంపై ఆలిండియా రేడియో చర్చను ఏర్పాటుచేసింది. అందులో శ్రీ అశోక మెహతా, శ్రీ చంద్రశేఖర్, శ్రీ ఎన్. దండేకర్, శ్రీ పి. కె. వాసుదేవన్ నాయర్ పాల్గొన్నారు.

రాజ్యాంగం పరిధిలో సివిల్ ఉద్యోగులు ప్రభుత్వం ప్రజలకు చేతనైనంత సేవచేయాలన్న ఏకాభిప్రాయానికి వచ్చారు.

భద్రాచలం, ఏప్రిల్ 23— భద్రాద్రి శ్రీరామాలయానికి శ్రీరామ కళ్యాణోత్సవం సందర్భంగా ఈ సంవత్సరం రు. 1,02,695-60 లు వచ్చినట్లు, గత సంవత్సరం శ్రీరామనవమికి రు. 97,115.29 లు వచ్చినట్లు ఉత్సవ ప్రధానాధికారి శ్రీ పి. ఆనందరావు వెల్లడించారు.

గత సంవత్సరంకంటె ఈ సంవత్సరం యాత్రికుల సంఖ్య తగినా దేవాదాయ, ధర్మాదాయ శాఖ ప్రత్యేక నిధిపై దయ, ధర్మాదాయ శాఖ ప్రత్యేక నిధిపై ఆధారపడినవి వివరించారు.

క్రీడాభిరామం

డేవిస్ కప్ పోటీలు

బెంగుళూరు కోర్టులలో ఆస్ట్రేలియా జట్టు ప్రాక్టీసు

బెంగుళూరు, ఏప్రిల్ 24—

ఆస్ట్రేలియా నుంచి వచ్చిన డేవిస్‌కప్ జట్టు మే రెండవ తేదీ నుంచి ఇక్కడ జరిగే తూర్పు మండలం డేవిస్‌కప్ పోటీలలో పాల్గొనడానికి తగిన స్థితిలో వుండే నిమిత్తం అభ్యాసం చేస్తున్నారు.

ఏ కోర్టులలో వారు అభ్యాసంచేస్తున్నది మైసూరు లాన్ టెన్నిస్ అసోసియేషన్ రహస్యంగా వుంచింది.

అలా రహస్యంగా వుంచవలసిందని ఆస్ట్రేలియా జట్టు కెప్టెన్ ఫ్రాజర్ కోరారు.

ఉత్సాహ పడుచున్న ప్రేక్షకుల ఉద్వేగంవల్ల తన జట్టులని క్రీడాకారులు ఆటలో వున్నపుడు ఏకాగ్రతను పోగొటుకొన జాలరన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారాయన.

జయదేవ్ ముఖర్జీ, ప్రేమ్‌కిశోర్ లాల్ ఇంకా రాలేదు. కాని భారత జట్టులో మిగిలిన క్రీడాకారులు సాధన ప్రారంభించారు.

జయంతరావు కొనియాడుతూ, పాఠశాలల నుంచి వెళ్ళిపోయిన తరువాత క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని నిలబెటుకొనలేకపోతున్నందుకు విచారాన్ని వ్యక్తం చేశారు.

జట్టులని క్రీడాకారులకు సెలెక్షన్ కమిటీ చైర్మన్ శ్రీ మహమ్మద్‌హుసేన్ స్వెట్టర్లను పంచిపెట్టారు.

గోల్డ్‌కప్ హాకీ పోటీలు

మూడవ రౌండులో మైసూర్‌పై సెంట్రల్ రైల్వే విజయం

బొంబాయి, ఏప్రిల్ 24— ఇక్కడ జరుగుతున్న గోల్డ్‌కప్ హాకీ మూడవ రౌండు పోటీలలో సెంట్రల్ రైల్వే జూనియర్ ఇన్‌స్టిట్యూట్ జట్టు మైసూర్‌ను ఆట ద్వితీయార్ధంలో ఒక గోలుచేసి ఓడించింది.

తరువాత ఇంటెర్‌గోల్ పెరంబూర్ జట్టుకు లక్నో జట్టుకు జరిగిన పోటీలో ఆట ఇక నాలు నిమిషాలకు అయిపోతుందనగా పెరంబూర్ జట్టు ఒక గోలుచేసి గెలిచింది. ఈ జట్టు ఇప్పుడు వంకాబ్‌పై ఆడవలసి వుంది.

వై. ఎం. సి. ఎ. సాఫ్ట్‌బాల్ ట్రోఫీ

మేయర్ జట్టు కైవసం

హైదరాబాద్, ఏప్రిల్ 24— విక్టరీ గ్రౌండులో విన్న ఇక్కడ మేయర్ జట్టుకు లార్డ్స్ క్లబ్ జరిగిన సాఫ్ట్‌బాల్ పోటీలో మేయర్ జట్టు ఇన్నింగ్స్ మూడు పరుగుల తేడాతో లార్డ్స్‌క్లబ్‌ను ఓడించి వై. ఎం. సి. ఎ. ట్రోఫీని కిలబెట్టుకున్నది.

దక్షిణ మండలం బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

ఆంధ్ర జట్టు ప్రకటన

విజయవాడ, ఏప్రిల్ 24— పుదుచ్చేరిలో మే 1, 2, 3 తేదీలలో జరిగే నాల్గవ దక్షిణ మండలం బ్యాడ్మింటన్ పోటీలో పాల్గొనే ఆంధ్ర జట్టుకు ఈ క్రింది వారిని ఎన్నికచేసినట్టు ఆంధ్ర బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఎ. రామమోహన్‌రావు తెలియజేశారు:

ఆర్. సూర్యనారాయణ (కెప్టెన్), వి. రామచంద్రరావు, టి. శేషయ్య, కె. కుమార్, జి. రాంబాబు, వి. సూర్యారావు టి. రామమోహనరావు.

ఈ జట్టు ఏప్రిల్ 21న విజయవాడ నుంచి సర్కార్ ఎక్స్‌ప్రెస్‌లో వెళుతుంది.

హైదరాబాద్ స్కూల్స్ క్రికెట్ జట్టుకు సన్మానం

హైదరాబాద్, ఏప్రిల్ 24— వరుసగా 14 సంవత్సరాల నుంచి విజయాలను సాధించిన హైదరాబాద్ స్కూల్స్ క్రికెట్ జట్టును హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ పిన్న సన్మానించింది.

జట్టును అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ ఆర్.

లోహియా స్మారక తపాలా బిళ్ళ

లోకసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24— డాక్టర్ రామ్ మనోహర్ లోహియా, జితేంద్రనాథ్ దాస్, ఉధమ్ సింగ్ స్మారక తపాలా బిళ్ళలను విడుదల చేయాలన్న ప్రతిపాదనను మరొక సారి తపాలాబిళ్ళల సలహా సంఘం ఏప్రిల్ నకు ప్రతిపాదించగలమనినంతి-తపాలా శాఖ స్టేట్ మంత్రి నిన్న లోకసభలో ప్రకటించారు.

తొలత సలహా సంఘం ఈ ప్రతిపాదనను మూడు సమావేశాలలో చర్చించింది. అయితే ప్రతిపాదనలకు అనుకూలంగా సిఫారసు చేయలేదని శ్రీ జ్ఞానేశ్వర్ మిశ్రా అడిగిన ప్రశ్నకు సమాధానంచెబుతూ మంత్రి అలా పేర్కొన్నారు.

'వ్యావహారిక భాషలో కవిత్వం'

విజయపురి సభలో సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయపురి, ఏప్రిల్ 24— స్థానిక నాగార్జునసాగర్ క్లబ్బు ఆధ్వర్యాన ఇటీవల రంగినాథ రంగశాలలో కవి సమ్మేళనం నాగార్జునసాగర్ కెనాల్స్ సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ ఎన్. సూర్యారావు అధ్యక్షతన జరిగినది.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ కేశవస్వామి కవులను పరిచయం చేశారు.

శ్రీ ఎన్. సూర్యారావు కవులను నూతన వస్త్రాలతో సన్మానించి, నాగార్జున కొండ శిల్ప ప్రతిమలను బహూకరించారు.

శ్రీ కుందుర్తి ఆంజనేయులు ప్రసంగిస్తూ పూర్వపు కవులకు ప్రజలలో ఆదరణలేదని, రాజుల దగ్గరే ఆదరణలభించేదని, ఆధునిక కాలంలో ప్రజల కొరకు కవిత్వం వ్రాయబడుతున్నదని, వ్యావహారిక భాషను కవిత్వంలో ప్రవేశపెట్టవలెనని అభిప్రాయించారు.

శ్రీ పోతుకూచి సాంబశివరావు, డాక్టర్ అరిసెపాల విశ్వం, శ్రీ ఉప్పల సత్యనారాయణాచార్య తమ స్వీయకవితలను వినిపించారు.

నాగార్జునసాగరు క్లబ్బు కార్యదర్శి శ్రీ డి. పి. ఎస్. రాజు వందన సమర్పణతో సభ ముగిసినది.

నూతన కార్యవర్గం ఎన్నిక

నాగార్జున సారస్వత సాంస్కృతిక సమితికి ఈ కింది నూతన కార్యవర్గాన్ని నియమించారు:

అధ్యక్షులు: శ్రీ డి. వి. ఎస్. రాజు. ఉపాధ్యక్షులు: శ్రీ టి. వి. నారాయణ. కార్యదర్శి: శ్రీ ఎం. సూర్యారావు. జాయింట్ సెక్రటరీ: శ్రీ జి. దశరథరామిరెడ్డి. కోశాధికారి: శ్రీ ఎం. శ్రీనివాస్. ఆడిటరు: శ్రీ పి. వి. శ్రీనివాసాచారి.

బ్రిటన్‌లో దక్షిణ ఆఫ్రికా క్రికెట్ జట్టు పర్యటన

ఇంగ్లండులో సర్వత్రా ఆగ్రహావేశాలు

లండన్, ఏప్రిల్ 24— క్రికెట్ ఆట పట్ల ఇంగ్లండులో ఆగ్రహావేశాలు చెలరేగినాయి.

ఒకప్పుడు కాలక్షేపానికి కారణమైన క్రికెట్ దేశం మొత్తంమీద నేడు వాదాలకు కారణమైంది. ఇంగ్లండులో ప్రధానవర్తులు, సమితి సంస్థలు, కార్మికసంఘాలు, వ్యక్తులు వున్నారు.

దీనికంతటికి కారణం అయిదారు వారాలలో ఇక్కడ దక్షిణాఫ్రికా జట్టు నిర్వహించిన దమే.

ప్రదర్శకుల దారినుంచి ఆటను రక్షించడానికి ఆరు లక్షల డాలర్ల పోలీసు బిల్లు అవుతుందని నిర్వాహకుల అంచనా.

దక్షిణాఫ్రికాను ఆహ్వానించడమంటే దక్షిణాఫ్రికా జాతి వివక్ష విధానాలను ఆమోదించడమేనని పేలాది బ్రిటిష్ పౌరులు అంటున్నారు.

ఆటలను బహిష్కరించాలని లేదా ప్రదర్శనలతో గందరగోళపరచగలమని బెదిరించారు.

గ్రౌండులో ఆటసాగుతున్నప్పుడు దక్షిణాఫ్రికా ఆటగాళ్ళ కళ్ళలో అద్దాలతో ఎండ పడేటట్టు మిరుమిట్లుగొలవగలమని అన్నారు.

900 గ్రామాలలో టెలిగ్రాఫ్ ఆఫీసులు

ఆంధ్ర సర్కిల్ డైరెక్టర్ చౌధురి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 24 ఆంధ్రప్రదేశ్‌లో తొమ్మిది వందలకు పైగా గ్రామీణ టెలిగ్రాఫ్ ఆఫీసులు వున్నాయని, టెలిగ్రాఫ్ సర్వీసులో ఆంధ్రప్రదేశ్ ఇండియాను అగ్రగామిగా వున్నదని ఆంధ్ర టెలిగ్రాఫ్స్ డైరెక్టర్ శ్రీ పి. కె. రాయ్ చౌధురి నిన్న ఇక్కడ అన్నారు.

ముషీరాబాద్‌లో టెలిగ్రాఫ్ ఆఫీసును ప్రారంభిస్తూ ఆయన అలా అన్నారు.

ఇంతకు పూర్వం వరకు ముషీరాబాద్‌లో తంతి-తపాలా కార్యాలయం కలసి వుండేది.

కేంద్ర తంతి కార్యాలయం పర్యవేక్షణ క్రింద నగరంలో ఇది నాల్గవ టెలిగ్రాఫ్ కార్యాలయం.

ఏడాదిలోగా విశాఖపట్టణాన్ని దేశంలోని టెలెక్స్ వ్యవస్థతో అనుసంధించగలమని. గుంటూరు టెలెక్స్‌ను విజయవాడ టెలెక్స్‌తో కలుపుతామని ఇందువల్ల శ్రీనగర్ వరకు టెలెక్స్ సర్వీసు సాధ్యం కాగలదని శ్రీ చౌధురి చెప్పారు.

తేయాకు రవాణా. ఎగుమతి కోటాల విషయంలో దీర్ఘకాలిక అంతర్జాతీయ ఒప్పందాలను రూపొందించే ప్రయత్నాలను కొనసాగించే నిమిత్తం సమితి ఆహార సంస్థ తేయాకు సలహా సంఘం సెప్టెంబరులో న్యూఢిల్లీలో సమావేశం కాగలదని ఢిల్లీ వార్త.

సిమెంటు శాఖచే ధాన్యం పట్టివేత

హైదరాబాద్, ఏప్రిల్ 23— ఇటీవల చేసిన దాడులలో నాలుగు లక్షల రూపాయల విలువగల అక్రమాలను స్వాధీనం చేసుకున్నట్టు పోలీస్ విజిలెన్స్ శాఖ సూపరింటెండెంట్ శ్రీ గురునాథరావు వెల్లడించారు.

2050 క్వింటాళ్ళ ధాన్యాన్ని స్వాధీనపరచుకొని, 40 మంది వ్యక్తులను అరెస్టు చేసినట్టు ఆయన తెలియజేశారు.

గత మంగళవారం నాడు ఒక ధాన్యం వర్తకుని వద్ద 31½ క్వింటాళ్ళ ధాన్యం స్వాధీనపరచుకున్నారని, గత ఆదివారం నాడు 311 క్వింటాళ్ళ ధాన్యం తనకల్ గ్రామం వద్ద స్వాధీనపరచుకున్నారని, రాజమండ్రి వద్ద 1000 క్వింటాళ్ళ ధాన్యం పట్టివేసుకున్నారని లైసెన్సులు లేకుండా ధాన్యం వ్యాపారం చేయడమే ఇట్టుకు కారణమని చెప్పారు.

విపణి వీధి

విజయవాడ, ఏప్రిల్ 24—

బులియన్ మార్కెట్

వెండి 1 కిలోగ్రాము	513.00
10 గ్రాములు	5.15

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో	570.00
పాలకొల్లులో	600.00
అమలాపురంలో	500.00

ధాన్యం (కొత్తవి)

అక్కుపట్టు	75 కి. గ్రా.	40.00
నెంబట్లు		—

బియ్యం

అక్కుపట్టు (కొత్తవి) 100 కి. గ్రా	85.00
నెంబట్లు (పాతవి)	132.00

అపరాలు

కందులు	102.00
మినుములు	104.00
పెసలు	104.00
శనగలు	106.00
వేరుశనగకాయ	—
వేరుశనగ పప్పు	
వేరుశనగ నూనె	470.00

మద్రాసు మార్కెట్టు

మద్రాసు, ఏప్రిల్ 24

వేరుశనగపప్పు	174.00
వేరుశనగ నూనె	461.00
వేరుశనగ పిండి	46.00
ఆముదం నూనె	310.00

హైదరాబాద్ ధరపరులు

హైదరాబాద్, ఏప్రిల్ 24— శ్రీ కె. జయప్రకాష్ రామ్ అండ్ కొ వారి వద్ద నేటి ధరపరులు ఈ కింది విధంగా వున్నాయి. ఫోన్: నెం. (43181).

(ధరలు 100 కె. జి. లకు)

తెల్లజొన్నలు	75.00	85.00
తప్తి జొన్నలు	55.00	60.00
పచ్చజొన్నలు	64.00	67.00
పసుపు	365.00	665.00
కందులు	110.00	118.00
చిన్న కందులు	—	—
ఎర్ర కందులు (చిన్నవి)	95.00	100.00
పెసలు	100.00	112.00
మినుములు	100.00	110.00
శనగలు	103.00	105.00
ఉలవలు	44.00	46.00
బెల్లం	45.00	53.00
సజ్జలు	63.00	64.00
తైదులు	59.00	61.00
మొక్క జొన్నలు	65.00	66.00
మిరపకాయలు	361.00	575.00
చింతపండు	135.00	175.00
ఎర్లిగడ్డలు	165.00	200.00
ఉల్లిగడ్డలు	26.00	30.00
గోధుమలు	85.00	105.00
ఎర్రగోధుమలు	—	—
కుసుమలు	126.00	129.00
నువ్వులు	260.00	290.00
ఇలాతిపలుకులు (పెద్దవి)	250.00	260.00
ఆముదాలు	128.00	129.00
ప్రత్తి గింజలు	—	—
పెద్ద కందిపప్పు	141.00	151.00
చిన్న కందిపప్పు	133.00	141.00
పెసరపప్పు	137.00	140.00
మినపపప్పు	135.00	144.00
శనగపప్పు	130.00	132.00
సిరిశనగపప్పు	113.00	118.00
ధనియాలు	175.00	230.00
ఇలాతికాయ	135.00	140.00

(3 వ కాలం తరువాయి)

నంగా లేనందువల్ల వినకలించబడినట్లు అయన వివరించారు.

లక్షల రూపాయలు విలువచేసే దగాతో నాసికం సప్లయిచేసి దాన్ని దక్షత జరిగినట్టు శ్రీ జ్యోతిర్మయి బసు లోపించారు.

ఆ సప్లయిచేసిన ధరగా విరేధనాలు అయినవి. అటువంటి వాటిని సప్లయి చేయడం నేరం. దోషిగా అని ఆయన విమర్శించారు.

నాకు రోజూ రాగి మొదటి ఆహారము!'

ఇనుము, క్యాల్షియమ్ మరియు అయోడిన్ తత్వములను కూడా అరను పొందును. విశాసికి, అతడికి ముఖ్యమైన విటమిన్లు మరియు 11 అత్యావశ్యకమైన విటమిన్లను పొందును. ఇవన్నీ ఒకే ఒక విమ్‌గ్రాన్ టేబ్లెట్‌లో వుంటాయి!

విమ్‌గ్రాన్‌లో మంచి ఆరోగ్యము, శక్తి మరియు ఎక్కువ సహన శక్తికి అత్యావశ్యకమైన అన్ని విటమిన్లు, ఖనిజములు వున్నాయి. ఉదాహరణకు, సరిగా రక్తము ఏర్పడుటకు, సహన శక్తి ఎక్కువగుటకు దానిలో రాగి వుంది. విమ్‌గ్రాన్‌లో ఇతర విటమిన్లు, ఖనిజములు వుండుట వలన, అలసికి తగ్గుట, చర్మము, నేత్ర దృష్టి, దృఢమైన పళ్లు మరియు ఎముకలు వస్తాయి.

ఇప్పుడు గుండ్రని ఆకారపు

ఒకే ఒక విమ్‌గ్రాన్ నిమ్మల్ని రోజంతా శక్తివంతముగా వుంచును

బరీదు 13 పైసలు మాత్రమే

విమ్‌గ్రాన®

'వివిధ విటమిన్లు మరియు ఖనిజములుగల బిళ్ళలు'

SQUIBB® SARABHAI CHEMICALS

® ఇ.ఆర్. స్క్విబ్బ్ & సన్స్ ఇంకార్పొరేటెడ్ వారి ట్రేడ్ మార్కు. దీన్ని సరాభాయ్ కెమికల్స్ వారు కలంలో ప్రత్యేకంగా వైద్యపరచబడినది.

Shilpi VIM 11/70 Tel

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 17

Applications are invited for undermentioned posts. Age as on 1.1.1970 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable upto 45 years for certain categories of displaced persons from East Pakistan, repatriates from Burma and Ceylon and for persons who migrated from East African countries of Kenya, Uganda and the United Republic of Tanzania. Upper age limit relaxable by five years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelopes for each post at least of size 23 x 10 cms. indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bonafide displaced persons from East Pakistan who migrated on or after 1.1.64 and to repatriates from Burma and Ceylon who migrated on or after the 1st June, 1963 and 1st November, 1964 respectively. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available, and deposit fee with local Indian Embassy. If required candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 25th May, 1970 (6th June, 1970 for applicants from abroad and for those in the Andaman & Nicobar, Laccadive, Minicoy and Amindivi Islands). Treasury receipts not acceptable.

Posts at S. Nos. 1 and 3 permanent. Posts at S. Nos. 7, 9 and 10 temporary but likely to be made permanent. Posts at S. Nos. 5 and 6 temporary but likely to continue indefinitely. Posts at S. Nos. 4 and 8 temporary but likely to continue. Post at S. No. 2 temporary.

Posts at S. Nos. 2, 4 and 5 reserved for Scheduled Castes candidates. Posts at S. No. 7 reserved for officers who were commissioned in the Armed Forces as Emergency Commissioned/Short Service Commissioned Officers during the Emergency and are later released. If suitable candidates from reserved categories are not available, all the above posts are to be treated as unreserved. Post at S. No. 6 reserved for Scheduled Castes candidates who alone need apply.

1. One Lecturer in Tibetan School of Foreign Languages, Ministry of Defence. Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Age 35 years and below. Qualifications essential (i) Degree of a recognised university or equivalent. (ii) Degree or diploma of a recognised university/institution or equivalent in Tibetan. (iii) Proficiency in English.

2. One Research Officer (Transport), Planning Commission, New Delhi. Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Age 30 years and below. Qualifications essential (i) Master's degree in Economics of a recognised university, preferably with specialisation in Economics of Transportation, or equivalent. (ii) About three years' experience of research in the field of Transport Economics/Transportation.

3. One Lecturer in Sugar Engineering, National Sugar Institute, Kanpur, Ministry of Food, Agriculture, Community Development & Cooperation. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 35 years and below. Qualifications essential: Degree in Mechanical Engineering of a recognised university or equivalent.

4. One Assistant Engineer, Rehabilitation Reclamation Organisation, Ministry of Labour, Employment & Rehabilitation. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900 plus project allowance as admissible as rules. Age 35 years and below. Qualifications essential (i) Degree in Mechanical/Electrical/Agricultural Engineering of a recognised university or equivalent; Or Diploma in Mechanical/Electrical/Automobile/Agricultural Engineering of a recognised university/institution or equivalent. (ii) Practical field experience for about one year for degree holders and about three years for diploma holders in maintenance, repairs and operation of heavy crawler tractors, light tractors for agricultural purposes, earthmoving equipment of different types and diesel and petrol driven transport vehicles. (iii) Knowledge of maintenance and operation of mobile field workshop units.

5. One Assistant Mineral Economist (Intelligence), Indian Bureau of Mines, Ministry of Petroleum & Chemicals and Mines & Metals (Department of Mines & Metals). Pay Rs. 400—40—800—50—950. Age 35 years & below. Qualifications essential (i) Master's degree in Geology or degree in Mining Engineering of a recognised university or a diploma of the Indian School of Mines and Applied Geology, Dhanbad, or equivalent. (ii) About three years' experience in a Government or private establishment dealing with data relating to mines and minerals.

6. One Assistant (Legal), Department of Legal Affairs, Ministry of Law. Pay Rs. 210—10—270—15—300—EB—15—450—EB—20—530. Age 35 years and below. Qualifications essential (i) Degree in Law of a recognised university or equivalent. (ii) Should have at least three years' experience of legal work in the legal department of a State, Or Should be a Central Government servant who has had at least four years' experience in Legal Affairs, Or Should be a qualified legal practitioner i.e. an advocate or pleader who has practised as such for at least two years or an attorney of the High Court of Bombay or Calcutta, who has practised as such for at least two years.

7. Three Mamlatdars, General Administration Department, Government of Goa, Daman & Diu. Pay Rs. 300—15—450—EB—20—530. Age 30 years and below. Qualifications essential (i) Degree of recognised university or equivalent. (ii) Training in or experience of revenue and survey and settlement work. (iii) Working knowledge of one or more of the local languages.

8. One Research Officer (Entomology), Forest Research Centre, Coimbatore, Forest Research Institute & Colleges, Dehra Dun. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 30 years and below. Qualifications essential (i) At least second class M.Sc. degree in Zoology with Entomology as a special subject or equivalent. Or Associateship I.A.R.I. in Entomology or equivalent. (ii) About three years' research experience in insects pests preferably of forestry importance.

9. One Plant Protection Officer, Agriculture Department, Chief Commissioner's Secretariat, Andaman & Nicobar Administration. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 35 years and below. Qualifications essential (i) B.Sc. in Agriculture or B.Sc. degree in Zoology or Agricultural Zoology as one of the subjects, of a recognised university or equivalent. (ii) About three years' practical experience of plant protection work in the field. (iii) Working knowledge of pests of agricultural importance including their identification and practical knowledge of pesticides, plant protection machines and their uses.

10. One Director, Grade I, Defence Research Laboratory (Materials), Kanpur, Ministry of Defence. Pay Rs. 2000—100—2500. Age preferably below 55 years. Qualifications essential (i) High academic qualification in the fields of Chemistry/Physics. (ii) Outstanding contribution in research and development work in any of the above two fields with published papers and requisite experience of guiding work in one of the fields. (iii) Experience of leading development work in any of the above fields upto pilot plant stage. (iv) Adequate administrative experience in a responsible capacity connected with scientific and technical institutions and research and development establishments, and capacity to run a large research and development establishment.

CORRIGENDUM

Two Hundred and Fifty Junior Medical Officers in G.D.O. Grade II of the Central Health Service Class II, for Union Territories of Tripura, Manipur, NEFA/Assam Rifles, Ministry of Health, Family Planning, Works, Housing & Urban Development. Reference item 14 of Commission's Advertisement No. 15, published on the 11th April, 1970. It is notified for general information that it has been decided not to include the vacancies in Assam Rifles. Consequently, the total number of vacancies has been reduced to one hundred and twenty-five, out of which forty posts reserved for doctors (five belonging to Scheduled Castes and two to Scheduled Tribes), who were commissioned in the Armed Forces on